WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జూన్ 16, 2024 | సంపుటి - 20 | సంచిక 276 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# చట్టబద్ధంగానే విద్యుత్ కొనుగోళ్లు

## కమిషన్ ముందుకు వచ్చి వివరణ ఇవ్వాల్సిన పనిలేదు



### వీలైతే మీరు రాజీనామా చేసి వెళ్లిపోండి

తెలంగాణలో నిరంతర విద్యుత్ కోసం కృషి

ఈఆర్‌సి నిబంధనలు కాదని కమిషన్ వేయడం చట్టవిరుద్ధం


మా ప్రభుత్వానికి దురుద్దేశాలు అంటకట్టే ప్రయత్నాలు సరికాదు

జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ లేఖ

02

విద్యుత్ కొనుగోలు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో అన్ని రకాల చట్టాలు, నిబంధనలు పాటిస్తూ ముందుకెళ్లామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర అనుమతులు సాధిస్తూ ముందుకెళ్లామని చెప్పారు. ఈఆర్‌సీ సంస్థలు వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదన్న విషయం కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు.

**హైదరాబాద్, జూన్15(నినాదం):** కమిషన్ చట్టవిరుద్ధమని ప్రభుత్వానికి సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విరుద్ధమని మజీ సీఎం కేసీఆర్ చెప్పారు. రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్ కొనుగోలు విషయంలో జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ వివరణ ఇచ్చారు. ఈమేరకు కమిషన్‌కు 12 పేజీల లేఖ రాశారు. 'రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ రంగం సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. కరెంటు సరిగా లేక లక్షలాదిగా వ్యవసాయ పంపుసెట్లు కాలిపోయిన పరిస్థితి. పారిశ్రామిక రంగంలో ప్రతి వారంలో కొన్ని రోజులు పవర్ హాలిడే ప్రకటించారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఏమాత్రం సరిపోదు.



# నిషేధం పెంచిన ధరలు

పొగాకు ఉత్పత్తుల వినియోగంతో నష్టాలు

గుట్కా పొగాకు, పిండిచేసిన అరేకా గింజ, సుగంధ ద్రవ్యాలు మరియు ఇతర పదార్థాల మిశ్రమం. దీనిలో నికోటిన్ పెదవి, నోరు, నాలుక, గొంతు మరియు అన్నవాహిక క్యాన్సర్లకు కారణమవుతుంది. పొగాకు ఉత్పత్తులైన ఖైనీ, పాన్మసాలా, గుట్కా, పాన్పరాగ్ వినియోగం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు సోకుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, పళ్లు పుచ్చిపోవడం, రంగు మారిపోవడం వంటి వ్యాధులు సోకుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వీటి విక్రయాలను నిషేధించింది. కానీ అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం తో నియంత్రణ చర్యలు కానరావడం లేదు. దీంతో నిషేధం అమలు నామాత్రంగా మారింది.

### ఆగని గుట్కా విక్రయాలు తమకు గైడ్ లైన్స్ రాలేదంటున్న పోలీస్ ఉన్నతాధికారులు

#### నియంత్రణపై గైడ్ లైన్స్ ఏవి?

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఏడాది పాటు గుట్కా నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఈనెల 24న గుట్కా నిషేధిస్తున్నట్లు ప్రకటన చేశారు. అయితే 20 రోజులు దాటినా గుట్కా నియంత్రణకు సంబంధించి మార్గదర్శకాలు( గైడ్ లైన్స్ ) వెలువడ లేదు. కేవలం ఫుడ్ సేఫ్టీ అధికారులకు మాత్రమే నియంత్రణ బాధ్యత ఉంటుందా? ఇతర శాఖ అధికారులకు కూడా అప్పగిస్తారా అనేది తేలాల్సి ఉంది. ఇప్పటివరకు దీనిపై స్పష్టత రాలేదు. ఈ కారణంతో రాష్ట్రంలోని చాలాచోట్ల పోలీస్ శాఖ అధికారులు గుట్కా పై విక్రయాల పై చర్యలకు ఉపక్రమించలేకపోతున్నారు. గుట్కా నియంత్రణకు సంబంధించి ఇప్పటివరకు తమకేమీ ఆదేశాలు రాలేదని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. మరోవైపు ఇప్పటి వరకైతే గుట్కా నిషేధానికి సంబంధించి తాము బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు కరీంనగర్ ఫుడ్ ఇన్స్పెక్టర్ సునీత తెలిపారు.

02

**పెద్దపల్లి ప్రతినిధి(నినాదం):** ప్రభుత్వం గుట్కాను నిషేధించినా క్షేత్ర స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా గుట్కా విక్రయాలు యధేచ్చగా కొనసాగుతున్నాయి. పల్లెలు పట్టణాలు తేడా లేకుండా గుట్కా అమ్మకాలకు అడ్డే లేకుండా పోయింది. నిషేధం తర్వాత ధరలు పెరిగాయే తప్ప విక్రయాలు అదుపులోకి రాలేదు. ఇదివరకు బహిరంగంగా అమ్మినవారు ఇప్పుడు చాటు మాటుగా తమ పని కానిస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే వ్యాపారులకు లాభాలు రెట్టింపయ్యాయి. ఇదివరకు ఉన్న ధరకు రెట్టింపుగా విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. నిషేధం ప్రకటించిన మరుసటి రోజే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పోలీసు అధికారులు గుట్కా విక్రయదారులపై దాడులు చేశారు. తర్వాత అంతా షరా మామూలే అన్నట్లు కొనసాగుతోంది. నిషేధం విధించిన తర్వాత వ్యాపారులు హోల్ సేల్, రిటైల్ ధరలు అమాంతం పెంచేశారు. గతంలో కంటే హోల్సేల్ ధరలు అదనంగా రూ. 100– 150 ల దాకా పెరిగినట్లు తెలుస్తోంది. ఇక కిరాణాలు, పాన్ షాపుల్లో గుట్కా ధరలు రెట్టింపు చేసి అమ్ముతున్నారు.

# భారీగా కలెక్టర్ల బదిలీలు

### పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం

### 20 మంది ఐఏఎస్‌లకు స్థాన చలనం

04

**హైదరాబాద్:** తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ జరిగింది. 20 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొద్దిరోజులకు తాత్కాలిక బదిలీలు జరిపింది. గత ప్రభుత్వ హయాంలో పలు స్థానాల్లో ఉన్నవారిని మార్చింది. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో బదిలీలు నిలిచిపోయాయి. ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పాలనా పరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్దఎత్తున మార్పులు చేసింది. వివిధ జిల్లాల కలెక్టర్లను బదిలీ చేస్తూ కొత్తవారిని నియమిస్తూ ఆదేశాలు ఇచ్చింది.

# ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

### ఒక భద్రతా సిబ్బంది సహా 8మంది నక్సల్స్ హతం

**రాయపూర్,నినాదం:** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్‌లో మరోమారు ఎన్‌కౌంటర్ జరిగింది. ఎదురుకాల్పుల్లో 8 మంది నక్సలైట్లు, ఒక భద్రతా సిబ్బంది మృతిచెందారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. అబుజ్‌మాడ్ అడవుల్లో ఇవాళ ఉదయం ఎన్‌కౌంటర్ మొదలైంది. నారాయణపుర్, కంకేర్, దంతేవాడ, కొండగావ్ జిల్లాలకు చెందిన భద్రతా దళాలు యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపడుతున్న సమయంలో ఎదురుకాల్పులు జరిగినట్లు రాయ్‌పూర్ సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, 53 బెటాలియన్ ఐటీబీపీకి చెందిన దళాలు జూన్ 12వ తేదీన కూంబింగ్ ఆపరేషన్ మొదలుపెట్టాయి. ఎన్‌కౌంటర్‌కు చెందిన మరిన్ని వివరాలు అందాల్సి ఉన్నది.

# జగన్ లోటస్‌పాండ్ ఇంటిముందు ఆక్రమణలు

### రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు కూల్చివేత

02

**హైదరాబాద్, నినాదం:** వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రేవంత్ సర్కార్ ఊహించని రalక్ ఇచ్చింది. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో జగన్ ఇంటి ముందు ఉన్న అక్రమ నిర్మాణాలపై జీహెచ్‌ఎంసీ కొరడా రaలిపించింది. జగన్ ఇంటిముందు ఉన్న అక్రమ నిర్మాణాలను ఒక్కొక్కటిగా అధికారులు కూల్చివే స్తున్నారు. గతంలో జగన్ భద్రత కోసం రోడ్డును ఆక్రమించి మరీ గదులను సిబ్బంది నిర్మించడం జరిగింది. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగిస్తున్నారు.

# విత్తనోత్పత్తితో రైతుల అవసరాలు తీరాలి



పూలు పండ్ల మొక్కల పెంపకంతో ఆదాయం

సౌరవిద్యుత్ యూనిట్ల ఏర్పాటుపైనా ఆరా

అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్,జూన్15(నినాదం):** విత్తనోత్పత్తితో రైతుల అవసరాలు తీరాలని, పూలు పండ్ల మొక్కల పెంపకంతో ఆదాయం రాబట్టాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ,ఇతరశాఖల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను దేనికోసమైతే కేటాయించాలో, ఆ లక్ష్యాలు నేరవేర్చేవిధంగా ఉపయోగంలోకి తీసుకువ్చి, రైతులకు ప్రయోజనం చేకూర్చాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ముఖ్యంగా విత్తనోత్పత్తిక్షేత్రాలలో విత్తనోత్పత్తి, ప్రభుత్వ నర్సరీలలో

▸▸తరువాయి 2లో..

# చట్టవిరుద్ధ పోడును అంగీకరించం

### అధికారులపై దాడులను క్షమించం

### అధికారులతో సమీక్షించిన మంత్రులు



**హైదరాబాద్, నినాదం:** వ్యవసాయం పేరుతో పోడు చట్టాలకు విరుద్ధంగా పోడు భూములను సాగుచేసే వారిపై కఠిన చర్యలు తప్పవని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. పోడు రైతుల ప్రయోజనాలు దెబ్బతిన కుండా, వారి ఉపాధికి భంగం కలుగ కుండా, అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ అధికారులు పోడు భూముల రక్షణకు కృషి చేయాలని ఆమె ఆదేశించారు. అదే సమయంలో పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతు కుటుంబాలు సున్నిత పరిస్థితుల్లో అటవీశాఖ అధికారులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని, ఆపై క్రమశిక్షణ చర్యలకు గురికావద్దని హెచ్చరిక చేశారు.

▸▸తరువాయి 2లో..

# స్పీకర్ పదవిపై అంతా గుంభనం

### పార్లమెంట్ సమావేశాల ముందే స్పష్టత

### విపక్షాలకు ఇచ్చేందకు సిద్ధంగా లేని బిజెపి

**న్యూఢిల్లీ, నినాదం:** దేశ ప్రధానిగా మూడవసారి నరేంద్ర మోదీ మొత్తం 72 మంది మంత్రులతో కలసి ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. త్వరలోనే పార్లమెంట్ సమావేశాలు జరుగనున్న వేళ లోక్‌సభ స్పీకర్ ఎవరన్న చర్చ వస్తోంది. మంత్రివర్గ కూర్పు సమయంలో బిజెపి మహిళా ఎంపి పురందేశ్వరి పేరు చర్చకు వచ్చింది. కానీ ఎలాంటి చర్చా జరగడం లేదు. ఇప్పుడు రాజకీయ వర్గాల్లో సర్వత్రా వినిపిస్తున్న ఆసక్తికరమైన ప్రశ్న లోక్‌సభ స్పీకర్ ఎవరన్నదే. మోదీ ప్రభుత్వ ఏర్పాటులో కింగ్ మేకర్‌లుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు,జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ఇద్దరూ లోక్‌సభ స్పీకర్ పదవిని ఆశిస్తున్నారంటూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడు తున్నాయి. అయితే అత్యంత కీలకమైన ఈ పదవిని ఇతరులకు ఇచ్చేందుకు బీజేపీ ముందుకు రాకపోవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

02

# ఆర్ఎంపిలు దొంగలా..!

### మానసిక వేదనలో గ్రామీణ వైద్యులు




## మరీ ఇంత అధ్వానమా..? పోలీసులతో కలిసి దాడులా..?

- టిఎస్ఎంసి తీరుపై ప్రజల ఆగ్రహం
- మెడికల్ షాపుల్లో అమ్మకాల సంగతేంటి
- సోషల్ మీడియాలో విమర్శల వెల్లువ
- క్వాలిఫైడ్ ల పై, ఆసుపత్రులపై ట్రోల్స్
- మంచిర్యాల లో ఆర్థో కు సామాన్యుడి ఫోన్
- ఇంటి దగ్గర సర్వీస్ కోసం నిలదీత

ఏళ్ల తరబడి ప్రభుత్వ వైద్య, ఆరోగ్యశాఖ చేపట్టిన ప్రతీ ఆరోగ్య కార్యక్రమాన్ని కూడా కింది స్థాయి వరకు తీసుకెళ్లి విజయవంతం చేయడానికి కృషిచేసిన ఆర్ఎంపిలు ఇప్పుడు చేదయ్యారు. ఆర్ఎంపి లను దొంగల కంటే హీనంగా భావిస్తూ వారు నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై పారా మిలటరీ దళాలతో, పోలీసులతో కలిసి ప్రజా ఆరోగ్య భద్రత పేరిట దాడులు చేయిస్తున్నది ఓ సంస్థ. రెండు , మూడు దశాబ్దాల క్రితం ప్రభుత్వ వైద్యాధికారులు కూడా ఆర్ఎంపి ల సహకారంతోనే గ్రామాలలో ప్రజల ఆరోగ్యం పై కలిసి పనిచేసిన సందర్భాలున్నాయి. మరి ఇప్పుడు ఈ అధ్వాన్నం ఏమిటి..? ఆర్ఎంపీలను ఇలా నిర్బంధానికి గురిచేసి ప్రధమ చికిత్స కేంద్రాలను మూయిస్తే.., సామాన్య ప్రజల హక్కు అయిన ప్రాథమిక వైద్యం రాత్రీ, పగలు వారికి అందేది ఎలా..? ఆపరేషన్ నిర్వహించిన అనంతరం పట్టణ వైద్యులు రాసే సెల్ఫ్ ఇంజక్షన్లు, సెలైన్లు గ్రామాలలో ఆర్ఎంపీ లు పెట్టకపోతే రోగుల పరిస్థితి ఏంటి..? వారు మృత్యు ముఖం లోకి పోవాల్సిందేనా...?

**దుస్స శివప్రసాద్, స్టేట్ బ్యూరో( నినాదం):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పేరిట ఇష్టం వచ్చినట్లు మందులు, ఇంజక్షన్లు ఇస్తున్నారు... హై డోస్ యాంటీబయాటిక్స్ ఇస్తున్నారు... అలా ఇవ్వకూడదు. జ్వరం మాత్రలు కూడా ఇవ్వకూడదు... ఇలా ఆర్ఎంపీలను హెచ్చరిస్తూ వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై దాడులు నిర్వహిస్తూ, కేసులు పెడుతున్న టీఎస్ఎంసి సభ్యుల సూచన ఇది. ఆర్ఎంపిల వల్లనే ప్రజా ఆరోగ్య వ్యవస్థ పూర్తిగా దెబ్బ తిన్నదంటూ చెబుతూ ఈ దాడులు చేస్తూ స్వయంగా పోలీసులను తీసుకెళ్లి కేసులు పెట్టిస్తున్నారు. ఇంతవరకు బానే ఉంది. ముప్పై , నలభై సంవత్సరాల నుండి ఆర్ఎంపీలుగా గ్రామాలలో సేవలందిస్తున్న వారు కూడా ఇప్పుడు టిఎస్ఎంసి దృష్టిలో దొంగల్లాగానే కనిపిస్తున్నట్లున్నారు. ఇది పక్కకు పెడితే.., లైసెన్సు లేని వారు సైతం మెడికల్ షాపులు నడిపిస్తున్న ప్రస్తుత సమయంలో ఆర్ఎంపీల

కంటే ఎక్కువగా వారే మందులు అమ్ముతున్నారు. తలనొప్పి మొదలు దెబ్బ తాకిన వాళ్లకి కూడా యాంటీబయటిక్స్ తో పాటు అన్ని రకాల మందులు మెడికల్ షాపు వారే ఇస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఆర్.ఎం.పి కేవలం

▸▸2లో..

# 'నిషేధం' పెంచిన ధరలు

**మొదటిపేజీ తరువాయి**

**పెద్దపల్లి జిల్లాలో యధేచ్ఛగా విక్రయాలు**

పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వం నిషేధించినప్పటికీ గుట్కా విక్రయాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారుల నిఘా పూర్తిగా కొరవడింది. ఇదే అవకాశంగా వ్యాపారులు గుట్కా విక్రయాలు రెట్టింపు ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెద్దపల్లి, గోదావరిఖని, మంథని నియోజకవర్గాల్లో గుట్కా నిషేధం ప్రభావం అంతగా కనిపించడం లేదు. గత కొన్నేళ్లుగా గుట్కా దందా సాగిస్తున్న వ్యాపారులు ఇప్పుడు కొనసాగిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటూ రిటైల్ వ్యాపారులకు సరఫరా చేస్తున్నారు. గోదావరిఖని పెద్దపల్లి మంథని ప్రాంతాల్లో కొందరు బడా వ్యాపారులు గుట్కా దందాలో ఇప్పటికే ఆరితేరిపోయారు. గతంలో కేసుల పాలైనప్పటికీ గుట్కా వ్యాపారాన్ని మాత్రం వదలడం లేదు. భారీగా లాభాలు ఉండడంతో కాసుల ముందు కేసులు లెక్క కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పెద్దపల్లి, గోదావరిఖని, మంథని ప్రాంతాల్లో గుట్కా వ్యాపారు లెవరన్నది బహిరంగ రహస్యమే. వీరి ద్వారానే ఇప్పుడు కూడా పెద్ద ఎత్తున గుట్కా రిటైల్ వ్యాపారులకు చేరుతుందని సమాచారం. మరోవైపు మంచిర్యాల నుంచి మంథని నియోజకవర్గ మండలాల్లో చిరు వ్యాపారులు గుట్కాలను తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం గుట్కా పై నిషేధం విధించడంతో కొందరు రాజకీయ నాయకుల కన్ను ఈ వ్యాపారం పై పడిందని ప్రచారం జరుగుతోంది.

**కఠిన చర్యలతోనే అమ్మకాల కట్టడి**

ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ యువత భవితపై పై ప్రభావం చూపుతున్నాయి. మరోవైపు గుట్కా తినడం అలవాటుగాచేసుకున్న యువత అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. ఫ్యాషన్ గా మారిన గుట్కా అలవాటు యువతను బానిసలుగా చేసింది. గుట్కా తినకుండా ఉండలేని వారు ఎంతోమంది ఉన్నారు. ఆరోగ్యానికి హానికరం అని తెలిసినా బలహీనత వారిని గుట్కాకు దూరం చేయలేకపోతోంది. మరోవైపు పురుషులు మహిళలు తేడా లేకుండా గుట్కా తినడం అలవాటు మారింది. గుట్కాతో ఎదురవుతున్న అనర్థాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిషేధాన్ని విధించింది. కఠిన చర్యలకు ఉపక్రమిస్తే తప్ప అమలు సాధ్యం కాదన్నది కాదనలేని వాస్తవం.

# జగన్ లోటస్‌పాండ్ ఇంటిముందు ఆక్రమణలు

**మొదటిపేజీ తరువాయి**

నివాసం ముందున్న అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు. లోటస్ పాండ్ వద్ద అక్రమంగా నిర్మించిన పోలీస్ సెక్యూరిటీ షెడ్లను జీహెచ్ఎంసీ తొలగించింది. రహదారికి అడ్డుగా ఉన్నాయన్న ఫిర్యాదుతో జీహెచ్ఎంసీ అధికారులు మూడు షెడ్లను కూల్చేశారు. అక్రమ నిర్మాణాలు తొలగించాలని లోటస్ పాండ్ సిబ్బందికి జీహెచ్ఎంసీ, పోలీసులు నిన్ననే ఆదేశాలు జారీ చేశారు. రహదారి పక్కనే అక్రమ నిర్మాణాలతో రాకపోకలకు ఇబ్బంది మారిందని ఫిర్యాదు అందడంతో ఈ మేరకు చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై జీహెచ్ఎంసీ అధికారులకు సామాన్య ప్రజలు, వాహనదారులు ఫిర్యాదులు చేశారు. ఈ వరుస ఫిర్యాదులో రంగంలోకి దిగిన అధికారులు కూల్చివేతలు ప్రారంభించారు. కాగా.. పోలీస్ బందోబస్తు మధ్య జగన్ ఇంటి ముందు నిర్మాణాలను అధికారులు కూల్చివేసారు.


# విత్తనోత్పత్తితో రైతుల అవసరాలు తీరాలి

**మొదటిపేజీ తరువాయి**

పూలు,పండ్ల మొక్కలు ఉత్పత్తి చేసి రైతులకు తక్కువ ధరలో నాణ్యమైన విత్తనాలను, మొక్కలను సరఫరా చేసేవిధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మార్కెటింగ్, గిడ్డంగుల అధికారులు, మార్క్‌ఫెడ్ అధికారులతో సమీక్షిస్తూ, గతంలో సూచించిన విధంగా సౌరవిద్యుత్ యూనిట్లను నెలకొల్పె అవకాశాలపై సంస్థల వారిగా ప్రగతిని ఆరాతీశారు. పహడిషరీఫ్ లో వక్ఫ్ భూములలో ఏర్పాటుచేసిన తాత్కలిక షెడ్లలో సబ్ మార్కెట్ ప్రారంభించేందుకు అవకాశాలను పరిశీలించాల్సిందిగా మార్కెటింగ్ సంచాలకులను ఆదేశించారు. తుమ్మల నాగేశ్వరరావు శనివారం వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేటివ్ మరియు సంబంధిత కార్పోరేషన్ ల రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ గురించి వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హరిత మంత్రికి వివరాలు అందించారు. 61.15 కోట్లు విలువగల 1,09,937 క్వింటాళ్ళ విత్తనాలు రైతులకు అందచేసామని, ఇంకా అవసరమున్న మేరకు విత్తనాలు తెప్పించి ఇస్తున్నామని తెలియజేసారు. అదేవిధంగా గతేడాది 15 జూన్ నాటికి 64,34,215 పత్తి ప్యాకెట్లు రైతులకు అందుబాటులో ఉంచగా, ఈ సంవత్సరం 1,02,45,888 ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, రైతులు ఇప్పటికే 62 లక్షల ప్యాకేట్లు కొనుగోలు చేశారని తెలియజేశారు. గతంలోనే ఆదేశించిన విధంగా ప్రతి విత్తన కంపెనీ రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చిన హామీమేరకు విత్తన ప్యాకెట్లు సరఫరా చేసారా, లేదా, ఆ ప్యాకేట్లు అన్ని రైతులకు చేరాయా లేదా కూడా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎరువుల లభ్యతపై వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి మాట్లాడుతూ, జూన్, జులై నెలల అవసరాలమేరకు అన్ని ఎరువులు తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. 7,97,194 మెట్రిక్ టన్నుల యూరియా, 75,278 మెట్రిక్ టన్నుల డిఎపి, 4,27,057 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 26,396 మెట్రిక్ టన్నుల మ్యూరెట్ ఆఫ్ పోటాష్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలుపగా, కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతు రాష్టానికి అవసరమేర ఎరువులు రెండు నెలల ముందుగానే తెప్పించేవిధంగా ప్రణాళిక సిద్దం చేసుకోవాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా పంటల నమోదు పక్రియ పారదర్శకంగా ఎటువంటి లోపాలకు తావులేకుండా జరగాలని ఆదేశించారు. ఉద్యానశాఖ డైరెక్టర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, ఆయిల్ పాంల కంపెనీల ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, నిర్ధేశిత లక్ష్యాల మేర ఫలితాలు చూపని కంపెనీలకు నోటిసులు ఇచ్చామని తెలియజేసారు. అటువంటి కంపెనీలపై వెంటనే చట్టప్రకారం తగుచర్యలు తీసుకోవల్సిందిగా మంత్రి సూచించారు. అదేవిధంగా డ్రిప్ మరియు స్పిం 'రక్లర్స్ సౌకర్యం కేవలం ఆయిల్ పాం పంటకే కాకుండా ఇతర పంటలకు వర్తింపచేసేవిధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని, దానికనుగుణంగా ప్రణాళికలు చేసుకోవల్సిందిగా సూచించారు. సమీక్షా సమావేశంలో అగ్రికల్చర్ కార్యదర్శి రఘునందన్ రావు, సత్యశారద , ఆగ్రో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీరాములు వేర్‌హౌస్ మేనేజింగ్ డైరెక్టర్ జితేందర్ రెడ్డి, మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# చట్టవిరుద్ధ పోడును అంగీకరించం

**మొదటిపేజీ తరువాయి**



శనివారం సచివాలయంలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో పోడు భూముల సమస్యలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్, అడిషనల్ సెక్రెటరీ ప్రశాంతి, డిప్యూటీ సెక్రెటరీ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పోడు రైతుల హక్కులను కాపాడటంలోనూ, అదే సమయంలో అటవీశాఖ భూములను కాపాడే అధికారులకు రక్షణ కల్పించడంలోనూ ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగుతున్నదని మంత్రి సురేఖ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ఏళ్లుగా పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతు కుటుంబాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, వ్యవసాయం పేరుతో మార్గదర్శకాలకు, చట్టాలకు విరుద్ధంగా కొత్తగా పోడు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు చేపట్టాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కాల్పోల్ గ్రామంలో ఎఫ్ఆర్ఓ, సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్లపై గిరిజనులు చేసిన దాడిని ఆమె ప్రస్తావించారు. ప్రజల ప్రయోజనాలకు ఎంత ప్రాధాన్యం ఇస్తామో.. రాష్ట్ర అటవీ సంపద, సహజ వనరుల పరిరక్షణకు అంతే ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.

# చట్టబద్ధంగానే విద్యుత్ కొనుగోళ్లు



**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్ఠానికి నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నాం. అన్ని రకాల అనుమతులు పొంది మందుకు పురోగమించడం జరిగింది. రాజకీయ కక్షతో తనను, అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేయడానికే కమిషన్ వేశారు. మా ప్రభుత్వం గణనీయ మార్పుతో కరెంటు ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. మా మార్పును తక్కువ చూపించేందుకే ప్రభుత్వ ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. పత్రికా విలేకఖరుల సమావేశంలో కమిషన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడిరది. విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరుపక్షాల మధ్య మధ్యవర్తిగా నిలిచి నిజాలు నిగ్గుతేల్చాలి. అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు వెల్లడిరచాలి. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని మాట్లాడుతున్నట్లుంది. ఇప్పటికే నష్టం జరిగినట్లు.. ఆర్థిక నష్టాన్ని లెక్కిస్తున్నట్లు మీ మాటలు ఉన్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం కనిపించట్లేదు. నేను మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు. మేం చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని వైదొలిగితే మంచిది. మీరు కమిషన్ బాధ్యల నుంచి వైదొలగాలని వినయ పూర్వకంగా కోరుతున్నా' అంటూ కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు. పరిస్థితులను గమనించే నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విద్యుత్తు అవసరాల దృష్ట్యా విభజన చట్ట ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఎంతమాత్రం సరిపోదు. 2014 నాటి వినియోగాన్ని బట్టి దాదాపు 2,700 మెగావాట్ల కొరత ఉంది.నాటి ఆంధ్రప్రదేశ్ కరెంట్ సరఫరాను ఎగవేయడం వల్ల 1,500 మెగావాట్లు, గ్యాస్ ఆధారిత విద్యుత్తు రాకపోవడం వల్ల 900 మెగావాట్లు కలిపి మరో 2,400 మెగావాట్ల లోటు ఏర్పడిరది. మొత్తమ్మీద సుమారు 5,000 మెగావాట్ల కొరతతో తెలంగాణలోని విద్యుత్తు రంగంలో తీవ్ర సంక్షోభం ఏర్పడిరది. విద్యుత్తు సంక్షోభం నుంచి గట్టెక్కడానికి శాశ్వత ప్రయోజనాలు కోసం విద్యుత్తు పంపిణీ వ్యవస్థను పటిష్ఠపరచాం. ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు 7,778 మెగావాట్లుగా ఉన్న రాష్ట్ర స్థాపిత విద్యుత్తు, తర్వాత సుమారు 20,000 మెగావాట్లపైచిలుకుకు చేరింది. దేశంలోనే నాణ్యమైన నిరంతరాయ కరెంటు అన్ని రంగాలకూ సరఫరా చేసిన ఏకైక రాష్ట్రంగా మారింది. 2014 నాటికి తెలంగాణ తలసరి విద్యుత్తు వినియోగం 1,196 యూనిట్లు ఉండగా, పదళ్లలో అది 2,349 యూనిట్లకు పెరిగింది. ఈ విజయాలు ఆషామాషీగా సాధించలేదు. విద్యుత్తు కొనుగోళ్ల విధానంలో, నూతన విద్యుదుత్పత్తి కేంద్రాల ఏర్పాటులో చట్టాలను, నిబంధనలను పాటించాం. ఎలక్ట్రిసిటీ యాక్ట్ 2003ను అనుసరిస్తూ అవసరమైన అన్ని రకాల అనుమతులను పొంది ఎస్.ఇ.ఆర్.సి తీర్పులకు లోబడే చర్యలూ తీసుకున్నాం. దీనిపై అభ్యంతరాలు ఉంటే ఇ.ఆర్.సిలో ఫిర్యాదు చేయవచ్చు. దీనిపై తీర్పు నచ్చకుంటే అప్పిలేట్ ట్రైబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చు.

ఛత్తీస్‌గఢ్ నుంచి రాష్ట్ర విద్యుత్తు సంస్థలు కరెంటు కొనుగోలు చేయడంపై నాటి తెలుగుదేశం ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డి తెలంగాణ ఇ.ఆర్.సికి అభ్యంతరాలు చెప్పారు. వాటిని పరిశీలించిన తర్వాతే తెలంగాణ విద్యుత్తు సంస్థలు చేసిన ప్రతిపాదనలకు ఇ.ఆర్.సి. ఆమోదముద్ర వేసింది. అప్పుడు అభ్యంతరం ఉండి ఉంటే అప్పిలేట్ ట్రైబ్యునల్ కు లేదా ఇతర కోర్టులకు వెళ్లే స్వేచ్ఛ ఉంది. కానీ ఆయన ఆనాడు ఎలాంటి అప్పీలుకూ వెళ్లిన దాఖలాలు చేయలేదు. రేవంత్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్యుత్తు విజయాలను సాధించిన గత ప్రభుత్వానికి దురుద్దేశాలను ఆపాదిస్తూ శ్వేతపత్రాలు విడుదల చేశారు. వాటిపై చర్చలు జరిగాయి. రెగ్యులేటరీ సంస్థల తీర్పులపై విచారణ చేయొద్దన్న ఇంగితం లేకండా కమిషన్ ఏర్పాటు చేశారు. హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన వ్యక్తి కూడా న్యాయ ప్రాధికార సంస్థల తీర్పులపై ఎంక్వైరీ చేయొద్దని సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించి, అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించకుండానే, పరిగణనలోకి తీసుకోకుండానే పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేశారు. వాటిపై నా అభ్యంతరాలను మీకు తెలియజేస్తున్నానని కెసిఆర్ తన లేఖలో వివరించారు.

# బడ్జెట్ పద్దులపైనే అందరి దృష్టి

## సంకీర్ణంలో కేటాయింపులపై సర్వత్రా చర్చ

## నిర్మలమ్మ ఏకపక్ష నిర్ణయాలకు కాలం చెల్లినట్లే

**న్యూఢిల్లీ,జూన్15(నినాదం):**



వరుసగా మూడోసారి కొలువుదీరిన మోదీ సర్కార్, ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌పై కసరత్తు ప్రారంభించింది. త్వరలో ప్రారంభమయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కాకుండా.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ కసరత్తులో భాగంగా నార్త్‌బ్లాక్‌లోని ఆర్థిక శాఖ కార్యాలయంలో సందర్శకుల ప్రవేశంపై ఆంక్షలు ప్రారంభమయ్యాయి. సాధారణంగా ప్రతి ఏటా బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెడుతారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన 'ఓటాన్ అకౌంట్' బ్జడెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి వచ్చింది. ఇది ఎన్నికలు ముగిసి, కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే వరకు మాత్రమే అమల్లో ఉంటుంది. ఎన్నికల తర్వాత వచ్చే ప్రభుత్వానికే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అధికారం ఉంటుంది. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ గెలుపొంది సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే 2014, 2019 మాదిరిగా బీజేపీకి సొంతంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజారిటీ రాలేదు. గత రెండు పర్యాయాలు తాము కోరుకున్న రీతిలో బడ్జెట్‌ప్రవేశపెడుతూ వచ్చిన మోదీ సర్కారు, త్వరలో ప్రవేశపెట్టనున్న పూర్తిస్థాయి బడ్జెట్‌పై గుత్తాధిపత్యం కొనసాగిస్తుందా లేక మిత్రపక్షాల డిమాండ్లకు చోటిస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. కొత్త ప్రభుత్వంలోనూ కీలకమైన ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మల సీతారామన్‌ను కొనసాగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఆర్థికశాఖ మంత్రిగా ఆమె ఇప్పటికే 6 పర్యాయాలు బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ రూపకల్పన సందర్భంగా వివిధ వర్గాలతో సమావేశాలు నిర్వహించడం, వారి ఆకాంక్షలను తెలుసుకుని తదనుగుణంగా బడ్జెట్ తయారుచేయడం ఆనవాయితీ. ఆ ప్రకారం రైతు సంఘాల నుంచి వ్యాపారవర్గాల వరకు అందరినీ కలుస్తుంటారు. ప్రస్తుతం ఆ పక్రియ మళ్లీ మొదలైంది. అయితే బడ్జెట్‌పై కోటి ఆశలతో ఎదురుచూసేది మాత్రం వేతన జీవులే. రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి సంపాదించిన సొమ్ములో ఆదాయపు పన్ను రూపేణా కేంద్ర ప్రభుత్వం ముక్కుపిండి వసూలు చేయడంతో పాటు పరోక్షంగా అనేక రూపాల్లో పన్నుల దాడికి గురవుతుంటారు. వందలు, వేల కోట్లు ఆర్జించే వ్యాపార, పారిశ్రామిక వర్గాల్లో చాలా వరకు తప్పుడు లెక్కలు చూపించి పన్ను ఎగవేస్తుంటారు. ఈ పరిస్థితుల్లో సామాన్య వేతన జీవులు ప్రభుత్వం తమపై మోపుతున్న పన్ను భారాన్ని తగ్గిస్తుందా అని ఆశగా ఎదురుచూస్తుంటారు. ఇప్పటికే 6 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్‌పై వేతన జీవులకు సదభిప్రాయం లేదు. ఈసారైనా తమపై కరుణ చూపి పన్ను శ్లాబుల్లో మార్పుల రూపంలోనో.. లేక పన్ను మినహాయింపుల రూపంలోనో ఊరట కల్గిస్తారా అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇదే మాదిరిగా వ్యవసాయ, వ్యాపార, తయారీ రంగాలవారు కూడా ఈ బ్జడెట్ ద్వారా తమకు లభించే ప్రోత్సాహకాలు, పన్ను రాయితీల గురించి ఎదురు చూస్తుంటారు. దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే ప్రభుత్వం వద్ద దండిగా నిధులుండాలి. ప్రభుత్వ గడిరచే ఆదాయంలో పన్నులు, సుంకాల రూపంలోనే ఎక్కువగా ఉంటుంది. పన్ను రేట్లు తగ్గిస్తే ఆదాయం తగ్గుతుంది. ఆదాయం తగ్గితే అభివృద్ధి తగ్గుతుంది. కాబట్టి ఇదొక అంతులేని కథలా కొనసాగుతుంది.మరోవైపు లోక్‌సభతో పాటు రాజ్యసభ 264వ సెషన్ జూన్ 27 నుంచి ప్రారంభమవుతుంది. అంటే లోక్‌సభ తొలి రెండు రోజులు సభ్యుల ప్రమాణ స్వీకారం, మూడో రోజు స్పీకర్ ఎన్నిక పూర్తిచేసిన తర్వాత రాజ్యసభ మొదలవుతుంది. అదే రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ఉంటుందని పార్లమెంట్ వర్గాలు వెల్లడిరచాయి. ప్రతియేటా బడ్జెట్ సమావేశాల్లో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగించారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే రాష్ట్రపతి ప్రసంగం ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రసంగం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఏం చేయదల్చుకుందో చెప్పే ప్రయత్నం చేస్తుంది.

# ఘనంగా బోనాల జాతర నిర్వహణ

## ఏర్పాట్లపై సమీక్షించిన మంత్రులు

హైదరాబాద్:

వచ్చే నెల జూలైలో జరగబోయే బోనాల జాతరను ఘనంగా జరిపించేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతుంది. జూబ్లీహిల్స్ ఎంసీహెచ్ఆర్ డిలో బోనాల పండుగ ఏర్పాట్లపై రివ్యూ మీటింగ్ జరిగింది. ఆషాఢ మాసం బోనాలు పండుగ ఘనంగా ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖలతో మీటింగ్ జరిగింది. దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్ ,వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఆషాఢ మాసం బోనాల జాతర ను విజయవంతం చేసుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలు , శాంతి భద్రతలు ,దేవాలయాల వద్ద భక్తులకు చేయాల్సిన ఏర్పాట్లు తదితర అంశాల పై సమీక్షా సమావేశంలో చర్చించారు.

# ప్రజలకు కర్నాటక కాంగ్రెస్ షాక్

**పెట్రోల్, డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ పెంచిన ప్రభుత్వం**

**లీటర్ పెట్రోల్‌పై 3కు పైగా పెరుగుదల..**

**వెంటనే అమల్లోకి ఆదేశాలు**

బెంగళూరు:

వాహనదారులకు కర్నాటకలో కాంగ్రెస్ సర్కారు షాకిచ్చింది. లోక్‌సభ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. ఈ మేరకు పెట్రోల్, డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ పెంచినట్టు కర్ణాటకలోని కాంగ్రెస్ సర్కారు శనివారం మధ్యాహ్నం నోటిఫికేషన్ విడుదల చేసింది. కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వాహనదారులకు గట్టి షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్ర పరిధిలోని సేల్స్ ట్యాక్స్‌ను పెంచింది. దీంతో వీటి ధరలు రూ.3 మేర పెరిగాయి. ఈ పెంపు తక్షణమే అంటే శనివారం నుంచే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం వెల్లడిరచింది. ఈమేరకు శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. పెట్రోల్‌పై కర్ణాటక సేల్స్ ట్యాక్స్‌ను 25.92శాతం నుంచి 29.84శాతానికి పెంచారు. ఇక, డీజిల్‌పై అమ్మకం పన్నును 14.3 శాతం నుంచి 18.44 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. తాజా పెంపుతో రాష్ట్రంలో లీటర్ పెట్రోల్ ధర రూ.3, డీజిల్ ధర రూ.3.05 మేర పెరుగుతున్నట్లు కర్ణాటక పెట్రోలియం డీలర్స్ అసిసోయేషన్ తెలిపింది. దీంతో బెంగళూరులో లీటర్ పెట్రోల్ ధర రూ.102.86, డీజిల్ ధర రూ.88.94కు చేరింది. ఈ పెంపుతో రాష్ట్ర ఖజానాకు ఏటా రూ.2,500`2,800 కోట్ల మేర ఆదాయం సమకూరనున్నట్లు కర్ణాటక ఆర్థికశాఖ వర్గాలు చెబుతున్నాయి. చివరిసారిగా రాష్ట్రంలో 2021 నవంబరులో అప్పటి భాజపా సర్కారు పెట్రోల్, డీజిల్ ధరలను సవరించింది. కొవిడ్ తర్వాత ప్రజలకు ఊరట కల్పించేందుకు పెట్రోల్‌పై రూ.13.30, డీజిల్‌పై రూ.19.40 మేర తగ్గించింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ధరలను సవరించడం మళ్లీ ఇప్పుడే. కాగా.. లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన వెంటనే చమురు ధరల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం గమనార్హం.ఈ పెంపు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది.

# ఆర్ఎంపిలు దొంగలా...!

**మొదటిపేజీ తరువాయి**

గాయం చూడడానికి,కడగడానికి మాత్రమే ఎక్కువగా పని చేస్తున్నాడు. మిగిలిన సందర్భాల్లో దాదాపు అధిక శాతం మంది చిన్నా చితగా జ్వరానికి, గాయాలకు సరాసరి మెడికల్ షాపు నుండే మందులు తెచ్చుకుంటున్నారు. ఇది అధికారులందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. మెడికల్ షాపు వారు అన్నీ ఇవ్వగలిగే హక్కు ఉన్నప్పుడు.., క్వాలిఫైడ్ డాక్టర్ల దగ్గర కొంతకాలం పనిచేసి దశాబ్దాలుగా ప్రాథమిక కేంద్రాలు నడుపుతున్న ఆర్ఎంపీలకు ఆ హక్కు ఎందుకు ఉండదనేది ఇప్పుడు అందరి మనసులో ఉత్పన్నమవుతున్న ప్రశ్న. దీనికి టిఎస్ఎంసి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

**వ్యవస్థనే తప్పు పడతారా..!**


వాస్తవానికి ఆర్ఎంపీలకు ఎలాంటి సర్టిఫికెట్స్ లేవు. యాభై అరవయ్యేళ్ళ క్రితం పెద్దపెద్ద ఆస్పత్రులలో ఉండే వైద్యులు, వారి వద్ద కాస్త యాక్టివ్ గా ఉన్న యువకులకు కట్టు కట్టడం, ఇంజక్షన్ ఇవ్వడం, మందులు ఇవ్వడం నేర్పించి ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు ఇచ్చి గ్రామాలలో సేవలు అందేలా చేశారని సీనియర్లు చెప్పారు. ఇదే వ్యవస్థ అనుభవ వైద్యులుగా, అనువంశిక వైద్యులుగా, సీనియర్ ప్రాక్టీషనర్లుగా కొనసాగుతూ వస్తోంది. ప్రభుత్వాలు మారినప్పుడు, కొన్ని సంఘటనలు జరిగినప్పుడు ఆర్ఎంపీ వ్యవస్థ పై ఇలా దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఈమధ్య కాలంలో ఇలాంటివి పెద్దగా జరగలేదు. అయితే ఆరోగ్యం విషయంలో ప్రజలకు కచ్చితంగా ప్రాథమిక వైద్యం సకాలంలో అందాల్సిందే. ఇది వారి హక్కు కూడా. ఇదే సమయంలో నకిలీలను ఏరి పాడేయాల్సిందే. కానీ కాస్తో కూస్తో తర్ఫీదు పొంది, ప్రాథమిక వైద్యులమే అని బోర్డులు పెట్టుకున్నప్పటికీ వీరిని ఇలా వేధించడం సరికాదనేది ప్రజల అభిప్రాయం. ఎంబిబిఎస్, ఎండి అంటూ పెద్ద పెద్ద బోర్డులు పెట్టుకొని, స్పెషాలిటీ ఆసుపత్రులు పెడుతూ తప్పుడు ధృవీకరణ పత్రాలు ఇస్తూ సరైన వసతులు లేకుండా నడిపే వారిని పట్టుకుంటే తమకు న్యాయం చేసిన వారవుతారని ప్రజలంటున్నారు. రాత్రీ పగలు పదో పరకకో సేవ చేసే ఆర్ఎంపీలను వేధించడం సరికాదని చాలామంది సామాజిక వాదులు సైతం వాఖ్యానిస్తున్నారు.

**మాకు సూది మందు ఎవరిస్తరు**

కాగా మంచిర్యాల లో జరిగిన ఓ సంఘటన ఆర్ఎంపి లు గ్రామాలలో అందించే సేవలను స్పష్టం చేసింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న ఓ పేషెంట్ కు సదరు డాక్టర్ యాంటీబయాటిక్ ఇంజక్షన్లు, సెలైన్లు రాసిచ్చాడు. డిశ్చార్జ్ తర్వాత ఇంటికి వెళ్ళాక స్థానిక ఆర్ఎంపితో ఇవి వేయించుకోండి అంటూ పంపారు. ముప్పై కిలో మీటర్ల దూరంలోని ఆ గ్రామంలో ఆర్ఎంపీలంతా ముక్త కంఠంతో ఇంజక్షన్లు వేయం అంటూ స్పష్టం చేశారు. దీంతో పేషంటు బంధువు వెంటనే బెల్లంపల్లి చౌరస్తాలోని ఆసుపత్రికి ఫోన్ చేసి నిలదీశాడు. మాకు ఇప్పుడు సూది మందు ఎవరు ఇస్తారంటూ ప్రశ్నించారు. ఆర్ఎంపీలు సూది మందు వేయడానికి అర్హులు కాదంట కదా ఇప్పుడు మా పరిస్థితి ఏంటి అంటూ నిలదీశారు. ఫోన్లో మాట్లాడిన సిస్టర్ ఎలాంటి సమాధానం చెప్పలేకపోయింది. వెంటనే సూది మందులు తీసుకొచ్చి వాపస్ ఇచ్చేయమంటూ ఫోన్ పెట్టేసింది. మరి పేషెంట్ పరిస్థితి ఏమిటని గ్రామస్తులు మీడియా దృష్టికి తీసుకువచ్చారు. ఇన్ఫెక్షన్ అయితే చావు అంచులకు పోవాల్సిందేనా అంటూ వాపోయారు.

**దోచుకు తింటారా..**

ఇక సోషల్ మీడియాలో టిఎస్ఎంసి దాడులు, ఆర్ఎంపీలపై కేసుల వ్యవహారంపై విమర్శాపూరిత మెసేజ్ లు గ్రూపులలో కొనసాగుతున్నాయి. రాత్రీ పగలు సేవలందించే ఆర్ఎంపీ క్లినిక్లను మూసేయించి మీరు దోచుకు తింటారా.., నాలుగైదు వందలు ఓపి ఫీజు పెట్టి, పేషెంట్లను కూడా సరిగా చూడని మీరు ఇలా చేయడం న్యాయమేనా. అర్జెంట్ అంటూ రాత్రి మీ ఆసుపత్రులకు వస్తే ఓపి ఫీజు డబుల్ దొబ్బుతరు కదా...అంటూ ఆసుపత్రులు నడుపుతున్న క్వాలిఫైడ్ డాక్టర్లపై విరుచుకు పడుతున్నారు. "ఎంత పరిచయం ఉన్నప్పటికీ మిమ్మల్ని కలవడమే కష్టం.., అటెండర్లే మీ దగ్గరికి రానివ్వరు.. అలాంటి మీరు మా గ్రామంలోకి వచ్చి సేవలు చేస్తారా.." అంటూ ప్రశ్నిస్తున్నారు. ఏ ప్రభుత్వ ఆసుపత్రి లోనూ, ప్రైవేటు ఆసుపత్రి లోనూ పేషంట్లకి ఏమి కాలేదా.. మీ ఆస్పత్రిలను మూసేశారా.. అంటూ ట్రోల్స్ చేస్తున్నారు. ఇక పోలీసులు, పలు ప్రభుత్వ విభాగాల ఉద్యోగులు కూడా ఆర్ఎంపీల సేవలు మేము తీసుకున్న వాళ్లమే అంటూ స్పందించడం గమనార్హం. ఏదేమైనా ఒక వ్యవస్థలో కొన్ని తప్పొప్పులు, లోటుపాట్లు ఉండడం సహజమే. అలా అని వ్యవస్థ మొత్తాన్ని తప్పు బట్టి నిర్మూలించాలనుకోవడం సరికాదనేది మేధావుల అభిప్రాయం.



## చెరువు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజులు



**మంథని జూన్ 15 (నినాదం న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని ఊర కుంట చెరువు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుమన్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 36 ఎకరాల చెరువు విస్తీర్ణంలో ఉండగా అందులో దాదపు 28 ఎకరాల భూమి కబ్జాకు గురైందని ముదిరాజ్ కుల సభ్యులు తెలిపారు. మండల కేంద్రంలోని కొంత మంది రాజకీయ నాయకులు ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులోని మట్టిని జెసిబి తో తీసి చెరువు శిఖంలో పోసి చెరువు మొత్తం ఆక్రమించడం జరుగుతున్నదని ఆక్రమించిన వారిపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ కుల సంఘము నాయకులు అన్నారు. ఈ కార్యక్ర మంలో సొసైటీ సెక్రెటరీ కుక్కల చంద్రమౌళి, కుల పెద్ద మనుషులు పెయ్యల శంకర్, అనవేన శంకర్, తాడవేన శంకర్, అనవేన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ కేసులో నిందితుల అరెస్ట్

**వెల్గటూర్,జూన్15(నినాదం న్యూస్):**గత నెల 5వ తేదీన కప్పరావుపేట గ్రామానికి చెందిన గాజుల రాజేందర్ ఇంటిపై దాడి చేసి గాజుల లచ్చయ్య, రాకేష్ లను గాయపరిచిన సంఘటనలో పలువురిపై హత్యాయత్నం,ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు అయింది.ఈ దాడి సంఘటనలో బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో 8 మంది పై కేసు నమోదు చేశారు.నిందితుల్లో ముగ్గురు ముందస్తు బెయిల్ పొందగా,పోలీసులు ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు.మిగతా నలుగురు సంఘటన జరిగిన రోజు నుంచి పరారీలో ఉన్నారు.పరారీలో ఉన్న ముంజంపల్లి గ్రామానికి చెందిన బైరం తరుణ్, బైరం కరుణ్,పనుగంటి మధుకర్ లను శనివారం అరెస్టు చేసి ధర్మపురి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ముగ్గురు నిందితులకి 14 రోజుల రిమాండ్ విధిస్తూ కరీంనగర్ జైలుకి తరలించినట్టు ఎస్సై ఉమసాగర్ తెలిపారు.

## గదుల యజమానులను వేధిస్తున్న మున్సిపల్ పాలకవర్గం

### మాకు ఆత్మహత్య శరణ్యం అంటున్న దుకాణదారులు



**జమ్మికుంట, జూన్ 15 (నినాదం న్యూస్):** హుజురాబాద్ మునిసిపల్ కార్యాలయ సమీపంలోని షాపింగ్ కాంప్లెక్స్ గదుల యజమానులను మున్సిపల్ పాలకవర్గం వేధిస్తున్నారని గదుల యజమానులు ఆరోపించారు, శనివారం షాపింగ్ కాంప్లెక్స్ గదుల యజమానులు చల్లూరి రఘుచారి, ఎన్ రమేష్, రవీందర్, ప్రదీప్, రామకృష్ణ తదితరులు గుండెపోటుతో మృతి చెందిన ఓ దుకాణదారుడు ఫ్లెక్సీలు పెట్టుకొని సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోకాలంగా కాంప్లెక్స్ లోని షట్టర్లలో జీవనోపాధి పొందుతున్న తమను మున్సిపల్ పాలకవర్గం రెగ్యులరైజ్ చేయడానికి ఒక్కో దుకాణదారుడు వద్ద రూ .50,000 చెల్లించాలని, కానీ రసీదు మాత్రం రూ.1000, 1500లకు ఇస్తామంటూ తమ వద్ద డబ్బులు డిమాండ్ చేశారని ఆరోపించారు. డబ్బులు ఇవ్వక పోయినట్లయితే సదరు దుకాణాలకు తిరిగి ఓపెన్ టెండర్ పిలుస్తామని అంటు బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. పాలకవర్గం చేస్తున్న ఒత్తిడి వల్ల ఇటీవలనే ఓ షెటర్ను కొనుగోలు చేసిన ఆకుల విజయ్ కుమార్ అనే ఒక గది యజమాని తీవ్ర మానసిక ఒత్తిడికి గురై గుండెపోటుతో రాత్రి మృతి చెందాడని వారు పేర్కొన్నారు. ఎంతోకాలంగా జీవనోపాధి కోసం షట్టర్లలో వ్యాపారం చేసుకుంటున్న తమను పాలకవర్గం వేధింపుల నుండి తమను కాపాడాలని వారు కోరారు.

## వసంత మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

### బంజారా ఉద్యోగుల సంఘం దశరథ్ నాయక్

**మిర్యాలగూడ, జూన్ 15(నినాదం న్యూస్)**హైద్రాబాద్ మియాపూర్ లోని నడి గడ్డ తండాకు చెందిన భానోతు వసంతను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులకు తక్షణం గుర్తించి ఊరిశిక్ష విధించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు.శనివారం మిర్యాలగూడలో విలేఖర్లతో మాట్లాడుతూ బతుకుదెరువు కోసం మహబూబ్ బాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడబంగ్లా మండలం ఎల్లంపేట పంచాయతీ లక్ష్మానాయక్ తండ నుండి 20రోజుల క్రితం హైద్రాబాద్ మియాపూర్ కూలి పనులకు వచ్చారు.ఇంటి నుంచి దుకాణం దగ్గర వెళ్లిన 12 యేండ్ల మైనర్ బాలికపై అత్యాచారం హత్య చేసిన అనంతరం అనావళ్ళు కనబడకుండా దహనం చేయడం దుర్మార్గమని చర్య అని పేర్కొన్నారు. బాలిక ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.గిరిజనులపై దాడులు నిత్యం ఎక్కడో ఒక చోట కొనసాగుతూనే ఉన్నాయని ప్రభుత్వం అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోని భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్ల నాయక్, శంకర్, హరి, కొట్య, మోతీలాల్, జమ్లు,గోపి, సైదా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా వాసవి వనిత క్లబ్

### డాన్ టూ డస్క్ ప్రోగ్రాంలో భాగంగా నిరుపేదలకు సేవా కార్యక్రమాలు

- నిరుపేదలకు సేవ చేయడం సంతోషంగా ఉంది - వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ



**జమ్మికుంట, జూన్ 15(నినాదం న్యూస్):** వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు శనివారం జమ్మికుంట పట్టణంలోని నిరుపేదలకు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మురికి పూర్ణిమ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు జమ్మి కుంట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యం లో డాన్ టూ డస్క్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో ఉదయం సూర్యోదయం నుండి మొదలుకొని సూర్యాస్తమయం వరకు వివిధ రకాలుగా సేవలు అందించినట్లు ఆమె తెలిపారు. ఉదయం పట్టణంలోని పలు ఆలయాల్లో పూజలు నిర్వహించామని అనంతరం విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు సేవ చేస్తున్న పలువురు పోలీసులకు సన్మానం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం పట్టణంలోని పలువురు వీధి వ్యాపారులకు ఎండ వేడిమి, వర్షానికి తడవకుండా పెద్ద గొడుగు లను వారికి అందించినట్లు ఆమె తెలిపారు. అంతేకాకుండా తోపుడుబండ్లపై వ్యాపారం చేసుకుని ఒక నిరుపేద కుటుంబానికి చెందిన మహా దేవుని మణికంఠ కు తోపుడు బండి అందజేసి అతని జీవనోపాధికి తోడ్పాటు అందించినట్లు ఆమె తెలిపారు. దీనితోపాటు స్పందన అనాధ శ్రమంలో చదువుతున్న అనాధ పిల్లలకు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు అందించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ మాడ వెంకట సుబ్బారావు తో పాటు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అల్లంకి లచ్చయ్య హాజరై మాట్లాడుతూ, సమాజ సేవలో వాసవి క్లబ్బులు ముందు ఉంటాయని ఆర్యవైశ్యుల తోపాటు సమాజంలోని పేదలకు ఎప్పటి కప్పుడు తమ వంతు సహాయ సహకారాలు అందించడం గొప్ప విశేషమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి గంప సురేందర్ రీజనల్ సెక్రటరీ గందె ప్రవీణ్ జోనల్ చైర్మన్ అయిత రమాదేవి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తంగళ్ళపల్లి రాజా భాస్కర్ జిల్లా బాధ్యులు వ్యాంసాని రమేష్ ఆకినపల్లి శ్రీనివాస్ తో పాటు జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి యాంసాని భాగ్యలక్ష్మి కోశాధికారి మాడిశెట్టి రేవతి తోపాటు వాసవి వనిత కుటుంబ సభ్యులు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## చిన్నారిపై అఘాయిత్యం, హత్య, బాధాకరం

### నిందితుడిని బహిరంగంగా ఉరి తీయాలి - ఇతర దేశాల్లో అమలు చేస్తున్న చట్టాలను మన దేశంలో అమలు చేయాలి

### నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర కమిటీ మెంబర్ చంద్రశేఖర్



**రామగిరి జూన్ 15 నినాదం న్యూస్ :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో ఆరేండ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి, హత్య చేసిన నిందితుని బహిరంగంగా ఉరితీయాలని. ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర కమిటీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్ అన్నారు. శనివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన చిన్నారులపై, మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం ఇలాంటి సంఘటనలు ప్రతిచోట జరుగుతూనే ఉన్నాయని అన్నారు. కామంతో కళ్ళు మూసుకొని వయసుతో సంబంధం లేకుండా అత్యాచారలకు పాల్పడడమే కాకుండా హతమార్చడం బాధాకరమని అన్నారు. పక్క దేశాల చట్టాలను మన దేశంలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. చిన్నారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, చిన్నారి కుటుంబానికి నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పక్షాన ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నాము అని. చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని ఒడేటి చంద్రశేఖర్ అన్నారు.

## వ్యవసాయ రంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

### విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలి



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్):** వ్యవసాయ రంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టి పరిష్కరించాలని, విత్తనాలు, ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలి సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. శనివారం ఒంటిమామిడి పల్లెలో సిపిఎం మండల కమిటీ సమావేశం బండి పర్వతాలు అధ్యక్షతన జరిగినది. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులకు అందుబాటులో విత్తనాలు ఎరువులు ఉంచాలని, విత్తనాలు, చెరువులను అధిక ధరలు అమ్మితే చట్టరీత్యా చర్యలు తీసుకొని రద్దు చేయాలని, ధరణిలో జరిగిన లోపాలను సవరించి అర్హులైన అందరికి పాస్‌పుస్తకాలు ఇవ్వాలని అన్నారు. సమగ్ర భూ సర్వే నిర్వహించి, గ్రామ సభలు జరిపి లోపాలను సవరించాలని, సూచించారు. 2011 కౌలు చట్టాన్ని అమలు చేయాలని, సాగుదారు లందరికి ప్రభుత్వం ప్రకటించిన రూ 12500 సబ్సిడి ఇవ్వాలని, పంటల బీమా పథకాన్ని రూపొందించి, ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి పంటల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాధాన్యత క్రమంలో సాగునీటి పథకాలను పూర్తి చేయాలని, సబ్సిడిపై మైక్రో ఇరిగేషన్ (డ్రిప్, స్ప్రింక్లర్)పథకాలు అమలు చేయాలని, ఐడిసి నిర్వహణలోని లిఫ్ట్ పథకాలను రిపేర్లు చేయాలని, కల్తీ విత్తనాలను సరఫరా చేస్తున్న నేరస్తులపై కఠిన శిక్షలు వేయాలని, కల్తీ విత్తనాల వలన ఏటా 4,5 లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతింటు న్నాయని,విత్తన చట్టాన్ని రూపొందిం చాలని, వ్యవసాయ శాఖ వార్షిక ప్రణాళికలు ప్రకటించాలని, ఈ వార్షిక ప్రణాళికలో ప్రాంతాల భూసారాన్నిబట్టి పంటల విధానాన్ని రూపొందించాలని, రైతు బరోసా పథకం ప్రకారం ఎకరాకు రూ 15,000 చొప్పున రైతుల ఖాతాలో జూన్ నెలలో జమ చేయాలని, రాష్ట్ర స్థాయి వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణాయక కమీషన్ ఏర్పాటు చేసి అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించాలని, రూ 2లక్షల లోపు రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని కోరారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు రుణాలు ఇవ్వాలని, అటవీహక్కుల చట్టం - 2006 ప్రకారం అర్హులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, అన్నారు. అయినవోలు మండలం ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న. ప్రభుత్వ కార్యాలయాలు అయినా ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓ క పోలీస్ స్టేషన్ కిరాయి భవనాలలో ఉంటున్నాయని, అయినవోలు పోలీస్ స్టేషన్ కు శంకుస్థాపనలు చేసి శిలాఫలకాలు వేసిన నిర్మాణం ప్రారంభించకపోవడం పాలకుల నిర్లక్ష్యమే అన్నారు. వెంటనే ప్రభుత్వ కార్యాలయాలు స్థలం కేటా యించి నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బండి పర్వతాలు, కుంకాల నారాయణరెడ్డి, దర్శనాల సంపత్, దీకొండ ఉప్పల య్య, మడిగే నాగరాజు, గబ్బెట రామ్ కుమార్, బొమ్మ కంటి యాకయ్య, లింకల నరసయ్య, ఏసి రెడ్డి రాజిరెడ్డి, పోచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు పెట్టుబడులు రావడం శుభ సూచికం

**మంథని జూన్ 15( నినాదం న్యూస్):** తెలంగాణ ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రోడ్ల భవనాల శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రోత్సాహంతో తెలంగాణకు విదేశాల నుండి పెట్టుబడులు రావడం శుభ సూచికమని కాంగ్రెస్ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటీకారి కిషన్ జి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని నియోజకవర్గంలో రాబోయే కాలంలో కోకోకోలా కంపెనీ రూ. 700 లా కోట్లతో పెట్టుబడులు పెట్టడానికి సంసిద్ధంగా ఉన్నారని, ఇది హర్షించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలన లక్ష్యంగా మంత్రి శ్రీధర్ బాబు పెట్టుబడులు తీసుకురావడం గొప్ప విషయమని ఆయన తెలిపారు. అభివృద్ధి చేసే మంత్రి శ్రీధర్ బాబుకు ప్రజల సంపూర్ణ సహకారం ఉండాలని ఆయన కోరారు.

## పర్యావరణ పరిరక్షణకై పాలిథిన్ కవర్లను పంపిణీ



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** బక్రీద్ పర్వదినం సందర్బంగా పర్యావరణ పరిరక్షణకై ముస్లిం సోదరులకు పాలిథిన్ కవర్లను పంపిణీ చేసిన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, మోతె శోభన్ రెడ్డి దంపతులు. రాబోయే బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, INTUC రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి తార్నాక డివిజన్‌లోని ముస్లిం సోదర సోదరిమనులకు పాలిథిన్ కవర్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకై జంతు వ్యర్థాలను పరిసరాల్లో పడేయకుండా పాలిథిన్ కవర్లలో పెట్టి రోజువారీగా చెత్త సేకరించే మున్సిపల్ సిబ్బంది కి అందజేయాలనీ, దీని ద్వారా ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుతుందని డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ రజినీకాంత్, శానిటేషన్ సిబ్బంది, స్థానిక ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



తార్నాక డివిజన్ అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ రజినీకాంత్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్బంగా శనివారం జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, INTUC రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డిని తార్నాకలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో నిర్వహించుకునే బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని తార్నాక డివిజన్ లోని ముస్లిం నివాసులకు పాలిథిన్ కవర్లను పంపిణీ చేయాలని తద్వారా జంతు వ్యర్థాలను అట్టి కవర్లలో వేసి చెత్త సేకరణకి వచ్చే మున్సిపల్ సిబ్బందికి అందజేసేలా సూచనలు చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పారిశుద్ధ సిబ్బంది, కార్మికులు తదితరులు ఉన్నారు.

హైదరాబాద్, (నినాదం న్యూస్) :

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు శుభాకాంక్షల వెల్లువ

- కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చే పార్టీ బిజెపి
- బిజెపి ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి



**జమ్మికుంట, జూన్ 15 (నినాదం న్యూస్):** కేంద్ర హెూంశాఖ సహయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని శనివారం ఢిల్లీలోని వారి హెూం శాఖ కార్యాలయంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఆధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ ఒక సామాన్య కార్యకర్తగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని బలోపేతం చేయడం కోసం బీజేపీ జాతీయ నాయకత్వం బండి సంజయ్ గారిని గతంలో రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిందని, అతని నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ గణనీయంగా పుంజుకుందని,రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు సైతం బిజెపి పార్టీని విస్తరించే విధంగా బండి సంజయ్ గారు పని చేశారని తిరుపతి రెడ్డి కితాబిచ్చారు. వారి యొక్క క్రమశిక్షణ పోరాట పటిమను గుర్తించిన బిజెపి జాతీయ నాయకత్వం అతనికి కేంద్ర మంత్రి పదవి ఇచ్చిందని సంతోషించారు. అతనికి ఇచ్చిన పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తూనే, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ఎదుగుదలకు బండి సంజయ్ గారు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపిలో పనిచేసే నిజమైన కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అనడానికి బండి సంజయ్ కుమార్ గారు ఒక ఉదాహరణ అని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడంలో బండి సంజయ్ గారి పాత్ర కీలకంగా ఉంటుందని తిరుపతిరెడ్డి తెలిపారు. ఈరోజు ఢిల్లీలోని కేంద్ర హెూంశాఖ కార్యంలో వారిని కలవడం చాలా సంతోషంగా ఉందని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జూన్ 15 (నినాదం న్యూస్)** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి ఘనంగా చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భట్టి విక్రమార్క మరింత ఉన్నత పదవులు పొందాలని వారికి ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జు పొన్నగంటి రవీందర్ కామిశెట్టి మల్లయ్య గుల్లి సతీష్ మండల ఎస్సీ సెల్ నాయకులు రాచపల్లి రమేష్ శ్రీనివాస్ ఊడుగుల మల్లయ్య తోట స్వప్న తిరుపతి శ్రీనివాసు దుగ్గల భాస్కర్ మొలుగూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కెమెరామెనుకు అండగా నిలిచిన మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి

- ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వడ్లూరి నరేశ్ కు ఆసుపత్రిలో చికిత్స - రూ. 1.76 లక్షల ఆసుపత్రి బిల్లు చెల్లించిన కొత్త జయపాల్ రెడ్డి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ రూ. 1 లక్ష సాయం - దుబాయ్ నుండి ఫోన్లో కుటుంబ సభ్యులకు జయపాల్ రెడ్డి పరామర్శ

**కరీంనగర్, జూన్ 15(నినాదం న్యూస్):** ఎవరికి ఏ ఆపద వచ్చినా తానున్నానని ఆపన్న హస్తం అందిస్తున్నారు మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి. తాజాగా మైత్రి ఛానల్ కెమెరామెన్ వడ్లూరి నరేశ్ కు ఆయన అండగా నిలిచారు. ఈనెల 1వ తేదీన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రెనె ఆసుపత్రిలో చికిత్స పొందిన నరేశకు, ఆసుపత్రి బిల్లు చెల్లించి తన ఉదారతను చాటారు కొత్త జయపాల్ రెడ్డి. ఆసుపత్రిలో చికిత్సకు అయిన బిల్లులో సింహ భాగాన్ని చెల్లించి. కుటుంబానికి తానున్నానని భరోసా కల్పించారు.ఈ నెల 1వ తేదీన విధులు ముగించుకుని కరీంనగర్ నుండి బైక్పై ఇంటికి వెళ్తున్న క్రమంలో తీగలగుట్టపల్లి వద్ద కెమెరా మెన్ నరేశ్ ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలయ్యారు. చికిత్స నిమిత్తం రెనె ఆసుపత్రిలో చేర్పించారు కుటుంబ సభ్యులు. విషయం తెలుసుకున్న మైత్రి యాజమాన్యం ఆసుపత్రిలో నరేశ్ను పరామర్శించి కుటుంబానికి ధైర్యాన్నిచ్చింది. తామున్నామని భరోసా కల్పించింది. నిరుపేద కుటుంబం కావడంతో ఆసుపత్రి బిల్లులు చెల్లించలేని పరిస్థితిలో ఉంది నరేశ్ కుటుంబం.. మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి తానున్నానని ముందుకొచ్చారు. ఆసుపత్రి బిల్లు చెల్లించేందుకు సిద్దపడ్డారు. రెనె ఆసుపత్రిలో నరేశ్ చికిత్సకు మొత్తం నాలుగు లక్షల రూపాయల బిల్లు అయింది. అంతకు ముందు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రూ. లక్ష సమకూర్చారు. మరోవైపు కాంగ్రెస్ నేత మేనేని రోహిత్ రావు రూ.20 వేలు, టీఎన్ జీవో నేతలు రూ.10 వేలు, కెమెరామెన్లు, ఫొటో గ్రాఫర్లు రూ.25 వేలు జమ చేసి ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు అందజేశారు. శనివారం నరేశ్ డిశ్చార్జ్ అవుతున్న సందర్భంలో మిగతా రూ. లక్షా 76 వేలా 932 మొత్తాన్ని మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి ఆసుపత్రిలో చెల్లించారు. మైత్రి ఛానల్ ఎండీ సుజన్ రావు ఆసుపత్రిలో ఉన్న నరేశ్ను పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం ఆసుపత్రి మెనేజ్మెంట్తో మాట్లాడి డబ్బులు చెల్లించి నరేశ్ను డిశ్చార్జ్ చేయించారు. దుబాయ్ లో ఉన్న కొత్త జయపాల్ రెడ్డి ఫోన్ ద్వారా నరేశ్ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. భవిష్యత్లోనూ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దీంతో కెమెరామెన్ నరేశ్, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ.. కొత్త జయపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద కుటుంబమైన తమను ఆపత్కాలంలో సహాయ సాకారాలు అందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు కుటుంబ సభ్యులు. మరోవైపు నరేశ్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసినందుకు కెమెరామెన్లు, ఫోటో గ్రాఫర్లు మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENOIR CIVIL JUDGEMEDCHAL-MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA**

SOP.No. OF 2024

**Between:**
Chittem Vijayamma& Another
…Petitioners

**AND**

Canara Bank &All Concerned
…Respondents

To,
All Concerned,
Please take notice that the above name, Plaintiffs had filed the above suit for Succession by Original Petition. Therefore, All Concerned /Defendant No. 2 are here by informed that the above suit is coming up for appearance/objections if any to be filed in the above suit. If any person/persons having any right /claim or interest wat so ever they may do so by appearing either in person or through an advocate on 09-07-2024 at 10.30 am before the above-mentioned court failing which the matter will be decided as per law.

**BANK DETAILS**

Bank balance in Canara Bank Account Bearing Num: 30202010035156 as on 26th September 2023 the total amount accumulated sum of Rs.75,532- (Rupees Seventy Five Thousand Five Hundred and Thirty two Only).

M/s. P. Shruti laya,
J. Susheel Kumar,
T. Nagaraju
Advocates& Associates
C/o: Susheel Advocates &Associates,
West Marredpally ,Secunderabad.

# సంపాదకీయం

## బెడిసి కొట్టిన కాంగ్రెస్ ముక్త భారత్!

కాంగ్రెస్ ముక్త భారత్ అంటూ మోడీ చేసిన ప్రకటన..బూమరాంగ్ అయ్యింది. తొలుత ఈ నినాదంతో కొందరు ఆనందించారు. నిజమే ...వారసత్వ రాజకీయం ఎందుకులే అని ప్రజలు అనుకున్నారు. కానీ మోడీ పిలుపునకు అనుగుణంగా పాలన చేయలేకపోయారు.ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ..ముందుకు సాగివుంటే కాంగ్రెస్ ముక్త భారత పరిపూర్తిచేసివుండేది. కానీ మోడీ కేవలం కాంగ్రెస్‌ను బూచిగా చూపి, సమస్యల పరిష్కారం లో పూర్తిగా విఫలం అయ్యారు. అంతేగాకుండా గతంకన్నా దుర్భరంగా జనం బతుకులు మార్చారు. గతరెండు పర్యాయాలు గెలిచేసరికి ఇక తనకు తిరుగులేదని భావించారు. ఆర్ఎస్ఎస్‌ను కూడా దూరం పెట్టారు. పార్టీలో సీనియర్లను మూలన తొక్కిపెట్టారు. రాహుల్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. కేసులు పెట్టించి నానా ఇక్కట్లకు గురి చేశారు. విపక్ష సీఎంలను అరెస్ట్ చేయించారు. విపక్ష పార్టీల నేతలనే టార్గెట్ చేసి ఇడి, ఐటి కేసులతో వేధించారు. చెరిసి మొన్నటి ఎన్నికల్లో మోడీ ఓ రకంగా చెప్పాలంటే ఓటమి పాలయ్యారు. ఇప్పుడు బలపరుస్తున్న ఎన్డీఏ నేతలు ఫ్లేట్ ఫిరాయిస్తే కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. వారణాసిలో మా చెల్లి ప్రియాంకను నిలిపివుంటే..మోడీ ఓడిపోయేవారని రాహుల్ చేసిన వ్యాఖ్యలు అక్షరాల నిజం. అక్కడ ప్రియాంక నిలిచివుంటే పరిస్థితి మరోలా ఉండేది. రాహుల్ ఎక్కడా విజయం సాధించలేరని సాక్షాత్తు మోడీయే ప్రచారం చేసినప్పటికీ రాహుల్ గాంధీయే ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా ఇప్పుడు మోడీకి దీటుగా నిలబడ్డారు. గత పదేళ్ల కాలంలో ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో విపక్షాల గొంతు వినిపించకుండా, చర్చకు అవకాశం ఇవ్వకుండా కర్రపెత్తనంతో వ్యవహరించి బుల్ డోజ్ లా దూసుకుపోయింది. ఈ నేపథ్యంలో గత లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టి ఏకపక్షంగా పాస్ చేయించుకున్నారు. ఎన్డీఏ మందబలంతో ఆమోదం పొందగలిగాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు భయంతో మద్దతు ఇచ్చాయి. ఇదంతా విపక్షాల గొంతు వినిపించకుండా చేసినదే నన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అలాంటి దూకుడు పని చేయదని మోడీ గుర్తించాలి. తన వైఖరి కాంగ్రెస్‌కు ఊపిరి పోసాయని గుర్తించాలి. అవతలి పక్షం ఇప్పుడు బలంగా ఉంది. ఎన్డీఏ పక్షాల ఎంపి లంతా తలచుకుంటే మోడీ ఖేల్ ఖతమని గుర్తించాలి. పార్లమెంట్ అంటేనే ప్రజల సమస్యలపై చర్చించడం అన్న విధానానికి తూట్లు పొడిచారు. వాజ్ పేయ్, అద్వానీల హయాంలో పార్లమెంటులో ప్రజాస్వామ్య బద్ధంగా చర్చలు సాగేవి. బిల్లులపై చర్చించేవారు. ఎందుకు బిల్లుల అవసరముందో చెప్పే వారు. కానీ మోడీ పదేళ్ల ప ఆలనలో ఒక్క బిల్లుపైనా చర్చించలేదు. వచ్చేనెల పార్లమెంట్ సమావేశాల్లో ఇక మోడీ ద్వయం హుందాగా వ్యవహరించి, విపక్షాలకు చర్చ చేసే అవకాశం ఇవ్వాలి. తమ పాతపద్ధతులను, వాసనలు వదులుకుని పార్లమెంట్‌కు రావాల్సి ఉంటుంది. సభలో ఏకాభిప్రాయంతో ఆచితూచి ముందుకెళ్లక తప్పదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముందు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల సమస్యలు, రైతుల సమస్యలు సవాలుగా ఉంటున్నాయి. వీటిని పరిష్కరించవలసి ఉంటుంది. పంజాబ్ , హర్యానా, రాజస్థాన్, పశ్చిమ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలను పీడిస్తున్న వ్యవసాయ సంక్షోభం కేంద్రం పరిష్కరించడం తక్షణ కర్తవ్యం. వ్యవసాయ రంగంలో అనుభవం సంపాదించిన శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధిశాఖల మంత్రిగా కేంద్రం నియమించి మంచి పని చేశారు చౌహాన్ మధ్యప్రదేశ్‌లో వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించగలిగారు. కేంద్రం కీలకమైన శాఖలను తన పాత మంత్రులకే అప్పగించి సంకీర్ణంలో భాగస్వాములైన మిత్ర పక్షాలకు మొక్కుబడి శాఖలిచ్చి బుజ్జగించింది. మిత్ర పక్షాలు కూడా దీనికి కట్టుబడక తప్పడం లేదు. ప్రాధాన్యమైన శాఖల కోసం మిత్రపక్షాలు డిమాండ్ చేసే అర్హత ఉన్నప్పటికీ, తమ మీద ఉన్న ఒత్తిళ్ల కారణంగా ఈ పార్టీలన్నీ కేంద్రసాయం కోసం ఆధారపడక తప్పడం లేదు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఆంధ్రను ఆర్థిక అవసరాలు తీవ్రంగా ఉన్న దశలో స్వీకరిస్తున్నారు. రాజధాని నిర్మాణానికి, పథకాల అమలుకు కేంద్రం ఆర్థిక చేయూత తప్పనిసరి ఇక బీహార్ సిఎం నితీశ్ కుమార్ పరిస్థితి కూడా ఇంతే. బీహార్ రాష్ట్రం కూడా అనేక పథకాలకు ఆర్థిక సాయం కోసం కేంద్రం వైపు చూస్తోంది. మోడీ కూడా ఈ అవకాశాలను కాదనలేరు. కొత్త ప్రభుత్వం మనుగడ సాగించడానికి ఎప్పటి కప్పుడు ఏకాభిప్రాయ సాధనే అత్యవసరమవుతుంది. నోట్ల రద్దు, వ్యవసాయ బిల్లుల అమలు కోసం అప్పుడు పార్లమెంట్‌లో అంతగా చర్చ సాగలేదు. యూనిఫారం సివిల్ కోడ్, లేదా వన్ నేషన్, వన్ ఎలక్షన్ వంటి వివాదాస్పద అంశాలు సులభంగా చర్చకు రాలేదు. ఇప్పుడు విపక్షాల బలం గట్టిగానే ఉంది. ప్రధాని మోడీ పార్లమెంట్‌లో ఏ బిల్లుపైనా ఆమోదం సాధించాలంటే చర్చించి ఏకాభిప్రాయం సాధించడం కానీ లేదా స్థాయీ సంఘానికి పరిశీలనకు పంపించడం కానీ చేయక తప్పదు. అలాగే ఎన్డీఏ పక్షాలను కాదని అడుగు వేసే పరిస్థితి లేదు. అందువల్ల ఆచితూచి అడుగేయాలి. అలాగే ఇప్పుడంతా రాజీ రాజకీయాలు నడుస్తు న్నాయి. నేతలు తమ రాజకీయ వ్యూహాలకు పదను పెడుతున్నారు. ఒకప్పుడు ప్రతిపక్ష రాజకీయాలలో కీలక పాత్ర పోషించడంతో పాటు, ఎన్డీఏలో కూడా కీలక భాగస్వామిగా ఉండి, వాజపేయి ఏడేళ్లపాటు ప్రధానిగా ఉన్న సమయంలో ఎన్డీఏ కన్వీనర్‌గా ఉన్న చంద్రబాబు నాయుడు ఇప్పుడు రాజకీయంగా బలపడ్డార నే చెప్పాలి. జాతీయ స్థాయిలో బిజెపి చతికిలపడడంతో చంద్రబాబుకు కలసి పనిచేసే అవకాశం దక్కడం గమనార్హం. దీంతో మోదీ మళ్లీ ప్రధాని కావడంతో ఆయన ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్నారు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు జాతీయ రాజకీయాల్లో మళ్లీ అడుగు పెట్టారనే చెప్పాలి. నితీశ్ కుమార్, చంద్రబాబు, చిరాగ్ పాశ్వాన్, అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండేలు బలంగా ఉన్నారు. ఈ కారణంగా మోడీ దేశహితం కోసం, ప్రజాసంక్షేమం కోరి నిర్ణయాలు తీసుకోవాలి. ఉమ్మడి నిర్ణయాలే అసవరం అవుతాయి. కలసి సాగాల్సిన సమయంలో పార్లమెంటులో ప్రజాస్వామ్యయుతంగా ఉండాల్సిందే. స్థానిక పరిస్థితులను బట్టి కాంగ్రెస్, బీజేపీతో సర్దుబాటు చేసుకోవడం ప్రాంతీయ పార్టీలకు కొత్త కాదు. అయితే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడ్డ టిడిపిని కాంగ్రెస్‌తో జతకట్టేందుకు గతంలో చంద్రబాబు వెనకాడ లేదు. అయితే ఇక్కడ బిజెపి కూడా తన రాజకీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాజకీయాలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడున్న పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండా ముందుకు కదలని పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. ప్రాంతీయ పార్టీలు రాష్ట్రాల అవసరాల కోసం ఎవరితోనైనా జతకడతారు. అందువల్ల మోడీ జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది.

# కెసిఆర్ రాజకీయంగా దెబ్బతిన్నట్లే

### కాలు ముందుకు పెట్టలేని దుస్థితి

హైదరాబాద్ :

కేసీఆర్ నైతికంగా బలహీనపడిపోయారు. కూతరు కవిత లిక్కర్ స్కామ్, ధరణి వ్యవహారం, ఫోన్‌ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ ఒపపందాల విచారణ వంటివి ఇప్పుడు మెడకు చుట్టుకుంటున్నాయి. రాష్ట్రంలో ఆయన బలమైన నాయకుడే అయినా, ఆ బలం జాతీయ స్థాయిలో నాయకుడిగా ఎదగడానికి ఉపయోగ పడలేదు. నితీశ్ కుమార్, అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ లాంటి వారు ఉత్తరాదికి చెందిన వారు కావడంతో వారికి వచ్చిన గుర్తింపు కెసిఆర్‌కు రావడం లేదు. కెసిఆర్ స్వయంకృతం కూడా ఇందుకు కారణం. అవినీతి వ్యవహారాలను నడిపిన కారణంగా ఓటమి చెందడంతో ఇప్పుడు ఆయనపై ఉన్న భ్రమలు తొలగిపోయాయి. కేసులు చుట్టుముడుతున్నాయి. ఇవన్నీ తూచ్ అని తీసి పారేయడానికి లేదు. నైతిక పతనమే ఇందుకు కారణం. తెలంగాణలో తానేం చేసినా చెల్లుబాట వుతుందని నమ్మడం వల్లనే ఆయన ఎప్పటికప్పుడు నాలుక మడతేసారు. ప్రాంతీయ పార్టీల నాయకులు ఒకప్పుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం పాకులాడేవారు. ఇప్పుడు స్వప్రయోజనాల కోసం దేబిరించే పరిస్థితికి చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముందు మోకరిల్లితే చాలు స్వరాష్ట్రాలలో ఎన్ని తప్పులైనా చేయవచ్చు, ఎంత నిరంకుశంగానైనా పాలించవచ్చు అన్న ధోరణి ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రబలుతోంది. కేసీఆర్ ఇందుకు మినహాయింపు అని నిన్నటివరకు అమాయకంగా నమ్మినవాళ్లు ఇప్పుడు ఆశ్చర్యపోతున్నారు. ఉద్యమ పార్టీలు నైతికంగా పతనం కావడం కొత్త కాదు. బిహార్ నుంచి రa◌ార్ఖండ్ రాష్ట్రం విడివడటానికి కారణమైన రa◌ార్ఖండ్ ముక్తి మోర్చా గురించి తెలిసిందే. ఇప్పుడు బీఆర్ఎస్ వంతు వచ్చింది. ఇక మీదట జాతీయ రాజకీయాలలో అది చేద్దాం, ఇది చేద్దాం అని కేసీఆర్ అన్నప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవచ్చు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఒడిశా, కర్ణాటక, మహారాష్ట్ర, ఢల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ప్రతిపక్షాల ఐక్యత అని పర్యటించిన కేసీఆర్, ఇకపై కాలు



బయట పెట్టకపోవచ్చు. ఎవరెవరినో రప్పించుకుని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు ప్రకటనలు చేసినా అదంతా ఉత్తిదే అని ఎన్నికల్లో ప్రజలు తీర్పును ఇచ్చారు. మొత్తంమీద కేసీఆర్ రాజకీయాల్లో రాటుదేలడం కాదుకదా, తట్టుడు రాయికే పడిపోయాడు.

# స్పీకర్ పదవిపై అంతా గుంభనం

### పార్లమెంట్ సమావేశాల ముందే స్పష్టత

### విపక్షాలకు ఇచ్చేందకు సిద్ధంగా లేని బిజెపి

న్యూఢిల్లీ, నినాదం :



దేశ ప్రధానిగా మూడవసారి నరేంద్ర మోదీ మొత్తం 72 మంది మంత్రులతో కలసి ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. త్వరలోనే పార్లమెంట్ సమావేశాలు జరగనున్న వేళ లోక్‌సభ స్పీకర్ ఎవరన్న చర్చ వస్తోంది. మంత్రివర్గ కూర్పు సమయంలో బిజెపి మహిళా ఎంపి పురందేశ్వరి పేరు చర్చకు వచ్చింది. కానీ ఎలాంటి చర్చా జరగడం లేదు. ఇప్పుడు రాజకీయ వర్గాల్లో సర్వత్రా వినిపిస్తున్న ఆసక్తికరమైన ప్రశ్న లోక్‌సభ స్పీకర్ ఎవరన్నదే. మోదీ ప్రభుత్వ ఏర్పాటులో కింగ్ మేకర్‌లుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు,జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ఇద్దరూ లోక్‌సభ స్పీకర్ పదవిని ఆశిస్తున్నారంటూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అయితే అత్యంత కీలకమైన ఈ పదవిని ఇతరులకు ఇచ్చేందుకు బీజేపీ ముందుకు రాకపోవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో ఎన్‌డిఎ హయాంలో వాజ్‌పేయ్ ప్రధానిగా ఉన్న సమయంలో జిఎంసి బాలయోగి స్పీకర్‌గా ఉన్నారు. అయితే అప్పటికీ ఇప్పటికీ రాజకీయాలు మారాయి. ఇప్పుడు ఇతర పార్టీలకు స్పకీర్ పదవి ఇస్తే బిజెపి పట్టు కోల్పోతుందన్న వాదన ఉంది. భారత రాజ్యాంగం ప్రకారం లోక్‌సభ తొలి సమావేశానికి ముందు స్పీకర్ పదవి ఖాళీగా ఉంటుంది. అయితే భారత రాష్ట్రపతి ప్రొటెం స్పీకర్‌ను నియమిస్తారు. కొత్త ఎంపీల చేత ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయిస్తారు. అనంతరం సభలో సాధారణ మెజారిటీతో లోక్‌సభ స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంటుంది. స్పీకర్ ఎన్నికకు ప్రత్యేక నిబంధనలు ఏవీ లేకపోయినా.. రాజ్యాంగం, పార్లమెంటరీ రూల్స్‌ను దృష్టిలో ఉంచుకొని స్పీకర్ ఎన్నికను నిర్వహించాలి. గత రెండు లోక్‌సభల్లో బీజేపీకి స్పష్టమైన అధికారం ఉండడంతో తొలిసారి సుమిత్రా మహాజన్, ఈతరవాత ఓం బిర్లా సాధారణ మెజారిటీతో ఎన్నికయ్యారు. ఇప్పుడు ప్రభుత్వంలో కీలకంగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ ఇద్దరూ రాజకీయ అనుభవజ్ఞులు. సంకీర్ణ సర్కారు నిర్వహణలో దిట్టలు. రాజకీయ సంక్షోభాల సమయంలో స్పీకర్ పదవి ఎంతటి కీలకమైనదో బాగా అవగాహన ఉన్న నేతలు. సంకీర్ణ ప్రభుత్వాల్లో స్పీకర్ పదవి కీలకమైనదిగా రాజకీయ విశ్లేషకులు చెబుతుంటాయి. ఈ విషయాన్ని గ్రహించే ఇద్దరూ లోక్‌సభ పదవిని కోరుతున్నారు. స్పీకర్ విలువపై బాగా అవగాహన కల్పించేలా గత రెండేళ్లుగా పలు రాష్ట్రాల్లో పాలక పక్షంలో తిరుగుబాట్లు వచ్చిన విషయం తెలిసిందే. అంతర్గత తిరుగుబాట్లు పార్టీల్లో చీలికలకు దారితీసిన పరిస్థితులు.. ప్రభుత్వాలు కుప్పకూలిన విషయాలు విదితమే. ఇటువంటి సందర్భాలలో స్పీకర్ పదవి చాలా కీలకంగా మారుతుంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం చట్టం కింద సభ్యులపై అనర్హత వేటు వేసే శక్తిమంతమైన హక్కు సభాపతికి ఉంటుంది. ఈ మేరకు స్పీకర్‌కు సంపూర్ణ అధికారం ఉంటుంది. మరోవైపు తన పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు బీజేపీ ప్రయత్నిచ్చిందంటూ గతంలో నితీశ్ కుమార్ ఒకసారి ఆరోపించారు. అటువంటి పరిస్థితుల్లో స్పీకర్ పదవి చక్కటి అస్త్రమని భావిస్తుంటారు. ఈ కారణంగానే కింగ్‌మేకర్‌లుగా టీడీపీ, జేడీయూ పార్టీలు అత్యంత వ్యూహాత్మకంగా లోక్‌సభాపతి స్థానాన్ని ఆశిస్తుండ వచ్చునని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. పార్లమెంటరీ వ్యవస్థలో లోక్‌సభ స్పీకర్ పదవి చాలా కీలకమైనది. సభను నడిపే వ్యక్తిగా స్పీకర్ పార్టీలకతీతంగా పారదర్శకంగా వ్యవహరించాలి. ఒక నిర్దిష్ట పార్టీకి చెందిన వ్యక్తే అయినప్పటికీ స్పీకర్‌గా ఎన్నికైన తర్వాత మాత్రం అన్ని పార్టీలను సమానంగా చూడాలి. సభలో అందరికీ సమాన అవకాశాలు ఇవ్వాలి. నాలుగో లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన తర్వాత కాంగ్రెస్ దిగ్గజం నీలం సంజీవ రెడ్డి పారదర్శకంగా నడుచుకునేందుకుగానూ ఏకంగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఎవరూ ఈ విధంగా తమ పార్టీలకు రాజీనామా చేయలేదు. అయితే పీఏ సంగ్మా, సోమనాథ్ ఛటర్జీ, మీరా కుమార్ వంటి ఇతర మాజీ స్పీకర్లు అధికారికంగా పార్టీకి రాజీనామా చేయకపోయినప్పటికీ తాము సభకు సంబంధించినవారమని, పార్టీకి చెందిన వ్యక్తులం కాదని తెగేసి చెప్పారు. కాగా 2008లో లోక్‌సభ స్పీకర్ విషయంలో ఆసక్తికరమైన పరిణామాం జరిగింది. యూపీఏ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం సందర్భంగా పార్టీ సూచనలను పట్టించుకోలేదనే కారణంగా నాటి స్పీకర్ సోమనాథ్ ఛటర్జీని సీపీఎం పార్టీ నుంచి బహిష్కరించింది. ఈ క్రమంలో స్పీకర్ పదవి అవకాశం వచ్చినప్పుడు బలంగా ఉంటుంది. అందుకే సంకీర్ణ సమయాల్లో ఇది చాలా ముఖ్యం. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్తగా ఎన్నికైన లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక కోసం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమవుతుంది. ఈ ప్రత్యేక సమావేశాలు జూన్ 24న ప్రారంభమై జులై 3న ముగుస్తున్నాయి. తొలి రెండు రోజులు కొత్త ఎంపీల ప్రమాణ స్వీకారంతోనే సరిపోతుంది. మొత్తం 543 మంది సభ్యులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. సభలో సీనియర్ సభ్యుడిని రాష్ట్రపతి ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తారు. 18వ లోక్‌సభకు ఎన్నికైన సభ్యుల్లో మధ్యప్రదేశ్‌లోని తికంగఢ్ స్థానం నుంచి బీజేపీ తరఫున గెలుపొందిన వీరేంద్ర కుమార్, కేరళకు చెందిన కాంగ్రెస్ ఎంపీ కొడిక్కున్నిల్ సునీల్ సీనియర్ సభ్యులుగా ఉన్నారు. ఇద్దరూ 8 పర్యాయాలు లోక్‌సభకు గెలుపొందారు. అయితే వీరిలో వీరేంద్ర కుమార్‌ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకున్నందున కాంగ్రెస్ సభ్యుణ్ణి ప్రొటెం స్పీకర్‌గా తీసుకుంటారా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. జూన్ 26న లోక్‌సభ స్పీకర్ ఎన్నికల జరగనుంది. ఈ పదవి కోసం రేసులో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. ఆంధ ప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి పేరు రేసులో వినిపిస్తోంది. కేంద్ర మంత్రివర్గంలో ఆమెకు చోటు కల్పించలేదు కాబట్టి 'నారీశక్తి' నినాదంలో భాగంగా ఆమెకు స్పీకర్ పదవి కట్టబెట్టే అవకాశం ఉందన్న విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే అనూహ్య నిర్ణయాలు తీసుకునే మోదీ‑షా ద్వయం ఈసారి స్పీకర్‌గా ఎవరికి అవకాశం కల్పిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# స్పందనకు సరికొత్త రూపం

### ప్రజా ఫిర్యాదలు పరిష్కార వేదికగా మార్పు- ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పాటైన తెదేపా ప్రభుత్వం వ్యవస్థల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా గతంలో స్పందన పేరిట చేపట్టిన వ్యవస్థలో పూర్తిస్థాయి మార్పులు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. 'స్పందన' పేరును తొలగించి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థగా కొనసాగించాలని ఉత్తర్వులను జారీ చేసింది. ఇక నుంచి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రస్సల్ సిస్టమ్ పేరుతో ఫిర్యాదుల స్వీకరణ చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చింది. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేసింది. ప్రజలకు మరింత అందుబాటులో ఉండేలా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. కలెక్టరేట్లలో ప్రతి సోమవారం కలెక్టర్లు, అధికారులు ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ తక్షణమే అమలుకు సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# భారీగా కలెక్టర్ల బదిలీలు

హైదరాబాద్:

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ జరిగింది. 20 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొద్దిరోజులకు తాత్కాలిక బదిలీలు జరిపింది. గత ప్రభుత్వ హయాంలో పలు స్థానాల్లో ఉన్నవారిని మార్చింది. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో బదిలీలు నిలిచిపోయాయి. ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పాలనాపరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్దఎత్తున మార్పులు చేసింది. వివిధ జిల్లాల కలెక్టర్లను బదిలే చేస్తూ కొత్తవారిని నియమిస్తూ ఆదేశాలు ఇచ్చింది. బదిలీ అయిన కలెక్టర్ల వివరాలు ఇలావున్నాయి. ఖమ్మం: ముజామిల్ ఖాన్, నాగర్‌కర్నూల్: సంతోష్, భూపాలపల్లి: రాహుల్‌శర్మ, కరీంనగర్: అనురాగ్ జయంతి, పెద్దపల్లి: కోయ శ్రీహర్ష, జగిత్యాల: సత్య ప్రసాద్, మంచిర్యాల: కుమార్ దీపక్, మహబూబ్‌నగర్: విజయేంద్ర, హనుమకొండ: ప్రావీణ్య, నారాయణపేట్: సిక్తా పట్నాయక్, సిరిసిల్ల: సందీప్‌కుమార్ రa◌ా, భద్రాద్రి కొత్తగూడెం: జితేష్ వి పాటిల్, వికారాబాద్: ప్రతీక్ జైన్, కామారెడ్డి: ఆశిష్ సంగ్వాన్, నల్గొండ: నారాయణరెడ్డి, వనపర్తి: ఆదర్శ్ సురభి, సూర్యాపేట కలెక్టర్: తేజస్ నందలాల్ పవార్, వరంగల్: సత్య శారదాదేవి, ములుగు: దివాకరా, నిర్మల్: అభిలాష అభినవ్ ఉన్నారు. ఈ బదిలీల్లో పలువురు కలెక్టర్లను మార్చారు. సుమారుగా 20 జిల్లాలకు కలెక్టర్లను బదిలీ చేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా, ట్రాన్స్‌కో జేఎండీ సందీప్ కుమార్ రa◌ాను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా, అనురాగ్ జయంతిని కరీంనగర్ జిల్లా కలెక్టర్గా, నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను కామారెడ్డిజిల్లా కలెక్టర్‌గా, జితేష్ వి పాటిల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా, రాహుల్ శర్మను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా, పీ ప్రావీణ్యను వరంగల్ జిల్లా కలెక్టర్ నుంచి హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా, సత్యప్రసాద్‌ను ఖమ్మం అదనపు కలెక్టర్ నుంచి జగిత్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. కోయ శ్రీహర్షను పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా, విజయేంద్ర బోయిని మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా, కుమార్ దీపక్‌ను మంచిర్యాల కలెక్టర్‌గా, ప్రతీక్ జైన్‌ను వికారాబాద్ కలెక్టర్‌గా, నారాయణరెడ్డి వికారాబాద్ కలెక్టర్‌గా, ఆదర్శ సురభిని వనపర్తి జిల్లా కలెక్టర్‌గా, తేజస్ నంద్‌లాల్‌ను సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా, సత్య శారదాదేవిని వరంగల్ జిల్లా కలెక్టర్‌గా, దివాకర్‌ను ములుగు జిల్లా కలెక్టర్‌గా, అభిలాష అభినవ్‌ను నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

# కాలాన్ని వశం చేసుకోవడం దుర్లభం!

(ఆధ్యాత్మిక చింతన )

కాలం భగవంతుని స్వరూపం. ఈ సష్టిలో అత్యంత బలమైనది కాలమే. కాలానికి సమస్త జీవరాశీ వశపడవలసిందే. కాలానికి లొంగకుండా బతకగలిగినది ఈ సృష్టిలో ఏదీ లేదు. అందుకే శ్రీ మద్ రామాయణంలో కాలం గురించి చెబుతూ...' కాలోహి దురతి క్రమః' అంటారు మహర్షి. అంటే ..కాలాన్ని దాటడం, తనకు వశం చేసుకోవడం, దాన్ని కదలకుండా చేయగలగడం...లోకంలోఎవరికీ సాధ్య పడదు?అని. సాధారణ సిద్ధాంతంలో అందరూ కాలానికి వశపడవలసిందే.కాలంలో పుడతారు, కాలంలో పెరుగుతారు, కాలంలోనే శరీరాన్ని విడిచి పెడతారు. అందరూ కాలానికి వశపడి ఉంటారు. కానీ ఎవడు భగవంతుడిచ్చిన జీవితం అనబడే ఈ శరీరంతో ఉండగలిగిన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటాడో వాడు తన శరీరాన్ని విడిచి పెట్టేసిన తరువాత కూడా కీర్తి శరీరుడిగా నిలబడిపోతాడు. ఆయనకి కీర్తే శరీరం అవుతుంది. ఆయన కాలంతో సంబంధం లేకుండా యుగాలు దాటిపోయినా కూడా కొన్ని కోట్ల మందికి ప్రేరణగా అలా నిలబడిపోతాడు. అందుకే మనుష్యుని జీవితంలో అన్నిటికన్నా అత్యంత ప్రధానమైనదిగా చెప్పబడేది ? కాలం విలువను గుర్తించడం. ఆ కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం. ఎవడు కాలం విలువని గుర్తించలేడో ఎవడు కాలాన్ని సద్వినియోగం చేసుకోలేదో వాడు కాలగర్భంలో కలిసిపోతాడు. ఆ జీవితం ఏ విధంగా కూడా ఉపయోగకరం కాదు. తనను తాను ఉద్ధరించుకోవడానికిగానీ, మరొకరిని ఉద్ధరించడానికిగానీ పనికిరాడు.



## మాకు వేతనాలు ఇచ్చేది ఎప్పుడు...
# ఎన్ని రోజులు పస్తులు ఉండాలి
### సిఐటియు మండల కార్యదర్శి ఎన్ సబిత డిమాండ్



**కొల్చారం జూన్ 15 (నినాదం న్యూస్):** కొల్చారం మండలం గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు గత ఏడు నెలలుగా అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు తక్షణమే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి.నర్సమ్మ డిమాండ్ చేశారు. కొల్చరం మండల జూనియర్ అసిస్టెంట్ రాకేష్ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు ప్రజలకు ప్రత్యేక సేవలు అందిస్తున్నారని అతి తక్కువ వేతనంతో ఆరుగాలం శ్రమిస్తున్నారని తక్కువ జీతం కూడా ఏడు నెలలుగా రాకపోవడంతో కార్మికుల కుటుంబాల పోషణకు ఇబ్బంది పడుతున్నారు డ్వాక్రా గ్రూపులలో అప్పులు కట్టాలి ఏడు నెలల నుంచి డ్యూటీ చేసుకుంటూ ఏమి తినాలి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు చెల్లించాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తాం మూడు రోజుల నుండి పంచాయతీ కార్మికులు గ్రామపంచాయతీ ముందు కూర్చొని ఆందోళన చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మల్లేశం,శేఖర్,యాదయ్య, భిక్ష పతి, రాములు, ప్రభు, సురేషు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవానికి రావాలని కె.యం ప్రతాప్ ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, జూన్ 15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్ లో, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవార్ల దేవస్థాన తృతీయ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ కు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పొగర్త శరభయ్య, దండు అచ్చిబాబు, కమిటీ సభ్యులు లక్ష్మణ్, మల్లేష్, శివ గౌడ్,అరుణ్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జిగా చేవెళ్ల మల్లికార్జున్ మాదిగ నియామకం



**చేవెళ్ల జూన్ 15 (నినాదం న్యూస్):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీల నిర్మాణానికై, నూతన కమిటీలను రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోల్ల నరసింహ ఎన్నుకున్నారు.. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల ఊరేళ్ళ గ్రామానికి చెందిన మల్లికార్జున్ మాదిగ ను షాబాద్ మండల ఇంఛార్జి గ నియామక పత్రం అందజేశారు.,అనంతరం మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను ఇంచార్గ్ గా ఎన్నుకున్నందుకు మంద కృష్ణ మాదిగ గారి కి రుణపడి ఉంటానని సంఘానికి వ్యతిరేకంగా ఎలాంటి తప్పులు చేయకుండా ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కమిటీల నిర్మానానికి కృషి చేస్తానని చెప్పారు.లి

## బాక్స్ నాలా పనులు నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయాలి
### కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జూన్ 15 (నినాదం న్యూస్) :** బాక్స్ నాలా నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబా టులోకి తీసుకురావాలని బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధికారులు గుత్తేదారుకు సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ బాలాజీ లేఔట్ వోక్షిత్‌లో నూతనంగా చేపట్టిన బాక్స్ నాలా పనులను శనివారం ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మురలీకృష్ణ, శ్రీకాంత్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కారు- ఆటో ఢీ నలుగురికి గాయాలు





**కోడంగల్ :** కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం లో కార-ఆటో ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. ఎస్సై రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం తాండూరు నుండి కోడంగల్ కు ప్రయాణిస్తున్న ఆటో (టియస్ 34టి8252) కు ఎదురుగా వస్తున్న కారు(ఎపి28టిసి6210) ఢీకొన్నాయి. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు తీవ్రగాయలపాలయ్యారు.ఈ ప్రమాదం లో మరియు కారు రెండు వాహనాలు కూడా పాక్షికంగా దెబ్బతిన్నాయి. గాయాలపాలైన ఈడిగి మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఇచ్చిన హామీలను పెన్షన్‌ను వెంటనే అమలు చేయకపోతే
# ప్రభుత్వంపై తిరుగుబాటు
### వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకుల డిమాండ్



**మల్కాజిగిరి, జూన్ 15(నినాదం న్యూస్):** నేరేడ్ మెట్‌లోని అంబేద్కర్ భవన్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్.వినయ్ ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ ను రూ. 6 వేల రూపాయలను తక్షణమే అమలు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కో.ఛైర్మెన్ ఎల్.గోపాల్ రావు, రాష్ట్ర అధ్యక్షులు కల.జంగయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎరుపాలి.మంగమ్మ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎం ఎస్ పి ఇంఛార్జి కేశాపాగ. రాంచందర్ మాదిగ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వికలాంగుల పెన్షన్ రూ.6 వేలను వృధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్ రూ.4వేలు చేస్తామని చెప్పి ఆరు నెలలు గడుస్తున్నా పెంచిన పెన్షన్ అమలు చేయకపోవడం దారుణమన్నారు. తక్షణమే పెన్షన్ అమలు చేయకపోతే ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తామన్నారు. మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం కల్పించిన విధంగా వికలాంగులకు కూడా రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ కళ మండలి అధ్యక్షులు బచ్చులికూర.స్వామి మాదిగ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికర ప్రతినిధి చందర్ మాదిగ, వి.ఎచ్ పి.ఎస్ నాయకులు బి లక్ష్మి, షేక్ షబానా, అర్. మల్లేష్, అర్.రమేష్ కుమార్, జి.హజరత్ రెడ్డి, అబ్దుల్ జబ్బార్, టి.నాగలింగం, అర్.రేవతి, వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, జూన్ 15(నినాదం న్యూస్):** మౌలాలి డివిజన్ లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు లా సెట్ లో 9వ ర్యాంక్ సాధించిన అహమతుల్ల వహీద్, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిఈసి 492/500 స్టేట్ ర్యాంక్ సాధించిన శ్రావ్య లను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, మాధవి, మధు మతి, విజయ్ కుమార్, సంతోష్ కుమార్, ఉమ్మే ఐమన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు అమినుద్దీన్, సత్య నారాయణ, భాగ్య నంద్, ఇబ్రహీం, వంశీ ముదిరాజ్, మారుతి ప్రసాద్ , సంతోష్, మహేష్, జోగు శ్రీను, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



# తురకచెరువు హద్దులు పరిశీలించిన అధికారులు
### ఆక్రమణ జరగకుండా కంచ వేసిన ఇరిగేషన్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు



**కుత్బుల్లాపూర్, జూన్ 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ గ్రామం భండారిలేఔట్ కాలనీకి పక్కన ఉన్న తుర్కచెరువు నిజాంతలాబ్ ప్రాంతాన్ని ఇరిగేషన్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. అనంతరం చెరువు ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకు హద్దులు నిర్ణయించి కంచవేశారు. తురక చెరువు ఆక్రమణకు గురవ్వకుండా చెరువు అశుభ్రతవల్ల కాలనీ ప్రజలకు దోమల బెడద ఉండకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. శనివారం ఇరిగేషన్ శాఖ ఏ ఈ శర , టౌన్ ప్లానింగ్ అధికారి ప్రశాంతి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కవిత, పోలీస్ అధికారి ఎస్ ఐ సత్యనారాయణ స్థానిక ప్రజలతో కలిసి చెరువు హద్దులు మార్కింగ్ చేసి, స్తంబాలు పాతడం జరిగింది. ఫెన్సింగ్ పనులు కూడా చేపడుతాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో 27వ వార్డ్ కార్పొరేటర్ ఎల్లంబాయి జ్యోతిరెడ్డి, భండారి లేఔట్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సింహారెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తదితలురు పాల్గొన్నారు.





## విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు
### - రాజకీయ నేతలను కూడా బాధ్యులను చేయాలి
### - బిజెపి నేత ఎన్వీఎస్ ప్రభాకర్ డిమాండ్

**హైదరాబాద్:** విద్యుత్ కొనుగోళ్ల విచారణకు అధికారులనే కాకుండా రాజకీయ నాయకులను కూడా పిలవాలని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీ ఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ కొనుగోళ్ల పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ నర్సింహారెడ్డి కమిటీ తన పరిధిని పెంచాలన్నారు. విద్యుత్ అంశంలో అవినీతి జరిగిందని ఆనాటి అసెంబ్లీలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానారెడ్డి, బీజేపీ నుంచి లక్ష్మణ్ మాట్లాడారని గుర్తు చేశారు. విద్యుత్ కొనుగోలు అంశంలో అవినీతి జరిగిందని పూర్తి ఆధారాలతోనే వారు అసెంబ్లీ వేదికగా అప్పటి ప్రభుత్వాన్ని ప్రశ్నించారని ఆయన వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం కూడా అధికారులనే పిలిచి విచారణ చేస్తున్నారని, కానీ రాజకీయ నాయకులు కూడా పిలిచి విచారణ చేయాలని ఆయన డిమాండ్? చేశారు. తప్పు చేసిన అధికారులు తమ తప్పులను సమర్థించుకోకుండా ఏం చేస్తారని ఆయన ప్రశ్నించారు. అక్రమాలు జరుగుతున్నట్లు ఆరోపణలు చేసిన రాజకీయ నాయకులను పిలిచి వారి దగ్గర ఆధారాలను తీసుకోవాలని ఆయన సూచించారు.

## అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి : శివ ప్రసాద్




**కూకట్ పల్లి, జూన్ 15, (నినాదం న్యూస్) :** కూకట్ పల్లి జోనల్ పరిధిలోని మూసాపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ కెపిహెచ్బి డివిజన్ సలహాదారు శివప్రసాద్ డిమాండ్ చేశారు. ఈనెల 13న నినాదం దినపత్రికలో ప్రచురితమైన "అదనపు అంతస్తులు అధికారులకు కాసులు" అన్న శీర్షికపై ఆయన స్పందిస్తూ వినాదంతో మాట్లాడారు. ఇక్కడి అధికారులు లంచాలు తిని, అబద్ధాలు చెప్పి నిరంతరం ప్రజలను మోసం చేస్తు న్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను పట్టించుకోవడంలేదని, కోర్టు కేసులకు కౌంటర్లు ఇవ్వకుండా కాలయాపన చేయడంతో పాటు కోర్టులు ఆదేశించినా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తత్ఫలితంగా అక్రమ నిర్మాణదారుల వద్ద, ఇటు అధికారుల వద్ద ఫిరాదుదారులే దోషిగా పరిగణింపబడుతున్నారని అన్నారు. ప్రజలను తప్పుదారి పట్టించకుండా, టైంపాస్ చేయకుండా అధికారులు ఎవరి పనులు వారు సక్రమంగా చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మూసాపేట్, కూకట్ పల్లి జంట సర్కిళ్ల అధికారులకు ఎవరి భయం లేకుండా పోయిందన్నారు. వాళ్లలో పరివర్తన కల్పించే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడి జంట సర్కిల్ కార్యాలయాలు అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారాయన్నారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రభుత్వ పెద్దలు చెప్పిన పనులపై దృష్టి సారించిన అధికారులు ప్రజా ఫిర్యాదులను, సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యుడు ప్రజాసేవ కోసం వెళితే ముప్పు తిప్పలు పెడుతున్న అధికార యంత్రాంగం తమ తీరు మార్చుకొని ప్రజలకు సేవ చేయాలని సూచించారు. మూసాపేట్, కూకట్ పల్లి సర్కిళ్ల పరిధిలో కొన్నేళ్లుగా అవినీతి తారాస్థాయికి చేరిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో ఈ సర్కిళ్ల లోని అన్ని విభాగాల్లో మార్పులు చేయాలని కోరారు. అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి తీరని గండి పడుతుందని, స్వార్థంతో, డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్న మూసాపేట్ సర్కిల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ అవినీతి పై విచారణ జరిపి, అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం
### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూన్ 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ను శనివారం తన నివాసం వద్ద పలు బస్తీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి స్థానికంగా ఉన్న పలు సమస్యలు ఆయన దృష్టికి తెచ్చారు. అందుకు స్పందించిన కూన శ్రీశైలం గౌడ్ సంబం ధిత అధికారులతో మాట్లాడి, వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశిం చారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తాను కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు.రి

## రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్ "2" లో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి
### కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేసిన స్థానిక నేతలు



**కుత్బుల్లాపూర్, జూన్ 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్ "2" లో వెంకటేశ్వర స్వామి దేవాలయం పరిసర ప్రాంతం, ప్రాంగనంలో నూతన సీసీ రోడ్డు నిర్మించాలని డివిజన్ కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి ని స్థానిక నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే రావి నారాయణరెడ్డి నగర్ "2" లో అవసరమైన చోట సీసీ రోడ్ల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవరావు, మురలీకృష్ణ, బుల్లెట్ శ్రీను, శ్రీనివాస్, జగదీష్, అనంతరావు, శంకర్, మహేందర్ రెడ్డి, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# నాలా పనులను వేగవంతంగా పూర్తి చేయండి
### - పలు కాలనీలో అధికారులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి







**మల్కాజిగిరి, జూన్ 15(నినాదం న్యూస్):** మల్కాజిగిరి డివిజన్ లోని బాల సరస్వతి నగర్, సర్దార్ పటేల్ నగర్ లో గల నాలా పనులను వేగవంతం చేయాలని జీహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో లోతట్టు ప్రదేశం లో వరద ముంపుకు గురికాకుండా నాలా పనుల ను పూర్తి చేయాలని, సర్దార్ పటేల్ నగర్ లో దాదాపు 72 మంది భూనిర్వాసితులు న్యాయం చేయాలని, సర్దార్ పటేల్ నగర్ డెడ్ ఎండ్ పాయింట్లు ఆకతాయిలు గంజాయి తాగుతూ స్థానికలను ఇబ్బంది పెడుతున్న విషయం స్థానికుల ద్వారా తెలుసుకొని వెంటనే పోలీస్ అధికారులకు పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. డెడ్ ఎండ్ చివరిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సర్దార్ పటేల్ నగర్ నుండి బాల సరస్వతి నగర్ నాలాకు నూతన ప్రతిపాదనలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, డిఈ మహేష్, ఏఈ దీపక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఉపేందర్, సతీష్, రఫీకుద్దీన్, తులసీ సురేష్, సూర్య ప్రకాశ్,బాల కృష్ణ, రాములు, వేణు, వాసు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గిరిజన మహిళ మృతి

**మణుగూరు జూన్ 15( నినాదం న్యూస్):** విద్యుత్ షాక్‌తో ఓ గిరిజన మహిళ మృతి చెందిన సంఘటన పినపాక మండలం మల్లారం గ్రామంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం మల్లారం గ్రామానికి చెందిన మద్దెల రమణమ్మ(45) రోజు వారి పనిలో భాగంగా ఇంట్లో పనులు నిర్వహిస్తూ ఇంట్లో ఉన్న మోటర్ స్విచ్ ఆన్ చేయడానికి వెళ్లి స్విచ్ ఆన్ చేయగా ఒక్కసారే విద్యుత్ షాక్ గురై అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో, పరిస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు మణుగూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించుచుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు మణుగూరులో డాక్టర్లు నిర్ధారించారు. శవానికి పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## మహిళ మెడలో గొలుసు చోరీ



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 15(నినాదం న్యూస్):** ఖమ్మంలోని రోటరీ నగర్లో శుక్రవారం చోరీ జరిగింది. రోటరీ నగర్లో ఉన్న కిరాణ షాపుకు ద్విచక్రవాహనంపై వచ్చిన ఓ వ్యక్తి షాపు నిర్వాహకురాలు లక్ష్మిని పెరుగు ప్యాకెట్ కావాలని అడిగాడు. ప్యాకెట్ ఇస్తుండగానే ఆమె మెడలోని బంగారు తాడును లాక్కుని పరారయ్యాడు.రూ. 2. 50లక్షల విలువైన గొలుసు చోరీపై బాధితురాలి ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నట్లు ఖమ్మం టూటౌన్ పోలీసులు తెలిపారు.

## ఘనంగా భట్టి విక్రమార్క జన్మదినోత్సవం



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 15(నినాదం న్యూస్):** నాగులవంచ గ్రామంలో .. పల్లె దవాఖానందు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ కేక్ కట్ చేసి జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అమ్మ ఫౌండేషన్ ద్వారా తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేపట్టారు. రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి వంకాయలపాటి సీతయ్య ట్రస్ట్ ద్వారా వంకాయలపాటి సత్యనారాయణ పండ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో.. చింతకాని మండల ఎంపీపీ ఏపూరి పూర్ణయ్య, డాక్టర్స్ అతబ్, వేణుమాధవ్, ప్రాండీబాయ్, కృష్ణ రావు, సుజాత, నర్సమ్మ జిల్లా కాంగ్రెస్ నాయకులు మొక్క శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, పాతర్లపాడు ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వెర్పుల, కన్నెబోయిన సీతారామయ్య, నెల్లూరు కోటేశ్వరావు,కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య కంభం వీరభద్రం, ముత్తినేని వెంకటేశ్వర్లు, సట్టు వెంకటేశ్వర్లు, వనం చెన్నప్ప,మాజీ సర్పంచులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో క్రీడలు లేని ప్రాంగణాలు

### ప్రజాధనం వృధా చేసిన పాలకులు




**కారేపల్లి జూన్ 15 నినాదం న్యూస్ :** పల్లెల్లో క్రీడలను ప్రోత్సహించటంతో పాటు గ్రామీణ క్రీడాకారులను వెలికితీసే ప్రధాన ఉద్దేశ్యంతో కారేపల్లి మండలం వ్యాప్తంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. గత ప్రభుత్వ హయాంలో హడావుడిగా ఏర్పాటు చేసిన ఈ క్రీడా ప్రాంగణాల వలన కలిగిన ప్రయోజనం శూన్యమనే చెప్పాలి. ప్రభుత్వ భూములను సేకరించి లక్షల రూపాయలు ఖర్చు చేసి క్రీడా పరికరాలను ఏర్పాటు చేస్తే, ఆ ప్రాంగణాల్లో ఆటలు ఆడిన దాఖలాలు లేవు. ప్రజాధనాన్ని మట్టి పాలు చేస్తున్న పాలకులను ఇప్పటి ప్రభుత్వమైన పూర్తిస్థాయిలో పర్యవేక్షించి మండల వ్యాప్తంగా ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాలను గ్రామ యువత ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని పై స్థాయి అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు..

## ఉద్యోగ విరమణ పొందిన మహిళా హెూంగార్డ్ కు సన్మానం చేసిన సిపి



**ఖమ్మం జూన్ 15, (నినాదం న్యూస్):** ఉద్యోగ విరమణ పొందిన బి.సంధ్యారాణి మహిళా హెూంగార్డు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా పోలీస్ కమిషనర్ కార్యాలయం లోని ఇన్ వర్డ్ సెక్షన్ లో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, హెూంగార్డ్ ఆర్ ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ దత్తురామ్, హెూంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ రఫీ, జాయింట్ సెక్రెటరీ నీరజ మరియు హెూంగార్డ్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సైబర్ నేరగాళ్లు పంపిస్తున్న లింక్‌లకు మెసేజ్‌లకు స్పందించవద్దు : పోలీస్ కమిషనర్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్):** ఏ బ్యాంకు అయినా అప్డేట్ కోసం వివరాలడుగు అన ఎస్‌బిఐ యూనో అప్లికేషన్స్ ఉపయోగిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు లింక్ లు మెసేజ్ లకు స్పందించి మోసపోవద్దని పోలీసు కమిషనర్ సునీల్ దత్ తెలిపారు .ఏబ్యాంక్ అయినా అప్ డేట్ కోసం వివరాలు అడగవని, మోసపూరిత మెసేజీలలో వచ్చిన లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాగాళ్లు డాటాలో ఉన్న ఫోన్ నంబర్ల అధారంగా మీ అకౌంట్ లో రివార్డ్ నగదు జామ అవుతుందని, మీ కేవైసీ అప్‌డేట్ కాలేదని.., మీ ఎస్బీఐ యోనో అకౌంట్ బ్లాక్ అయిందని, అన్ బ్లాక్ కోసం పాన్ కార్డ్ నంబర్ లింకులో నమోదు చేస్తే అప్ డేట్ అవుతుందని మెసేజ్ పంపిస్తూ మోసం చేస్తున్నారని తెలిపారు. మెసేజ్ లకు స్పందించి లింక్ ఓపెన్ చేసిన బాధితుల యూజర్ ఐడీ, పాస్ వర్డ్ ఎంటర్ చేసున అనంతరం వచ్చిన ఓటీపీ ఎంటర్ చేయడంతో అరవై శాతం అప్ డేట్ అయిందని తర్వాత పాన్ నంబర్ ఎంటర్ చేయగా డెభై శాతం అని చూపిస్తుందని, ఆ తర్వాత మళ్ళీ ఓటిపి రావడంతో ఓటీపీ ఎంటర్ చేయడంతో తొంబై శాతం చూపించి కొద్దిసేపటి తర్వాత వంద శాతం అప్ డేట్ అయినట్టుగా చూపిస్తుందని తెలిపారు. వంద శాతం అప్ డేట్ చూపగానే విడతల వారీగా బాధితుని అకౌంట్ నుంచి నగదు కట్ అయినట్టుగా మెసేజ్ వస్తుందని తెలిపారు. దింతో డబ్బులు పోయి నట్లు తేరుకుంటున్న బాధితులు తాము మోసపోయామని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. సైబర్‌నేరగాళ్లు ఎదో ఆశ చూపి వల వేస్తుంటారని, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్‌లో మాట్లాడి.. ఏదైనా స్కీమ్ గురించి చెబితే అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్‌నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే.. వెంటనే సైబర్‌క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930 ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే నగదును రికవరీ చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

## తంగడపల్లి హత్య కేసులో నిందితుల అరెస్ట్

### 24 గంటల్లో కేసును చేదించిన పోలీసులు



**చేవెళ్ల జూన్ 15(నినాదంన్యూస్):** డబ్బుల కోసం మేన మామను అల్లుడు హత్య చేసిన వ్యక్తులను అరెస్టు చేసి శనివారం రిమాండ్ కు తరలించారు. చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి....చేవెళ్ల మండల పరిధిలోని తంగడ్ పల్లి గ్రామానికి చెందిన రుల్లాఖాన్ (58)మృతుడు అతని కుటుంబ సభ్యులు కలసి గత 15 సంవత్సరాల క్రితం బ్రతుకుదేరువు నిమిత్తమై కుటుంబ సభ్యులతో కలిసి మలక్ పేట్ వెళ్లి అక్కడే ఉంటున్నారు. మృతుడు అప్పుడప్పుడు పొలం పనుల కోసం అతని స్వగ్రామాం అయిన తంగడ్ పల్లి కి వస్తుండెవాడు. అయితే గత నెల రోజుల క్రితం మృతుడు, కుటుంబ సభ్యులము అందరం కలిసి తంగడపల్లి గ్రామానికి వచ్చేవారు. అయితే వాళ్ళు 15 రోజులు తంగడపల్లి గ్రామంలో ఉన్న తర్వాత మళ్ళీ బార్య, ముగ్గురు పిల్లలతో కలిసి మలక్ పేట్ వెళ్లిపోయారు. అయితే మృతుడు ఊరిలో పని ఉండడం వలన తను మాత్రం అప్పటి నుండి ఒక్కడే ఇక్కడ ఉంటున్నాడు. అయితే గత కొన్ని రోజులుగా తమ అల్లుడు ఖాజా పాషా వాళ్ళ ఇద్దరి మామలతో వారికి ఉన్న భూమిలో నుండి కొంత భూమిని మాకు ఇవ్వాలని అడుగినాడు. అందుకు సంబంధించి ఖాజా పాషా గతంలో అనగా దాదాపు ఎనిమిది నెలల క్రితము మామ వాళ్ళ గ్రామమైన తంగెడుపల్లి లో ఆ గ్రామ సర్పంచ్ సమక్షంలో పంచాయతీ కూడా పెట్టినాడు. అట్టి పంచాయతీలో పెద్ద మామ అయిన అన్వర్ ఖాన్ తన వంతుగా ఖాజా పాషా కు భూమికి బదులుగా 14 లక్షలు రూపాయలు ఇవ్వడానికి ఒప్పుకున్నాడు. అయితే ఖజా పాషా వాళ్ళ మృతునితో, పెద్ద మామ 14 లక్షలు రూపాయలు ఇస్తానన్నాడు కదా నీవు కూడా ఏదైనా ఇవ్వు అనగా అందుకు మృతుడు అయిన రుల్లాఖాన్ అలియాస్ సలీం ఖాన్ ఎంత డబ్బు ఇస్తాడో చెప్పకుండా ఎంతో కొంత ఇస్తానులే అని చెప్పినాడు. ఆతరువాత ఖాజా పాషా రెండు మూడు సార్లు రూల్లా ఖాన్ తో నాకు డబ్బులు లేదా కొంత పొలమైన ఇవ్వమని గొడవపడినాడు అయితే రుల్లాఖాన్, ఖాజాపాషా తో పొలం ఇవ్వను కానీ మీకు సహాయంగా లక్ష లేదా రెండు లక్షల రూపాయలు ఇస్తాను అని చెప్పినాడు. అందుకు ఖాజా పాషా ఎక్కువ డబ్బులు కావాలని అడగగా అందుకు మృతుడు, ఖాజా పాషా ను నానా భూతుమాటలు తిట్టినాడు. అందువల్ల ఖాజా పాషా అతనిపైన కక్ష పెంచుకొని అతని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకొని సమయం కోసం ఎదురు చూస్తుండగా, నెల రోజుల క్రితం మలక్ పేట్ నుండి అతని కుటుంబంతో కలిసి తంగేడుపల్లికి వచ్చిన రుల్లాఖాన్ గత 15 రోజుల నుండి ఇంటి వద్ద ఒక్కడే ఉన్నాడని తెలిసింది. అయితే అదే అదునుగా భావించి అతనిని చంపాలని నిర్ణయించుకొని అతనికి సహాయం కోసం జిర్రాలో ఉండే అతని చిన్ననాటి స్నేహితుడైన షేక్ ముస్తఫాను మూడు రోజుల కిందట కలిసి మా చిన్న మామను చంపటానికి సహకరించవలసిందిగా కోరగా అందుకు అతను కూడా ఒప్పుకున్నాడు. ఆ తర్వాత వాళ్ళు ఇద్దరు కలిసి అదే రోజు దారుసలం, గోలేఖబాద్ లో ఉండే మా మరో స్నేహితుడైన అప్సర్ ఇంటికి వెళ్లి రుల్లా ఖాన్ ను హత్య చేయడంలో మాకు సహకరించమని కోరగా అందుకు అతను కూడా ఒప్పుకున్నాడు. ఆ తర్వాత జీర్రాలోని అతని ఇంట్లో ఉన్న ఒక కత్తిని తీసుకొని అతని యొక్క స్కూటీ లో పెట్టుకున్నాడు. గురువారం రాత్రి సమయంలో వెళ్లి చంపుదామని నిర్ణయించుకొని, ఖాజా పాషా వాళ్ళ ఇంట్లోనే ముగ్గురు కలిసి మద్యం సేవించి అదే రోజు రాత్రి అందాజ 9 గంటలకు జీర్రా నుండి బయలుదేరి అక్కడక్కడ ఆగుతూ రాత్రి అందాజ 11 గంటల సమయంలో తంగెడుపల్లి గ్రామానికి ఖజా పాషా యొక్క స్కూటీ నెంబర్ ఏపీ12జడ్1742 పై ఖాజా పాషా, ముస్తఫా, అప్సర్ వచ్చి రుల్లా ఖాన్ ఇంటికి వెళ్ళినారు. అయితే ఖాజా పాషా వాళ్ళు అక్కడికి వెళ్లిన తర్వాత అప్పటికి రుల్లాఖాన్ మేల్కొనే ఉన్నాడు. ఆ తర్వాత ఖాజా పాషా, మృతునికి ఓకసారి భూమి గురించి అడగగా అతను తర్వాత మాట్లాడుకుందాంలే ఇప్పుడైతే పడుకో అని చెప్పి పడుకున్నాడు. అయితే తెల్లవారుజామున అందాజ రెండున్నర గంటల సమయంలో ఖాజా పాషా, మృతునికి కనబడకుండా అతని తో పాటు ఇంట్లోకి తీసుకువెళ్లిన కత్తితో నిద్రిస్తున్న మృతుని యొక్క కడుపు భాగంలో రెండు మూడు సార్లు కత్తితో పొడిచినాడు, ఖాజా పాషా కత్తితో పొడవటం వలన నిద్రలో నుండి మేల్కొన్న మృతుడు (రుల్లా ఖాన్) అరవబోతుండగా ముస్తఫా అతని నోరు మూసి పట్టుకున్నాడు, ఆలస్యం చేస్తే రుల్లాఖాన్ ఎక్కడ అరుస్తాడో అని భయపడి ఖాజా పాషా అదే కత్తితో అతని శరీరంలోని వివిధ భాగాలలో విచక్షణారహితంగా పొడిచి, నరకగా అతను మంచానికి గోడకు మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో బోర్ల పడిపోయి చనిపోయడు అని పోలీసుల ముందు ఒప్పుకున్నాడు అని తెలిపారు. తదుపరి ఇట్టి నేరం గురుంచి దరఖాస్తు అందుకున్న పోలీసులు నేరస్థుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్ కి తరలించనైనది. ఈ కేసును చేవెళ్ల డిసిపి రాజేంద్రనగర్, ఎసిపి చేవెళ్ళ వారి ఆధ్వర్యంలో ఇట్టి కేసును 24 గంటల సమయంలో చేదించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రదీప్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో జరిగే అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష

### సమావేశంను నిర్వహించిన కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి, జూన్ 15(నినాదం న్యూస్):** మల్కాజిగిరి లోని కార్పొరేటర్ కార్యాలయం లో శనివారం డివిజన్ లో జరిగే అభివృద్ధి పనుల పై ఇంజనీరింగ్ అధికారుల తో కార్పొరేటర్ శ్రవణ్ సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బోనాల పండుగను దృష్టిలో పెట్టుకొని తగిన పనులు చెప్పట్టాలని అధికారులకు సూచిం చారు. సఫిల్ గూడ ట్యాంక్ బండ్ పైన ఓపెన్ ఎయిర్ జిమ్ రిపేర్ చెయ్యాలని, మురుగు నీరు చెరువులో కలవకుండా చూడాలని కోరారు. పలు రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, నాలా పనుల పైన సమీక్ష లో అధికారులతో పని పురోగతి పైన చర్చించడం జరిగిందని, ఫోన్ ద్వారా జోనల్ కమిషనర్ రవికిరణ్ తో మాట్లాడటం జరిగిందన్నారు. అనంతరం మల్కా జిగిరి గాంధీ పార్క్ లో పెట్రోల్ టీమ్స్ పెంచాలని సిఐ సత్యనారాయణ ను కొరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈ దీపక్, రమేష్, డిఈ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవం



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 15.(నినాదం న్యూస్):** నాగులవంచ గ్రామంలో.. పల్లె దవాఖానందు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ కేక్ కట్ చేసి జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అమ్మ ఫౌండేషన్ ద్వారా తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో చింతకాని మండల ఎంపీపీ ఏపూరి పూర్ణయ్య, డాక్టర్స్ అతబ్, వేణుమాధవ్, ప్రాండీబాయ్, కృష్ణ రావు, సుజాత, నర్సమ్మ జిల్లా కాంగ్రెస్ నాయకులు మొక్క శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, పాతర్లపాడు ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వెర్పుల, కన్నెబోయిన సీతారామయ్య, నెల్లూరు కోటేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య కంభం వీరభద్రం, ముత్తినేని వెంకటేశ్వర్లు, సట్టు వెంకటేశ్వర్లు, వనం చెన్నప్ప,మాజీ సర్పంచులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 15(నినాదం న్యూస్):** మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా నాగలవంచ గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నాగులవంచ గ్రామంలో భట్టి జన్మదిన కార్యక్రమంలో బ్లడ్ డొనేట్ చేసిన పాతర్లపాడు ఎంపీటీసీ బి ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, మండల అధికార ప్రతినిధి కిషోర్, పాతర్లపాడు గ్రామం మాజీ సర్పంచ్ పిచ్చయ్య, సొసైటీ డైరెక్టర్లు మద్దినేని నాగేశ్వరరావు, బొర్రా లక్ష్మీనారాయణ, నాగులవంచ సహకార సంఘం అధ్యక్షులు నల్లమోతు శేషగిరిరావు, చింతకాని మండల యువజన కాంగ్రెస్ నాయకులు కంచుమర్తి రామకృష్ణ, చింతకాని మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, నాగులవంచ మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి, ఖమ్మం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గౌడ్, చింతకాని మండల కిసాన్ సేన అధ్యక్షుడు కొప్పుల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు నుండి విజయవాడ వరకు పాదయాత్ర టిఎన్టియుసి నాయకులు



**మణుగూరు జూన్ 15(నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఘన విజయం సాధించినందుకు కృతజ్ఞతగా మణుగూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు టిఎన్టియుసి నేతలైన మేదరమెట్ల నాగేశ్వరావు ఆధ్వర్యంలో శనివారం మణుగూరు హనుమాన్ టెంపుల్ లో పూజలు నిర్వహించి పాదయాత్రని ప్రారంభించారు. నాయకులు విజయవాడ కనకదుర్గమ్మ గుడి వరకు పాదయాత్ర నిర్వహించి మొక్కుబడి చెల్లించుకుంటామని తెలిపారు. పాదయాత్ర సందర్భంగా మణుగూరులో టిడిపి నాయకులు తుళ్లూరు ప్రకాష్ చందా మధు పసునూరి సీతమ్మ మేదరమెట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి వార్షికోత్సవాలు

అమ్మవారికి ప్రత్యేక పూజలు -ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం



**కారేపల్లి, జూన్ 15 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆలయ ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాల్లో భాగంగా పెద్దమ్మ తల్లి ఆలయంలో పూజారి మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి కార్యక్రమంలో భాగంగా దాతల సహకారంతో ఆలయ కమిటీ చైర్మన్ తురక నారాయణ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని అధికారులు, నాయకులు ప్రారంభించారు. అమ్మవారి వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులు,దాతలకు అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని, మండల ప్రజలు సుఖ సంతోషాలు కలిగి ఉండాలని ఆలయ చైర్మన్ తురక నారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సంపత్ కుమార్,ఎంపీడీవో సురేష్ కుమార్, ఎస్సై రాజారాం, ఆర్ఐ జార్జ్, వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## సంపూర్ణ ఆరోగ్యానికి చిరునామా యోగ

### డాక్టర్ సామినేని సీతయ్య



**ఖమ్మం, జూన్ 15, (నినాదం న్యూస్):** సంపూర్ణ ఆరోగ్యానికి చిరునామా యోగా అని ప్రముఖ వైద్యులు డాక్టర్ సామినేని సీతయ్య అన్నారు. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని "పెవిలి యన్ వాకర్స్ అసోసియేషన్", "పాదం యోగ ఆర్గ నైజేషన్"ల ఆధ్వర్యంలో సం యుక్తంగా ఏర్పాటుచేసిన ఉచిత యోగ శిక్షణా తరగతులకు ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ సామినేని సీతయ్య ముఖ్య అతిధిగా హాజరై అభ్యాసకుల నుద్దేశించి ఆరోగ్యం పట్ల సంపూర్ణ అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతయ్య మాట్లాడుతూ... నేటి ఆధునిక జీవన విధానానికి అలవాటు పడిన ప్రజలు అనేక అనారోగ్యాలకు గురవుతున్నారని వీటన్నిటికీ సంపూర్ణ పరిష్కారమే యోగా అని అన్నారు. పాదం యోగ నిపుణులు శ్రీసంధ్య, మమతా, శోభారాణి లు సుమా రు 100 మంది అభ్యాసకులకు వివిధ ఆసనాలు, వాటి వలన కలుగు ఆరోగ్య ప్రయోజనాలపై ఆసనాలతో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పెవిలి యన్ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొండమీది వెంకట్, కోశాధికారి సుదర్శన్, ఆర్గ నైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు, భాస్కర్, దామోదర్ రెడ్డి, కార్మికనేత మంద వెంకటేశ్వర్లు, వెంకట్ బాబు, రామనాదం, విజయ్ కుమార్, నాగేశ్వసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నూతనకల్ జూలై 15నినాదం న్యూస్):** ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ప్రజలంతా తమ పిల్లలను నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని రోడ్లు భవనాల సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శనివారం జిల్లా ఉన్నత పాఠశాల నిర్వహించిన ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్‌తో కలిసి విద్యార్థులకు పుస్తకాలు,ఏకరూప దుస్తులను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ జూన్ 6 నుంచి 19 వరకు ప్రభుత్వ నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని మండల కేంద్రంలో విజయవంతం చేసేందుకు పంతులు కృషి చేయాలన్నారు. ప్రతి పిల్లవాడు పాఠశాలల్లో నమోదు అయ్యేవిధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారని గతంలో నిర్వీర్యమైన ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం 1100 కోట్లు ఖర్చు చేసి పునరుద్ధించిందని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని వసతులు విద్యార్థులకు కల్పించాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావాలని అనవసరంగా ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించి డబ్బు వృధా చేసుకోవద్దని మంత్రి పిలుపునిచ్చారు.తనసొంత నిధుల నుండి మరుగుదొడ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇస్తానన్నారు. ఆగస్టు 15 కెల్లా రుణమాఫీ అయ్యే విధంగా సత్వర చర్యలు తీసుకుంటున్నామని ఉపోద్ఘాటించారు. అదేవిధంగా కలెక్టర్ వెంకట్రావు పది కంప్యూటర్లు ఇస్తానని ప్రకటించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రియాంక, పిడి మధుసూదన రాజు, డిఈఓ అశోక్, డిపిఓ సురేష్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ భాస్కర్ రావు డిడబ్ల్యూ వెంకటరమణ, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఎంపీపీ భూ రెడ్డి కళావతి, పిఎసిఎస్ చైర్మన్ జయసుధ ,జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఎంఈఓ రాము నాయక్, ఎంపీటీసీ రమమల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ,పసుల అశోక్ యాదవ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్స్‌ల పంపిణీ



**కోదాడ, జూన్ 15(నినాదం న్యూస్):** వాసవి యూత్ క్లబ్, కోదాడ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు.వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా పలుసేవా కార్యక్రమా లను చేపట్టినట్టు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర తెలిపారు,. స్థానిక టీచర్స్ కాలనీ లోగల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్‌ను పెన్నులు పెన్సిళ్లను అందజేశారు. ప్రధాన రహదారిపై వీధి వ్యాపారులకు గొడుగులను పంపిణీ చేశారు వాసవి యూత్ క్లబ్ ద్వారా అవసరమైన వారికి సహాయ కార్యక్రమాలను అందజేయడమే తమ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ జోన్ చైర్మన్ బెలిదే భరత్ కుమార్ నాగరాజు ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కల్నల్ సంతోషబాబు త్యాగం చిరస్మరణీయం




**కోదాడ టౌన్, మే15( నినాదం):** దేశం కోసం కల్నల్ సంతోష బాబు చేసిన త్యాగం చిరస్మరణీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. శనివారం సంతోష్ బాబు వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సైనికుల జీవితాల త్యాగ ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా బతుకు తున్నామన్నారు. దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు కల్నల్ సంతోషబాబు అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో ఐవిఓ స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు గుండా. మధుసూ దన్‌రావు, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ జగనీ ప్రసాద్, పిఆర్వో ఎస్. రమేష్, వై ఉపేందర్, నాగ సైదులు, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి అనంత చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి వంగవీటి భరత్ చంద్ర,కే.వెంకన్న,బి. సైదులు,వెంకట లక్ష్మీనారాయణ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకల్లో పాల్గొన్న మంత్రి



**నూతనకల్, జూలై 15 (నాదం న్యూస్):** మండల కేంద్రంలోని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్‌రెడ్డి కరుణశ్రీ కుమార్తె తీగల వనన్య పుట్టినరోజు వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.అనంతరం చిన్నారిని మంత్రి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.చిన్నారి కుటుంబ సభ్యులతో స్థానిక ప్రజాప్రతినిధులతో కాసేపు మాట్లాడారు. కార్యక్రమంలో తీగల మల్లారెడ్డి,కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## సోలార్ పవర్ సిస్టమ్‌ను పరిశీలించిన కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనంపై నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ పవర్ సిస్టమ్‌ను కలెక్టర్ భవేశ్‌మిశ్రా శనివారం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని అన్ని శాఖల విద్యుత్‌బిల్లు జీరో చేసేందుకు విద్యుత్ వినియో గానికి ప్రత్యామ్నయంగా సోలార్‌ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేడు విద్యుత్ వినియోగం అధికంగా పెరుగుతున్న నేపథ్యంలో సోలార్ విద్యుత్తు ఏర్పాటు అవసరత చాలా ఉందని తెలిపారు. టి.ఎస్ రేడ్కో సంస్థ, విద్యుత్ శాఖ సంయుక్తంగా ఆధ్వర్యంలో 65 లక్షల రూపాయల నిధులతో 100 కిలో వాట్ల సామర్థ్యం గల సోలార్‌పవర్‌ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగాన్ని బట్టి అదనంగా మరో రెండు వందల కిలో వాట్ల సోలార్ పవర్ పానెల్‌ను ఏర్పాటు చేస్తామని అన్నారు.ఉద్యోగులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవా లని అనసరంగా లైట్లు, ఫాన్స్ వేయొద్దని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెడ్కో అధికారి మహేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ.మల్చూర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నోటు పుస్తకాల పంపిణీ



**చింతపల్లి, జూన్ 15 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నేను సైతం సేవా సంస్థ ఆద్వర్యంలో ఇరవై వేల రూపాయల విలువ గల నోట్ పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు.నేను సైతం సేవా సంస్థ హైదరాబాద్ వారి తరపున కామేష్ , ఫణికుమారి దంపతులు విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి. నల్లవెల్లి సదానందం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామావత్ లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండూరు ఆంజనేయులు, ఉపాధ్యాయులు ఎస్. రాజేశ్వరీ, ఆర్. లక్ష్మి, ఎన్. లక్ష్మీబాయి , కే. గోపాలకృష్ణ , ఎం.అలివేళమ్మ , సిఆర్పి. సైదులు, పి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు విశేషంగా కృషి చేయాలి

**గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయులకు యుటిఎఫ్ అభినందనలు**



**కోదాడ,జూన్ 15(నినాదం న్యూస్):** అనంతగిరి మండలంలో పదోన్నతులు పొంది గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు తీసుకున్న త్రిపువరం హెచ్ ఎమ్ లక్ష్మీ నర్సయ్య, అనంతగిరి హెచ్ ఎమ్ షేక్ సలీమా,శాంతినగర్ హెచ్‌ఎమ్ సిహెచ్ పురుషోత్తం రావులను శనివారం యూటీఎఫ్ అనంతగిరి మండలశాఖ పక్షాన ఘనంగా సన్మానించారు. మండలశాఖ అధ్యక్షులు మండవ ఉపేందర్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రధానోపాధ్యాయులు పాఠశాలల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు.ప్రభుత్వ విద్యారంగ పర్యవేక్షణలో విశేషంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల నమోదు పరంగా బలోపేతం చేయాలన్నారు. గెజిటెడ్ హెచ్‌ఎంగా పదోన్నతులు పొందడంపట్ల ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.సుదీర్ఘకాలం అనంతరం ప్రభుత్వం పదోన్నతులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మహిళా కార్యదర్శి నాగ జ్యోతి, సీనియర్ నాయకులు మన్నెం నిరంజన్ రెడ్డి, మూర్తి ,శ్రీధర్, హమీద్, స్టాలిన్, సోదర సంఘ భాద్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిఘా లేని నిషేధిత గుట్కా..




- గతంలో రూ.10..ఇప్పుడు రూ.15
- దళారుల జేబులు నింపుతున్న నిషేధం
- పట్టించుకోని అధికార యంత్రాంగం

**కేసముద్రం జూన్,15, (నినాదం న్యూస్):** నిషేధిత గుట్కా వ్యాపారంపై నిగా కరువైంది. గుట్టుచప్పుడు కాకుండా గ్రామీణ ప్రాంతంలో గుట్కా వ్యాపారం జోరుగా సాగుతుంది. తెలంగా ణాలో ప్రభుత్వం ఏర్పడిన తరువాత గుట్కాపై సంవత్సర కాలం పాటు నిషేధం విధించిన విషయం తెలిసినదే. కానీ గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతంలో ఆ నిషేధం అమలు కాకపోవడంతో గుట్కా దందా మూడు పువ్వుల ఆరుకాయలుగా కొనసాగుతుంది. మారుమూల ప్రాంతాలైన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోనీ ప్రతి గ్రామంలోని చిరు వ్యాపారుల నుండి పెద్ద పెద్ద కిరాణా షాపుల వరకు గుట్కా వ్యాపారం గుట్టుగా కొనసాగిస్తున్నారు. నిషేధిత గుట్కా వ్యాపారంపైనిగా పెట్టాల్సిన సంబంధిత శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహ రించడంతో ఈ వ్యాపారానికి మరింత ఆజ్యం పోసినట్లు అవుతుంది.కేసముద్రం మండల పరిధిలోని స్టేషన్, ఉప్పరపల్లి, కోరుకొండ పెల్లి, తాళ్లపూస పెల్లి, విలేజ్ కేసముద్రం, తదితర గ్రామాలలో జోరుగా గుట్కా వ్యాపారం కొనసాగిస్తున్నారు.

### ఛత్తీస్ ఘడ్ టు తెలంగాణకు..

తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన చతీస్గడ్ నుండి మహబూబాబాద్ జిల్లా మండలాలకు గుట్కా గుట్టు చప్పుడు కాకుండా సరఫరా చేస్తున్నారు, ట్రాలీ ఆటోల ద్వారా గుట్కాను దిగుమతి చేసి రాత్రి పగలు అనే తేడా లేకుండా షాపులకు హెూల్ సేల్ రూపంలో ప్యాకెట్లను అమ్ముతున్నారు. దీనితో కేసముద్రం మండలాలలో గుట్కా వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. గతంలో 10 రూలు వున్న గుట్కా ఇప్పుడు 15 రూ అమ్మకం జరుగుతుంది. గుట్కా నిషేధం వలన మధ్య దళారులు లాబపడుచున్నారు కానీ యువతకు లభ్యం కాకుండా ఆపలేక పోతున్నారు. అటు సంబంధిత శాఖ అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో రోజురోజుకు నిషేధిత గుట్కా వ్యాపారం విచ్చలవిడిగా కొనసాగుతుందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన గుట్కా కు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం అందిస్తాం

- రైతుల సూచనలను ప్రభుత్వానికి తెలియపరుస్తాం
- అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 15(నినాదం న్యూస్ ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ పై టేకుమట్ల,చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన రైతులతో సమా వేశం నిర్వహించారు. గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ పై రైతులు ఎలాంటి అపోహలు చెందొద్దని అని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధికి రహదారులు ఏర్పాటు అత్యంత అవసరమని గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.3 మండలాల పరిధిలోని 13 గ్రామాలలోని రైతుల నుండి భూ సేకరణ చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. భూసేకరణ విషయంలో రైతుల యొక్క సలహాలు, సూచనలు తెలుసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నామని అందుకోసమే రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. ప్రాజెక్టల నిర్మాణం కోసం భూసేకరణ చేయడం జరుగుతుందన్నారు. భూసేకరణ చట్టం ప్రకారం రైతుల అభీష్టం ప్రకారమే భూసేకరణ చేస్తామని అన్నారు. 350 ఎకరాలు 35 కిలో మీటర్ల దూరంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే వస్తుందని రోడ్డు నిర్మాణం కోసం45 మీటర్ల వెడల్పు సేకరణ చేయాల్సి ఉన్నదని అన్నారు. గతంలో భూపాలపల్లి జిల్లాలో సింగరేణి ఉపరితల ఘనులు కోసం భూసేకరణ జరిపామని ఏఒక్క రైతుకు కూడా అన్యాయం జరగలేదని రైతుల సూచనలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.రైతులఅంగీకారంతో భూసేకరణ విషయంలో భూముల ధరలు, భూముల పట్టాలలో తప్పులు, కొంత మందికి పట్టాలు లేకపోవడం లాంటి విషయంలో ప్రభుత్వం తరుపున సహకారం అందిస్తామని తెలిపారు. రైతులు తెలిపిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్ట పరిహారంఅందిస్తామని అభివృద్ధితోపాటు రైతులకు న్యాయం జరిగేలా చేస్తామని ఆయన పేర్కొ న్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,ఆర్డీఓ మంగీలాల్, నేషనల్ హైవే అధికారులు, 3మండలాల రైతులు పాల్గొన్నారు.

## దళితుల స్మశానవాటిక పనులు ప్రారంభించాలి

- అంబేద్కర్ యువజన సంఘం టౌన్ అధ్యక్షుడు మంగళపల్లి సుధాకర్
- మంజూరైన దళిత స్మశాన వాటిక పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యేకు వినతి



**తొర్రూరు జూన్ 15 (నినాదం న్యూస్):** తొర్రూరు పట్టణ కేంద్రంలో దళితుల సౌక ర్యార్థం మంజూరు ఐన దళిత స్మశాన వాటిక పనులను త్వరి తగతిన ప్రారంభించాలని అంబేద్కర్ యువజన సం ఘం అధ్యక్షుడు మంగళపల్లి సుధాకర్ అన్నారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ యువజన సంఘం తొర్రూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దళిత స్మశాన వాటిక పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం తీసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంటనే స్పందించి మాట్లాడుతూ దళిత స్మశాన వాటిక గురించి విచారణ చేసి పనులు ప్రారం భించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంగళపల్లి సుధాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ కాలనీ ప్రజల సౌకర్యార్థం దళిత స్మశాన వాటిక మంజూరయ్యే నెలలు గడు స్తున్నప్పటికీ స్మశాన వాటిక పనులు ప్రారంభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా మున్సిపల్ కార్యాలయంలో కూడా స్మశానవాటిక పనులు ప్రారంభించాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని. ఇప్పటికైనా వెంటనే స్మశానవాటిక పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు మంగళపల్లి నాగరాజు, సంఘం సభ్యులు ప్రకాష్, శ్రీకాంత్, ప్రతాప్, సురేష్, యాకన్న త్యాగరాజు, బ్రహ్మయ్య, హరీష్ తదితరులు ఉన్నారు.

## కిట్స్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సభ



**కోదాడ,జూన్ 15(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం తృతీయ సంవత్సరం విద్యార్థినిలకు ఘనంగా వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు.ఈవీడ్కోలు సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.గాంధీ మాట్లా డుతూ... విద్యార్థినిలు భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకొని వాటికి అనుగుణంగా సంసిద్ధత కావాలని సూచించారు. అనంతరం కళాశాల అకాడమీ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో వారు అనుకున్న లక్ష్యాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమీ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు, ఏవో కృష్ణారావు, సిఎస్ఈ విభాగ అధిపతురాలు స్రవంతి, అధ్యాపకులు బాలాజీ, దేవి ,అరుణ ప్రత్యూష పాల్గొన్నారు.

## నిందితున్ని బహిరంగంగా శిక్షించాలి

- బాలిక కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించాలి
- ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్



**కాటారం జూన్ 15 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లులలో తక్కువ వేతనాలకు ఇతర రాష్ట్రాల్లో ఉండే కార్మికులను తీసుకొచ్చి ఇలాంటి నిబంధనలు పాటించకుండా పరిచయం చేసుకుం టున్నా యాజమాన్యాలు అక్కడ ఏం జరిగినా పట్టించుకోని అధికారులు ప్రతి సంవత్సరం ఏదో ఒక ఘటన జరుగుతూనే ఉంది అయినా కఠినమైన చర్యలు తీసుకోవడం లేదు. గత సంవత్సరం ఇటిక బట్టీలలో బాలిక పైన ఇదే రకమైన దుశ్చర్య జరిగింది అయినా అధికారులు పోలీసు యంత్రాంగం కఠినమైన చర్యలు తీసుకోకపోవడంతో నేరస్థులకు భయం లేకుండా పోతుంది.ఇతర రాష్ట్రం నుండి కార్మికులను తీసుకువచ్చినప్పుడు వారికి సంబంధించిన వివరాలు సంబంధించిన అధికారుల వద్ద పోలీస్ సిబ్బంది వద్ద లేకపోవడం కూడా ఇలాంటి ఘటనలు ఎన్నో జరుగుతున్నాయి యాజమాన్యాల పైన నిందితులపైన వెంటనే కేసుపెట్టి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి బాలికను అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితుణ్ణి ఫోక్సో చట్టం ప్రకారం శిక్షించి వారి కుటుంబానికి 50లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించి ఆదుకోవాలని రైస్ మిల్లు యాజమాన్యాలపైన కూడా చర్య తీసుకోవాలని ఉత్తరతెలంగాణ అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. .

## 19న వాహన విడి పరికరాలకు వేలం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో నెల 19 బుధవారం జిల్లా పోలీస్ శాఖకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న వాహన విడి పరికరాలకు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి జిల్లా ఆర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో వేలం నిర్వహించనున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఈ వేలంలో ప్రజలు ఎవరైనా పాల్గొనవచ్చని, ఈ వేలం ప్రక్రియ తేదీ 19 బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని వేలంలో పాల్గొనేవారు తమ ఆధార్‌కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డుతోపాటు రూ. 3000 రుసుము చెల్లించాలని, కొనుగోలు చేయని వారి రుసుము తిరిగి చెల్లించడం జరుగుతుందని, వేలం గురించి మరిన్ని వివరాలకు అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలోని ఎం టి ఓ కిరణ్ ను 8712658170 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించవచ్చుని, ఎస్పి తెలిపారు.

## అగ్రికల్చర్ ఏఈగా ఎంపిక



**నూతనకల్ జులై 15నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి తన్నీరు ఉమేష్ శుక్రవారం విడుదల చేసిన అగ్రికల్చర్ ఫలితాల్లో ఏఈ ఉద్యోగానికి ఎంపికయ్యాడు.ఏఈ ఉద్యోగాన్ని సాధించిన ఉమేష్‌కు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్,పాఠశాల ఉపా ధ్యాయిని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియ జేశారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరిగౌడ్, రాజేశ్వరి,యశ్వంత్, మతిన్, వీరన్న, రాజేశ్వరి,మౌనిక, అనూష, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## మీడియా మిత్రుల సమస్యల పరిష్కారం దిశగా అడుగులు..

### రాష్ట్రస్థాయి టి వై జై ఎఫ్ మీటింగును విజయవంతం చేయాలి

**డోర్నకల్ జూన్ 15(నినాదం న్యూస్ ):** రాష్ట అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆధ్వర్యంలో ఈ నెల 17న జరగబోవు రాష్ట్రస్థాయి సమావేశానికి టి వై జై ఎఫ్ మీడియా మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని మానుకోట జిల్లా అధ్యక్షులు పస్థం సైదులు కోరారు.ఈ సంధర్భంగా అధ్యక్షులు సైదులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో మిడియా మిత్రులు ఎదురుకుంటున్న సమస్యలపై రాష్ట అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు పరిష్కారం దిశగా సమాలోచనలు చేస్తున్నారు కావునా టి వై జె ఎఫ్ మీడియా మిత్రులు అధికసంఖ్యలో పాల్గొని సమావేశాన్ని దిగ్విజయం చేయగలరని కోరారు.అలాగే సంఘం బలోపేతానికి నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కారంపురి వెంకటేశ్వర్లు,కార్యదర్శి దేవరశెట్టి శ్రీశైలం,ముడావత్ రవికుమార్,సతీష్,మహేందర్,కపిల్,రమేష్,సురేష్,దేవరశెట్టి లక్ష్మీనారాయణ,బింగి రమేష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు...

# దివ్యాంగులను ఎల్లవేళలా జిల్లా యంత్రాంగం ఆదుకుంటుంది

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్






**వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్):** దివ్యాంగులను అన్నివిధాలుగా ఆదుకోవడానికి ఎల్లవేళలా జిల్లా యంత్రాంగం సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం స్థానిక వికలాంగుల పునరావాస కేంద్రంలో "బ్రింగ్ ఏ స్మైల్" ఫౌండేషన్ తరపున 26 మంది దివ్యాంగులకు వీల్ ఛైర్లు పంపిణీ చేయగా ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని, వారిని అన్ని విధాలుగా ఆదుకోవడానికి ఎల్లవేళలా జిల్లా యంత్రాంగం తరపున సహకారం అందిస్తామని తెలిపారు.దివ్యాంగుల కోసం జిల్లాలోని 7 వికలాంగుల పునరావాస కేంద్రాలు (నైబర్ హుడ్ సెంటర్లు ) గొప్ప సేవలు అందిస్తున్నాయని ప్రశంసించారు. ఈ కేంద్రాల్ని బలోపేతం చేయడం కోసం అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్నారు. కేంద్రాల్లో ఏవైతే అవసరాలు ఉన్నాయో వాటిని గుర్తించి జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. దివ్యాంగులకు చేయూత అందించడంలో భాగంగా నేడు బ్రింగ్ ఏస్మైల్ ఫౌండేషన్ తరపున వీల్ ఛైర్ల పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. బ్రింగ్ ఏస్మైల్ ఫౌండేషన్ కూడా ఎల్లప్పుడూ దివ్యాంగుల సేవలో ముందుంటుందని, వారి సేవలు ఎంతో గొప్పవని ప్రశంసించారు. వారి సేవలు రాబోయే కాలంలో కూడా ఇలాగే కొనసాగాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగేంద్ర,అడిషనల్ డిఆర్డి ఓ భీమయ్య, బ్రింగ్ ఏ స్మైల్ ప్రతినిధులు రాజశేఖర్, వినోద్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, సెర్ప్, దివ్యాంగుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలకు ఊతమిస్తున్న విజేత కళాశాల

## ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ



**మిర్యాలగూడ, జూన్ 15 (నినాదం న్యూస్):** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలకు ఊతమిస్తున్న కళాశాల విజేత కళాశాల అని ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ అన్నారు. శనివారం పట్టణంలోని విజేత డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో హైదరాబాద్ కు చెందిన ఎంఎస్ఎన్ లేబరేటరీస్ సహకారంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తమ కళాశాల ద్వారా ప్రతి ఏటా రెండు మూడు జాబ్ మేళాలను నిర్వహించి ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిని జీవితంలో స్థిరపడేటట్టు చేసిన ఘనత తమ కళాశాలదని అన్నారు. నేటి జాబ్ మేళాలో డిగ్రీ ఆధారంగా, ఇంటర్మీడియట్ ఆధారంగా రూపొందించిన ఉద్యోగ అవకాశాలలో ఇంటర్వ్యూలలో పాల్గొన్న వారిలో డిగ్రీ అర్హతతో 14 మంది, ఇంటర్మీడియట్ అర్హతతో 19మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ అవకాశాలు పొందిన వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఎంఎస్ఎన్ లేబరేటరీస్ ప్రతినిధులు ఉద్యోగ అనుమతి పత్రాలను అందజేశారు. జాబ్ మేళా కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం కే మధు, పి స్వామి నాయక్, బి బాలాజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వందల కోట్ల అవినీతి జరిగింది

## కాంగ్రెస్ కౌన్సిలర్ల బృందం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్)** టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సూర్యాపేట మున్సిపాలిటీలో హరిత హారం మొక్కల, నర్సరీల నిర్వహణ పేరుతో 2014 సంవత్సరం నుండి వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని కాంగ్రెస్ కౌన్సిలర్ల బృందం తెలిపారు . బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు లో లక్షల రూపాయల అవినీతి జరిగిందని అన్నారు. మ్యాన్ పవర్ ఏజెన్సీ కాంట్రాక్టు ఇచ్చి నిరుద్యోగుల నుండి రెండు లక్షల రూపాయలు కాజేశారని విమర్శించారు. త్వరలో సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కౌన్సిలర్ల బృందం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రాన్ని అందజేశారు.

# బాధ్యతలను విజయవంతంగా నిర్వహించిన కలెక్టర్ నందలాల్ పవర్



**వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్):** తేజస్ నంద లాల్ పవార్ వనపర్తి జిల్లాకు కలెక్టర్గా తేది 1-2-2023న బాధ్యతలు తీసుకు న్నారు. 6-3-2023 నుండి 22-3-2023 వరకు 18 రోజులు సెలవుపై వెళ్ళగా ఆశిష్ సంగ్వాన్ అదనపు బాధ్యతలు నిర్వహించారు. తిరిగి 23-3-2023 నుండి కలెక్టర్గా తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, 2024లో పార్లమెంట్ ఎన్నికలు అత్యంత పారదర్శ కంగా నిర్వహించి విజయవంతం చేశారు.

వనపర్తి జిల్లాకు ఆదర్శ్ సురభి కలెక్టర్గా నియమితుల య్యారు.ఆదర్శ్ సురభి 2018 ఐఏఎస్ తండా బ్యాచ్ ఖమ్మం జిల్లాలో మున్సిపల్ కమిషనర్గా బాధ్యతలు నిర్వ హిస్తూ తొలిసారిగా వనపర్తి కలెక్టర్గా నియమితులయ్యారు.

# రాజకీయ కక్షతోనే కూల్చివేతలు: మంత్రి జగదీష్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్):** ప్రజలు ఓట్లు వేయలేదన్న కక్షతోనే సూర్యాపేట పట్టణంలో కూల్చి వేతలకు తెరలేపారని మాజీమంత్రి సూర్యాపేట శాసన సభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి విమర్శించారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ఆవరణలో కూల్చివేతకు గురైన జాజు హోటల్ ను టిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా సూర్యాపేట పట్టణంలో భవనాలను కూల్చి వేయడం ఆనవాయితీగా మారిందని అన్నారు. నోటీసులు ఇవ్వకుండా అధికారులు నాయకుల ఒత్తిళ్లకు లోనై కూల్చివేయడం హేయమైన చర్యని దుయ్యబట్టారు. సూర్యాపేట ప్రజలు చరిత్రలో ఎన్నో ఉద్యమాలు చేశారని నాయకుల తీరు మార్చుకోకుంటే త్వరలో ప్రజా ఉద్యమాలు చేపట్టి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై కలెక్టర్ ఎస్పీలకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై . వెంకటేశ్వర్లు మున్సిపల్ చైర్మన్ పేరు మాల్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ జడ్పిటిసి జీడి బిక్షం, కౌన్సిలర్ భాష మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ బూర బాల సైదులు గౌడ్, నాయకులు గండూరి ప్రకాష్ ,ఉప్పల ఆనంద్, మారి పెద్ది శ్రీనివాస్, ఇతరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్కు ఉన్నత పాఠశాల విద్యార్థినుల ఎంపిక





**మిర్యాలగూడ,జూన్ 15(నినాదం న్యూస్):** నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కు పట్టణ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు డి శివాని,ఎస్కే అలీనా ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఎన్. విజయకుమారి తెలిపారు. శనివారం స్థానికంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ఎనిమిదవ తరగతి విద్యార్థులకు మాత్రమే ఈ పరీక్ష రాసే అవకాశం ఉంటుంది. ఎంపికైన విద్యార్థులకు నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరము 12000 చొప్పున కేంద్ర ప్రభుత్వము ఎంపికైన విద్యార్థులకు చెల్లిస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం కూడా తమ పాఠశాల విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ తో పాటు అనేక పోటీ పరీక్షలకు కూడా ఎంపిక అవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినులకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రజితమ్మ, పార్వతి, నాగలత, ప్రమీల, సుకన్య,గోపారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# 19న జాబ్ మేళా నిర్వహణ

## జిల్లా ఉపాధి అధికారి తిరుపతిరావు

**పెద్దపల్లి ప్రతినిది, జూన్15( నినాదం):** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని ఎం.ఎస్.ఎన్. లేబరేటరీస్ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 19న బుధవారం రోజున ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల, పెద్దపల్లి నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 70 టెక్నికల్ ట్రైని పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఇంటర్ ఎం.పి.సి., బై.పి.సి., ఎం.ఎల్.టి., పి.హెచ్.టిలలో 2023-24 సంవత్సరంలో ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. వయస్సు 20ఏళ్లు లోపు ఉండాలని తెలిపారు. ఈ కంపెనీలో చేరిన వారికి వేతనం నెలకు రూ. 11 వేలు ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు సంబంధిత విద్యార్హత కలిగిన వారు జూన్ 19న ఉదయం 11 గంటల నుంచి ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలనికోరారు. వివరాలకు 9885824326, 8121262441 నందు సంప్రదించాలన్నారు.

# యదేచ్ఛగా అక్రమ ఇసుక దందా...

- రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ ఇసుక తోలకాలు
- పదుల సంఖ్యల ట్రాక్టర్లతో జాతరను తలపిస్తున్న వైనం
- బంగారుగనిగా పాలేరు వాగు
- నిమ్మకునీరెత్తినట్లుగా చూస్తున్న సంబంధిత అధికారులు?



రవాలను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు ...

**కోదాడ,జూన్ 15(నినాదం న్యూస్):** కోదాడ, అనంతగిరి మండలంలో అక్రమ ఇసుక రవాణా ఇసుక వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తుంది.దీనికి తోడు అధికారులు అండదండలు ఉండడంతో మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుందని చెప్పవచ్చు. అనంతగిరి మండలంలోని కొత్తగూడెం, గొండ్రియాల, కోదాడ మండలంలోని మండలంలోని మంగలి తండా, రెడ్లకుంట గ్రామాల నుండి ఇసుక జోరుగా సాగుతోంది. ఇంత జరుగుతున్న మైనింగ్ రెవెన్యూ శాఖ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలున్నాయి. ఇసుక వ్యాపా రాన్ని అడ్డుకోవాల్సిన అధికారులే చూచి చూడనట్లు వ్యవహ రిస్తున్నారు. కోదాడ అనంతగిరి మండ లాలకు పాలేరు వాగు ఒక బంగారు గనిగా మారింది. గతంలో కురిసిన భారీ వర్షాలు నేపథ్యంలో వాగులో భారీగా ఇసుక తరలివచ్చిం ది. దీంతో అక్రమ వ్యాపారం చేసే వారు ఇదే అదునుగా భావించి ఇసు కను తోడేస్తున్నారు.కుప్పలు కుప్ప లుగా గ్రామాలలో ఏర్పాటు చేసి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అమ్ముకుం టున్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుక ధర 5000 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. దీంతో ఒక్కొక్క ట్రాక్టర్ రోజుకి మూడు నాలుగు ట్రిప్పులు వేస్తుంది. సుమారు 20 నుండి 30 ట్రాక్టర్ల మేర రోజు ఈ అక్రమ రవాణా కొనసాగిస్తున్నాయి. దీంతో వేలల్లో ఆదాయం ప్రభుత్వానికి భారీగా గండి కొడుతున్నారు. రెవెన్యూ కార్యాలయల నుండి ఎలాంటి అనుమతి లేకుండా గత కొద్ది రోజులుగా జోరు గాఇసుక రవాణా చేస్తున్నారు.అక్రమ తవ్వకాల వల్ల కాలువలు వాగులు వ్యవసాయ పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా మూలంగా భూగర్భజరాలు అడుగంటి బోర్లలో నీటిమట్టం పడిపోతుందని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకుని ఇసుక అక్రమ

### అనుమతులు లేకుండా ఇసుక రవాణా జరిపితే చర్యలు తీసుకుంటాం ..

#### కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ

ఏటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా జరిపితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే సిబ్బందికి ఆదేశాలను ఇచ్చాం. పాలేరు వాగు పరిసర ప్రాంతాలలో అనుమతులు లేకుండా ఇసుక రవాణా జరపవద్దు...

### భయాందోళనకు గురవుతున్న గ్రామస్తులు...

అధిక వేగంతో గ్రామాల మధ్య నిత్యం రద్దీగా ఉండే ప్రదేశాల్లో కూడా ఇసుక ట్రాక్టర్లు వేగంగా తిరుగుతుండడంతో గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గతంలో ఇదే క్రమంలో అధిక వేగంతో ఇసుక లోడుతో వెళ్తు ప్రమాదాలకు గురైన సంఘటనలో బోలెడు.. ఇటువంటి సంఘటనలు జరిగినా కూడా అధికారులు అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమయ్యారని వినికిడి. గ్రామంలో మళ్లీ ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తూ డంప్ లుగా ఏర్పాటు చేసుకొని ఇష్టానుసారంగా విక్రయాలు జరుగు తున్నాయి. ఇప్పటి కైనా అధికారులు స్పందించి ఇష్టానుసారంగా ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వకుండా పరిమితితో ఇసుకను రవాణా చేసేందుకు అనుమతి ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక డంపులపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సుల తనిఖీ

## 165 బస్సులకే అనుమతి మంజూరు: ఎన్విఐ వీరస్వామి




**మిర్యాలగూడ, జూన్ 15(నినాదం న్యూస్)** మిర్యాలగూడ రవాణాశాఖ పరిధిలోని 230 ప్రైవేట్ పాఠశాలల బస్సులలో 165 బస్సులకే తనిఖీ చేసి ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చినట్టు మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్. వీరాస్వామి తెలిపారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ ఇంకా 65 బస్సులు ఫిట్నెస్ పొందలేదన్నారు. ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా విద్యార్థులను తీసు కుని రొడ్డుపైకివస్తే చట్ట ప్రకారం చర్యలు, కేసులు నమోదు చేసి స్వాధీనం తీసుకుంటామని హెచ్చరించారు. బస్సుల ఫిట్నెస్ గడువు మే 15న ముగిసిందని ఆయన అన్నారు. బస్సులకు అవసరమున్న రిపేర్లు, జనరల్ సర్వీస్ ఇంజిన్ ఆయిల్, గేర్ ఆయిల్ మార్చుకుని, ఫోర్ వీల్ హబ్ సర్వీసింగ్, స్టీరింగ్, సస్పెన్సెస్, వైపర్ బ్లేడ్స్, ఎలక్ట్రికల్ సిస్టం చెక్ చేసుకుని రావాలన్నారు. విండ్ షీల్డ్ గ్లాసెస్, సైడ్ గ్లాసెస్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు ఖచ్చితంగా పాటించాలనీ డ్రైవర్లను కోరినట్టు చెప్పారు. స్పీడ్ 60 కిలో మీటర్లకు మించవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, బస్సుకు సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని కోరారు. విద్యార్థులను దించే, ఎక్కించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య...

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బూడిదగడ్డ బస్తీకి చెందిన మంద రాజేష్ (34)అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజేష్ గత 5రోజుల క్రితం జమ్మికుంటలోని అంబాల పూర్ గ్రామంలో అత్తగారింట్లో జరిగిన శుభాకార్యానికి వెళ్లాడు.అక్కడ బుధవారం కుటుంబ సభ్యులతో గొడవ జరగడంతో ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు, గమనించిన కుటుంబీకులు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.చికిత్స అందించిన వైద్యులు వైద్యచికిత్సకు అతని ఆరోగ్యం స్పందించడం లేదని ఇంటికి తీసుకువెళ్ళమని కుటుంబ సభ్యులకు సూచించారు.దీంతో వారు శనివారం బెల్లంపల్లి పట్టణం బూడిద గడ్డ బస్తీలోని అతని ఇంటికి తీసుకువచ్చిన కొంత సేపటికే రాజేష్ మృతిచెందాడని తెలిపారు.కాగా మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ పోలీసులు తెలిపారు.

# కల్నల్ సంతోష్ బాబు త్యాగం మరువలేనిది



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 15(నినాదం న్యూస్ ):** దేశం కోసం కల్నల్ బిక్కుమల్ల సంతోష్ బాబు చేసిన త్యాగం మరువలేనిదని 31 తెలంగాణ బెటాలియన్ అధికారి కల్నల్ లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంతోష్ బాబు చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి వర్ధంతి సందర్భంగా సంతోష్ బాబు సతీమణి అదనపు కలెక్టర్ సంతోషి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. దేశం కోసం పోరాటం చేసిన సంతోష్ బాబు పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. నేటి యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారిమార్గంలో నడవాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి అన్నదానం చేశారు.కార్యక్రమంలో కెప్టెన్ డా.వి.వెంకటేశులు, సుబేదార్ మేజర్ మాధవరావు, రిటైర్డ్ మేజర్ శ్రీనివాసరావు, లచ్చు నాయక్, చంద్రయ్య, నాగులు, పాలకుర్తి శేషగిరి రావు, తల్లిదండ్రులు బిక్కుమల్ల ఉపేందర్ మంజుల, తల్లాడ వెంకటేశ్వర్లు దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాల రూపకల్పన చేపట్టాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ జూన్ 15(నినాదం న్యూస్ )** ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో బకాల్వాడ జడ్పి హై స్కూల్ ను శనివారం పర్యటించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాఠశాల పరిసరాలను పరిశీలించి మంచి నీటి సమస్య ఉందని తెలియగానే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యని వెంటనే పరిష్కరించాలని సూచించారు. టాయిలెట్స్ సమస్య ఉన్నట్లుగా ఉపాధ్యాయులు తెలపడంతో సంబంధిత అధికారిని పిలిపించి అతి త్వరలోనే మరమ్మత్తు పనులు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్స్ లో కంటే అత్యధిక నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలలో ఉన్నారు. విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# అంధుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

## ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ నర్మద

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 15( నినాదం):** కరీంనగర్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బి.నర్మద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం,1వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగు మీడియంలో విద్య బోధన ఉంటుందని తెలిపారు. 6 నుంచి 14 సంవత్సరాలలోపు వయసు గల విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.జిల్లా మెడికల్ బోర్డుచే జారీ చేయబడిన సదరం సర్టిఫికెట్లో 40 నుంచి 100 శాతం అంధత్వం కలిగిన బాల బాలికలు అర్హులని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో ఉపాధ్యాయులు, , గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు అంధులను పాఠశాలలో చేర్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు.ఎంపికైన అభ్యర్థులకు ఉచిత విద్య, భోజన వసతి అందించడంతో పాటు, ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో రూపొందించిన కంప్యూటర్ శిక్షణ, వివిధ కళల్లో శిక్షణ అందించబడుతుందని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు 9494317315, 9701190124, 7396206959, 9440338424 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ

- ఘనంగా 12వ ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం.



**జగిత్యాల, జూన్ 15(నినాదం న్యూస్):** వయో వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని,జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో చట్టం పకడ్బందీగా అమలవుతున్నదని జిల్లా సంక్షేమ అధికారి బి.వాణిశ్రీ అన్నారు.శనివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో 12 వ ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ సంక్షేమ చట్టం ,పిలుపు మాస పత్రికలను జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ లు ఆవిష్కరించారు.16 మంది విశిష్ట వయో వృద్ధులను, ఆరుగురు ఉత్తమ కూతుర్లను,ఆరుగురు ఉత్తమ కుమారులను సన్మానించారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వయో వృద్ధుల కోసం భవన నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు.డివిజన్ ట్రిబ్యునల్ చైర్మన్,ఆర్డీవో పి.మధు సూదన్ మాట్లాడుతూ వయో వృద్ధులను వేధిస్తే చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే 3 నెలలకు పైగా జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుందన్నారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు వయోధికుల చట్టం పై అవగాహన సదస్సులు, కౌన్సిలింగ్ లు నిర్వహిస్తుండడం ను అభినందించారు.సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వయోధికుల కోసం జిల్లా ,డివిజన్ ,మండల కేంద్రాల్లో డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో వయోధికుల కేసుల పరిష్కారంలో ఆర్డీవోలు మధుసూదన్,ఆనంద్ కుమార్,శ్రీనివాస్‌లు రాష్ట్రంలో నెంబర్.వన్ గా నిలిచారని కొనియాడారు.

కార్యక్రమంలో సీనియర్ సిటీ జేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా కౌన్సెలింగ్ అధికారి పి.హన్మంత రెడ్డి,కోశాధికారి వెలముల ప్రకాష్‌రావు ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,సఖి కౌన్సిలర్ శారద,ఐసిఎస్ బ్యాంకు మేనేజర్ ఆలేఖ్య, సీనియర్ జర్నలిస్టు మహేష్ , ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు దోనూరి భూమా చారి, వివిధ సంఘాల ప్రతినిధులు రాజ్ గోపాల్ చారి, సింగం గంగాధర్, నలువాల హన్మాండ్లు,రామ్ చంద్రం, సింగం భాస్కర్, గంగం జలజ, పద్మ, దేవేంద్రమ్మ, బోబ్బాటి కరుణ,జిల్లా, డివిజన్ మండలాల సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల,వివిధ యువజన,మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్ బహుకరణ

**దాతృత్వం చాటుకున్న ఆర్టీసీ మెకానిక్ దంపతులు.**



**జమ్మికుంట, జూన్ 15 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ మునిసిపల్ పరిధిలోని బుడిగ జంగాల కాలనీలో గల అంగన్వాడి కేంద్రానికి ఆర్టీసీ మెకానిక్ గా పని చేస్తున్న బోడ సుదర్శన్ రాధా దంపతులు ఫ్యాన్ బహుకరణ చేశారు. ఈ సందర్భంగా ఆ దంపతులు మాట్లాడుతూ చిన్న విద్యార్థులకు అంగన్వాడి కేంద్రంలో ఫ్యాన్ లేకపోవడంతో ఇబ్బంది పడడం చూసి మా వంతు సహాయంగా ఒక సీలింగ్ ఫ్యాన్ ను బహుకరించడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగనావ్డీ టీచర్ జ్యోతిరాణి ప్రమోద్ సాగరిక సృజన పలువురు గర్భిణీలు చిన్నారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజు రాయితీ అందించాలి

**జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి వినతి పత్రం అందజేత**




**కరీంనగర్, జూన్ 15(నినాదం న్యూస్):** కరీంనగర్, జూన్ 15ప్రైవేట్ విద్యాసంస్థలలో 100శాతం ఫీజు రాయితీ అందించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలోశనివారం జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొమ్మెర తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గత కరోనా కాలం నుండి జర్నలిస్టులు ఆర్థికంగా అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నారని తెలిపారు . వచ్చిరాని లైన్ అకౌంట్లు , జీతాలతో జీవితాన్ని నెట్టుకొచ్చే ఈ పరిస్థితుల్లో పిల్లల ఫీజులు, పుస్తకాలు, బట్టలు, ఆరోగ్య సమస్యలు మరింత భారమవుతున్నాయ న్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ఆదుకోలన్నారు.ప్రైవేటు విద్యాసంస్థలలో 100 శాతం ఫీజు రాయితీ అందించాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జయందర్, చట్ల శంకర్, రాజకుమార్, సతీష్ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కలెక్టర్ బదిలి.. కొత్త కలెక్టర్‌గా అనురాగ్ జయంతి



**కరీంనగర్, జూన్ 15(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 మంది ఐ ఏ ఎస్ లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతినీ కరీంనగర్ జిల్లా పాలనాధికారిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత కలెక్టర్ పమేలా సత్పతిని బదిలీ చేశారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



**కరీంనగర్, జూన్ 15(నినాదం న్యూస్ ):** కొత్తపెల్లి మున్సిపల్ పట్టణంలోని బొల్లబత్తిని వెంకటేశం తండ్రి పేరు ఆనందం కొత్తపెల్లి మున్సిపల్ పట్టణానికి చెందిన ఇతను సిరిసిల్లలో చేనేత కార్మికులుగా పనిచేయుచున్నాడు. గత ఆరు నెలల నుండి పనిలేక మనస్తాపం చెంది, కొత్తపెల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇతనికి భార్య ఒక కుమారుడు కూతురు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందుల వలన మనస్థాపం చెందడం జరిగింది. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది ఆ కుటుంబానికి వెంటనే తగిన న్యాయం చేయాలని ఆర్థికంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవడం తోపాటు, ఆ కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాల్సిందిగా కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పీఎం కిసాన్ యోజన రైతులకు ఓ వరం...

- 18న వారణాసిలో ప్రధాని మోదీ కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం
- జమ్మికుంట కెవికె ప్రోగ్రామ్‌కు కేంద్రమంత్రి సోమన్న
- రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొనండి
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, జూన్ 15( నినాదం న్యూస్):** రైతులకు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన ఓ వరం లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.ఈనెల 18న ప్రధాని మోదీ కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం నేపథ్యంలో జమ్మి కుంట కృషి విజ్ఞాన కేంద్రంలో వర్చువల్‌గా జరిగే ప్రోగ్రాం ఏర్పాట్లను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆయన పరిశీలిం చారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 18న వారణాసిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్న కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వర్చువల్ గా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయనీ తెలిపారు. ఇట్టి ప్రోగ్రాం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర జల, రైల్వే సహాయక మంత్రి వి సోమన్న హాజరవుతారని తెలిపారు. జమ్మికుంటలో జరగబోయే కార్యక్రమాన్ని రైతులందరూ విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ముఖ్యంగా 17వ విడుత కిసాన్ సమ్మాన్ నిధి యోజన నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇన్స్టాల్మెంట్ కు సంబంధించిన ఫైల్ పైనే మూడోసారిగా ప్రధానమంత్రి మోడీ సంతకం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు...ప్రస్తుతం ఖరీఫ్ సమయం ప్రారంభం కావడంతో రైతులకు పెట్టుబడికి ఇది బాగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్లు రావు, ప్రభాకర్, అనిల్ ప్రశాంతి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జిల్లా కిషన్ మోర్చా మాదుగుల సమ్మిరెడ్డి, జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, పల్లపు రవి, దొంతల రాజకుమార్, పరిపెల్లి కొండల్ రెడ్డి, కైలాసకోటి గణేష్, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, ఇటుకల స్వరూప, భీమిలి కిషన్ రావు, మోడం రాజు, గిరవని విజేందర్, మేక సుధాకర్ రెడ్డి, రాచపల్లి ప్రశాంత్, గర్రెపల్లి నిరుపా రాణి, దేవులపల్లి నవీన్, బచ్చు శివకుమార్,రాపర్తి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాల మోత... తల్లిదండ్రులకు ఫీజుల వాత...

**అన్నం ప్రవీణ్ , కాకతీయ యూనివర్సిటీ లా విద్యార్థి**



**జమ్మికుంట, జూన్ 15( నినాదం న్యూస్):** ప్రభుత్వ నిబంధనలను జీవోలను పెడచెవిన పెడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులను తల్లిదండ్రులను తీరని నష్టానికి గురిచేస్తున్నాయని జమ్మికుంట మండల విద్యాధికారికి కాకతీయ యూనివర్సిటీ లా విద్యార్థి అన్నం ప్రవీణ్ పిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యా కమిటీ సమక్షంలో ఫీజులను నిర్ణయించాలి తప్ప, లాభార్జనే ధ్యేయంగా, వారి ఇష్టారాజ్యంగా ఫీజులు నిర్ణయించారు అన్నారు.. ఈ ప్రైవేట్ విద్యా సంస్థలు., ప్రభుత్వ అనుమతి లేకుండా సీబీఎస్ఈ, ఐఐటి, మెడికల్, ఫౌండేషన్ కరికులం అంటూ ప్రచారాలు నిర్వహిస్తూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షింపజేస్తూ వారి పాఠశాలలో చేర్చుకొని కనీస ప్రమాణాలు పాటించకుండా అర్హత లేని సిబ్బందిచే బోధిస్తూ నాణ్యతలేని విద్యను విద్యార్థులకు అందిస్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.. ప్రైవేటు విద్యా సంస్థలు బుక్ స్టాల్ లతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని విద్యార్థులకు నష్టం చేసే ప్రయత్నాన్ని వెంటనే ఆపాలని తెలియజేశారు.. విద్యార్థుల పీజు దగ్గ నాణ్యమైన విద్య, అందించే మౌలిక సదుపాయాలు లేవని ప్రశ్నించారు.. కాలం చెల్లిన పాఠశాల వ్యాన్లను ఉపయోగిస్తూ అనుభవం లేని డ్రైవర్లను నియమించి ఆ వ్యాన్లలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. విద్యా హక్కు చట్టాన్ని ప్రైవేటు విద్యాసంస్థలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులకు అందించాల్సినటువంటి ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగులు, హెచ్ఐవి, బాధిత వర్గాల విద్యార్థులకు25% పాఠశాల కోటాలో ఉచిత విద్యను అందించాల్సి ఉన్న ఎందుకు అందించడం లేదని తక్షణమే దానిమీద వివరణ ఇవ్వాలని అడిగారు..ప్రభుత్వ జీవోలను పాటించేలా ప్రభుత్వ నిబంధనలను ఆచరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.. ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నటువంటి ప్రైవేటు పాఠశాలల మీద చర్యలు తీసుకోకపోతే తదుపరి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లు అన్నం ప్రవీణ్ తెలిపారు..ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ లా విద్యార్థి బిజిగిరి శ్రీకాంత్, గైకోటి రాజు, బుడిగే శ్రీకాంత్, కారింగుల రాజేందర్, పచ్చిమట్ల భాను, దిలీప్, పోతరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జూన్ 15(నినాదం న్యూస్) :** యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాథాశ్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గంలో ఇంచార్జ్ మహమ్మద్ సజ్జు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు సజ్జు మాట్లాడుతూ నిజాయితీకి నిలువెత్తు రూపం, అపర చాణక్యుడు, పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో తెలంగాణ ప్రజల సమస్యపై గళమెత్తి, తెలంగాణ ప్రజా పాలనకు దోహదపడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా అనాథ శ్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు జరపడం సంతోషంగా ఉందన్నారు.అంతేకాకుండా కేక్ కటింగ్,స్వీట్లు, పండ్లు, చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని ఆయన అన్నారు. ఉపముఖ్యమంత్రి కాకుండా ఇంకా ఉన్నత స్థాయి పదవులు చేకూర్చాలన్నారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, టౌన్ ప్రెసిడెంట్ సుంకరి రమేష్, ఎండి రంజాన్, యాట్ల అశోక్, దొడ్డే నవీన్,సతీష్ రెడ్డి, అశోక్, సంపత్, ఉడుత వెంకటేష్, మహేష్ ,అంజిరెడ్డి, అఫ్రోజ్, రోమాల రాజు కుమార్, మైస సురేష్, ఫయాజ్, సల్లు బాబా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నిందితున్ని కఠినంగా శిక్షించాలి

**ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి**




**కరీంనగర్, జూన్ 15(నినాదం న్యూస్):** పెద్దపెల్లి జిల్లాలోని కాట్నపల్లి గ్రామంలో ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ లోని స్థానిక కమాన్ చౌరస్తా వద్ద ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి మాట్లాడుతూ తల్లి పక్కలో నిద్రిస్తున్న పాపని ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం ఒళ్ళు జలదరించిందని అన్నారు. ఆడది అర్ధరాత్రి ఒంటరిగా నడిచినప్పుడు నిజమైన స్వతంత్రం వచ్చినట్టు అన్నారు, కానీ ఈరోజు పట్ట పగలు కూడా రోడ్ల మీద తిరిగే పరిస్థితి లేదని, తల్లి పక్కలో నుండి కూడా ఎత్తుకెళ్లడం చూస్తే రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత నీచాతి నీచానికి ఒడిగట్టిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని, సంఘటనలు జరిగినప్పుడే సానుభూతి పర్యటనలు చేసి చేతులు దులుపుకో వడం కాదని, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా కఠినంగా శిక్షించాలి, ఇంకోసారి ఇలాంటి దుశ్చర్యలు చేయకుండా భయపడే రీతిగా శిక్షలు ఉండాలని అన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా ఇలాంటి దుర్ఘటన జరగడం చూస్తుంటే మహిళలకు రక్షణ కరువైందని, పిల్లల్ని ఇంకా ఏ విధంగా పెంచాలని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల డ్రెస్సింగ్ ని చూసే పురుషులు రెచ్చిపోతారు అనే సన్నాసులు అభం శుభం ఎరగని చిన్నారి పైన అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనపై ఏ విధంగా సమాధానం చెప్తారని ప్రశ్నించారు. నేటి సమాజంలో మహిళల్ని సరుకుగా మార్చి, డబ్బులు దండుకునే కార్పొరేట్ వ్యవస్థ మారాలని, వారికి కొమ్ముకాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ గోడగా నిలుస్తూ కఠిన చట్టాలు అమలు చేసినప్పుడే ఇలాంటి దుర్ఘటనలు పునరావృత్తం కావని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ద్యావా అన్నపూర్ణ,చేని రోజా,గాలి పెల్లి స్వరూప, భూస్వారపు రజిత, ఉప్పునేటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్ బహుకరణ

**దాతృత్వం చాటుకున్న ఆర్టీసీ మెకానిక్ దంపతులు.**



**జమ్మికుంట, జూన్ 15 (నినాదం న్యూస్)** హుజురాబాద్ మునిసిపల్ పరిధిలోని బుడిగ జంగాల కాలనీలో గల అంగన్వాడి కేంద్రానికి ఆర్టీసీ మెకానిక్‌గా పనిచేస్తున్న బోడ సుదర్శన్ రాధా దంపతులు ఫ్యాన్ బహుకరణ చేశారు. ఈ సందర్భంగా ఆ దంపతులు మాట్లాడుతూ చిన్న విద్యార్థులకు అంగన్వాడి కేంద్రంలో ఫ్యాన్ లేకపోవడంతో ఇబ్బంది పడడం చూసి మా వంతు సహాయంగా ఒక సీలింగ్ ఫ్యాన్ ను బహుకరించడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జ్యోతిరాణి ప్రమోద్ సాగరిక సృజన పలువురు గర్భిణీలు చిన్నారులు పాల్గొన్నారు.


## పారమితలో పునఃప్రారంభ స్వాగత సభ



**కరీంనగర్, జూన్ 15(నినాదం న్యూస్):** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఘనంగా నూతన విద్యా సంవత్సర పునఃప్రారంభ సమావేశాన్ని పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. వేసవి సెలవులకు ఆనందోత్సాహాలతో ముగింపు పలికిన విద్యార్థులు నూతన విద్యాసంవత్సరానికి తిరిగి రావడంతో మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాల ప్రాంగణం విద్యార్థుల ఆనందోత్సాహాలతో కళకళలాడింది.పాఠశాలపునఃప్రారంభ సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులను స్వాగతించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రార్థనా సమావేశాన్ని నిర్వహించారు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇ.ప్రసాదరావు మాట్లాడుతూ, విద్య గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. కొత్త విద్యాసంవత్సరంలో విధ్యార్థిని, విధ్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు, సలహాలు సూచనలను విద్యార్థులకు వివరిస్తూ నూతన విద్యాసంవత్సరంలో అడుగుపెడుతున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉత్సాహపరిచే ఆటలు, పాటలు మరియు నృత్యాలు, ప్రేరణాత్మక ప్రసంగాలు, విద్యార్థులలో నూతనోత్సాహాన్ని నింపి, రాబోయే విద్యా సంవత్సరానికి శుభారంభం పలికింది.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, టి.యస్.వి.రమణ, వి.యు.యం.ప్రసాద్, హన్మంత రావు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్ సమన్వయకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి**



**కరీంనగర్, జూన్ 15(నినాదం న్యూస్):** తెలంగాణ క్రీడా పాఠశాల హాకింపేట, ప్రాంతీయ క్రీడ పాఠశాల కరీంనగర్ ,అదిలాబాద్ పాఠశాలల్లోకి 4వ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు .మూడో తరగతిలో పాస్అయి 4తరగతిలో ప్రవేశా లు పొందేటువంటి విద్యార్థులు దరఖాస్తులు చేసుకో వాలన్నారు. ఈవిధానం 3స్థాయిలలో జరుగుతుందని తెలిపారు. మొదటగా మండల స్థాయిలో7 ఈవెంట్‌లలో పోటీలు నిర్వహిస్తారు. ఇందులో అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయిలో పోటీలలో పాల్గొంటారు జిల్లాస్థాయిలో అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొంటారు .రాష్ట్ర స్థాయిలో ఎంపికైన విద్యార్థులని పైన పేర్కొన బడిన పాఠశాలలో ప్రవేశాలు కల్పించడం జరుగుతుంది.మండల స్థాయి ఎంపిక పోటీలు జూన్ 21 నుండి 25వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది మండల స్థాయిలో పాల్గొన్నదలచిన విద్యార్థులు ఆయా మండలాలలోని ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించాలి. జిల్లా స్థాయి ఎంపిక పోటీలు జూన్ 27వ తేదీన ఉదయం 8:00 గంటల నుండి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ ఎంపిక పోటీలలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు జనన ధృవీ కరణ పత్రం 01.09.2015 నుండి 31.08.2016 మధ్య జన్మించిన వారే ఉండాలి. 4తరగతి చదువుతున్న స్టడీ సర్టిఫికేట్ తీసుకొని రగలరు. అర్హత గల విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## మెరిట్ స్కాలర్షిప్‌కు ఎక్లాస్ పూర్ విద్యార్థుల ఎంపిక


MD. సనా

**జమ్మికుంట, జూన్ 15 (నినాదం న్యూస్):** పేద పిల్లలను ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టబడిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు సైదాపూర్ మండలంలోని ఎక్లాస్ పూర్ ఉన్నత పాఠశాలకు చెందిన మహమ్మద్ సాదియా, మమ్మద్ సనాలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్టా రవీంద్ర చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు సంవత్సరానికి 12000 ల రూపాయలు చొప్పున ఉపకార వేతనంగా అందుతుందని వారు పేర్కొన్నారు. 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఈ ప్రతిభా పరీక్షలో సాదియా సనాలు తమ ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులుగా స్కాలర్షిప్ కు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు సంపత్ రెడ్డి, అశోక్ రెడ్డి, సత్యనారాయణ, ప్రవీణ్,,మధు కుమార్ ,జస్బీర్ సింగ్, వేణుగోపాల శర్మ తదితరులతో పాటు తల్లిదండ్రులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## పసిబిడ్డపై అఘాయిత్యం.. హత్య అమానుషం

**నిందితుడిని కఠినంగా శిక్షించాలి**

**దొగ్గలి శ్రీధర్ సమాచార హక్కు రాష్ట్ర అధ్యక్షులు**



**కరీంనగర్, జూన్ 15(నినాదం న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో ఆరేండ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి, హత్య చేసిన సంఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. నాగరిక సమా జంలో ఇట్లాంటి దారుణమైన సంఘటనలు మానవత్వానికే సిగ్గుచేటు. పసిబిడ్డల ప్రాణంతీసే ఉన్మాద ఆలోచనలనకు మన సమాజంలో చోటులేదు. ఇంత దారుణానికి పాల్పడిన మానవ మృగాన్ని పోలీసులు అరెస్టు చేశారు. సాధ్యమైనంత వేగంగా దర్యాప్తు పూర్తిచేసి, దుర్మార్గుడికి కఠినమైన శిక్షపడేలా చూడాలని పోలీసు అధికారులను కోరుతున్నాను. చిన్నారి తల్లిదండ్రులను నా సానుభూతి తెలియజేస్తున్నాను. ఆ కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిది. వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉండాలని మనవి చేసుకుంటున్నాము.



# ఫ్రిజ్‌లో నీళ్లు... తాగుతున్నారా?

## ఒక్క నిమిషం ఆలోచించండి!

*ఎండాకాలం వచ్చిందంటే చాలు ఫ్రిజ్‌లో వాటర్ బాటిల్స్‌తో నింపేస్తారు. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు మాటిమాటికి చల్లటి నీరు తాగి గొంతును తడుపుకుంటుంటారు. చల్లటి నీళ్లు తాగడం వల్ల తాత్కాలిక ఉపశమనం లభిస్తుంది కానీ.. దీర్ఘకాలికంగా చాలా రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..*



ఆహారం తిన్న వెంటనే చల్లటి నీటిని తాగడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం వల్ల జీవక్రియపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. తద్వారా రోగ నిరోధక శక్తి కూడా తగ్గిపోతుంది.



చల్లటి నీళ్లు గుండెలోని వాగస్ నరాలపై ప్రభావం చూపిస్తుంది. దీని ద్వారా గుండె పనితీరు నెమ్మదిస్తుంది.. హృదయ స్పందన రేటును తగ్గిస్తుంది. ఫలితంగా గుండెపోటు వచ్చే ఛాన్స్ కూడా ఉంటుంది. అందుకే హృద్రోగులు చల్లటి నీళ్లకు దూరంగా ఉండటమే మంచిదని వైద్యులు సూచిస్తుంటారు.




ఎండలో బయటకు వెళ్లి వచ్చిన వెంటనే చల్లటి నీరు తాగితే వెన్నెముకలోని నరాలు చల్లగా అవుతాయి. దీని ప్రభావం మెదడుపై పడుతుంది. తద్వారా తలనొప్పి వచ్చే అవకాశం ఉంది.



బరువు తగ్గాలని అనుకునేవారు చల్లటి నీటికి దూరంగా ఉండటం మంచిది. చల్లటి నీరు తాగడం వల్ల శరీరంలోని కొవ్వును కరిగించడం కష్టమవుతుంది. పైగా కొవ్వు మరింత బలంగా మారడంతో అంత ఈజీగా బరువు తగ్గలేరు.



చల్లటి నీళ్లు తాగడం వల్ల మలబద్ధకం, గ్యాస్ట్రిక్ సమస్యలు కూడా వస్తాయి. దీనివల్ల కడుపు నొప్పి వస్తుంది.



చల్లటి నీరు తాగితే చిగుళ్ల నొప్పి వస్తుంది. దంతాలు వదులుగా మారే అవకాశం ఉంది. చల్లటి నీటిని తాగడం వల్ల గొంతులోని రక్షిత పొరపై ప్రభావం పడుతుంది.



ఫ్రిజ్‌లోని నీటిని తాగడం వల్ల జలుబు చేసే అవకాశం ఉంటుంది. కొంతమందికి శ్వాసకోశ సమస్యలు కూడా ఎదురవుతాయి. వీటితో పాటు గొంతు ఇన్‌ఫెక్షన్స్ వస్తాయి.

# అవని

## మీ డైలీ డైట్‌లో స్వీట్ కార్న్ ఉంటే..

### ఈ అనారోగ్యాలను ఆమడ దూరం పెట్టొచ్చు..!


స్వీట్ కార్న్..! కాలాలతో సంబంధం లేకుండా ఏడాదిలోని అన్ని సీజన్‌లలో ఈ తియ్యటి మక్కజొన్నలు లభిస్తాయి. ఈ మక్కజొన్నలను పచ్చివిగా తిన్నా, ఉడకబెట్టుకుని తిన్నా, ఇతర పదార్థాలతో కలిపి వండుకుని తిన్నా రుచిగా ఉంటాయి. రుచికి మాత్రమే కాదు, ఈ మక్కజొన్నలతో తయారు చేసుకునే పదార్థాలు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. అందుకే మీ డైట్‌లో స్వీట్ కార్న్ ఉంటే ఎన్నో ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకుందాం..

స్వీట్ కార్న్‌తో లాభాలు



1. తియ్యటి మక్కజొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్‌లు పెద్ద మొత్తంలో ఉంటాయి. ఇవి క్యాన్సర్‌కు కారణమయ్యే ఫ్రీరాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ముఖ్యంగా బ్రెస్ట్, లివర్ క్యాన్సర్‌కు చెక్ పెట్టడంలో యాంటీ ఆక్సిడెంట్స్ కీలక పాత్ర పోషిస్తాయి.
2. ఇక స్వీట్‌కార్న్ అంటేనే ఫైబర్‌కు చిరునామాగా చెప్పవచ్చు. వీటిలో ఉండే పీచు పదార్థం జీర్ణక్రియను మెరుగుపర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. మలబద్ధకం, పైల్స్‌తో బాధపడుతున్న వారికి ఈ స్వీట్‌కార్న్ మంచి పరిష్కారమని చెప్పవచ్చు.
3. స్వీట్‌కార్న్‌లలో ఉండే విటమిన్-సి, కెరోటినాయిడ్స్, బయోఫ్లెవనాయిడ్స్ గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. వీటిలో ఉండే విటమిన్ బి-12, ఐరన్, ఫోలిక్ యాసిడ్‌లు రక్తహీనతకు చెక్ పెడుతాయి.
4. అదేవిధంగా తియ్యటి మక్కజొన్నల్లోని ఫాస్ఫరస్, మెగ్నీషియం, మ్యాంగనీస్, ఐరన్, కాపర్, జింక్ వంటి ఖనిజాలు.. ఎముకలు, కిడ్నీల పనితీరు మెరుగుపడేలా చేస్తాయి.
5. నిత్యం ఒత్తిళ్లతో పనిచేసే వారికి స్వీట్ కార్న్ మంచి మందులా పనిచేస్తుంది. అందులో ఉండే ఫినోలిక్ ఫైటో కెమికల్స్ హైపర్ టెన్షన్‌ను తగ్గించడంలో బాగా పనిచేస్తాయి.
6. స్వీట్ కార్న్‌లు చాలా వేగంగా జీర్ణమవుతాయి. అందువల్ల శరీరానికి తక్షణమే కావాల్సినంత శక్తి వస్తుంది. అందువల్ల స్వీట్‌కార్న్‌ను ప్రతిరోజూ కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకుంటే ఆరోగ్యం ఆహ్లాదకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# జింక్ లోపంతో ఇమ్యూనిటీ ఇబ్బందులు




శరీరంలో పలు కీలక విధులను నిర్వర్తించడంలో అత్యవసర పోషకం జింక్ అత్యంత అవసరం. జింక్ పలు మొక్కలు, జంతు సంబంధిత ఆహారాల్లో సహజంగా లభిస్తుంది. జింక్ సరైన రీతిలో శరీరానికి అందితే రోగనిరోధక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు గాయాలు సత్వరమే మానతాయి. చర్మ ఆరోగ్యం మెరుగవడం, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు కణాల వృద్ధిలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది. పాల ఉత్పత్తులు, గుడ్లు, తృణధాన్యాలు, చేపలు, నట్స్, మాంసం, పప్పుధాన్యాలు, కొన్ని కూరగాయల్లో జింక్ సమృద్ధిగా లభిస్తుంది. జింక్ రోజువారీ అవసరాలకు తగినంతగా తీసుకోకుంటే ఆరోగ్యంపై పెనుప్రభావం చూపుతుంది. జింక్ లోపంతో తలెత్తే లక్షణాలను, లోపాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచనలు పాటిస్తూ జింక్‌తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. రోజూ జింక్ ఎంత పరిమాణంలో తీసుకోవాలి..! నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం పురుషులు రోజుకు 11ఎంజీ, మహిళలు 8ఎంజీ చొప్పున రోజుకు జింక్‌ను తీసుకోవాలి. గర్భిణులు, పాలిచ్చే తల్లులు 11ఎంజీ, 12ఎంజీ తీసుకోవాలి.

జింక్ లోపిస్తే తలెత్తే లక్షణాలు.. జుట్టు ఊడిపోవడం, గాయాలు త్వరగా మానకపోవడం, లైంగికాసక్తి సన్నగిల్లడం, నిస్సత్తువ, డయేరియా, కంటిచూపు సమస్యలు

# అరటిపువ్వు వడ : కావలసిన పదార్థాలు



**అరటి పువ్వు:** ఒక కప్పు, శనగపప్పు: ఒక కప్పు, పచ్చిమిర్చి: నాలుగు, ఉల్లిగడ్డ: ఒకటి(పెద్దది), వెల్లుల్లి రెబ్బలు: నాలుగు, అల్లం: అంగుళం ముక్క, జీలకర్ర, సోంపు: ఒక టీస్పూన్ చొప్పున, కరివేపాకు: రెండు రెబ్బలు, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం...** శనగపప్పును కడిగి నాలుగు గంటలపాటు నానబెట్టాలి. అరటిపువ్వును ఒలిచి అరగంటపాటు ఉప్పునీళ్లలో నానబెట్టి చిన్నగా తరిగి పెట్టుకోవాలి. మిక్సీ జార్‌లో శనగపప్పు, పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, అల్లం, జీలకర్ర, సోంపు, ఉప్పు వేసి కాస్త బరకగా గ్రైండ్ చేయాలి. పప్పు మిశ్రమాన్ని గిన్నెలో వేసి చిన్నగా తరిగిన ఉల్లిగడ్డ, అరటిపువ్వు, కరివేపాకు వేసి బాగా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడయ్యాక పప్పు మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని అరచేతిలో వడల్లా ఒత్తుకుని దోరగా కాల్చుకుంటే అరటిపువ్వు వడలు సిద్ధం.

# నినాదం మార్కెట్

## కొనకుండానే కన్నీళ్లు పెట్టిస్తున్న ఉల్లి ధరలు..



దేశంలో ఉల్లి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా పెరుగుతున్న ఉల్లి ధరలు.. కొనే ముందే కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం ఉల్లి సరఫరా తక్కువగా ఉండటమేనని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఉల్లిని ఉత్పత్తి చేసే అగ్ర గామి రాష్ట్రమైన మహారాష్ట్రలో కరువు పరిస్థితుల కారణంగా ఉత్పత్తిలో లోటు ఉందని చెబుతున్నారు. దీంతో దేశంలో గత రెండు వారాలలో ఉల్లి ధరలు 30 నుంచి 50 శాతం పెరిగాయి. ఈ క్రమంలోనే కొందరు వ్యాపారులు ఉల్లిని నిల్వ చేసి.. ధరలు మరింతగా పెరిగేలా చేస్తున్నారని, అలా ధరలు పెరిగిన తర్వాత అమ్ముకోవాలని చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ధరల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. హైదరాబాద్‌లో ఉల్లిపాయల ధరల విషయానికి వస్తే.. రిటైల్ ధర సుమారు 25 శాతం, హోల్‌సేల్ ధర 15 శాతం పెరిగింది. ఏడాది క్రితం ఉల్లి రిటైల్ ధరలు కిలో రూ. 20 ఉండగా.. హోల్ సేల్ ధర క్వింటాల్‌కు రూ. 1,581.97 గా ఉంది. ప్రస్తుతం రిటైల్ ధరలు కిలోకు రూ. 40 నుంచి రూ. 50 మధ్య ఉంది. ఒక నెల క్రితం ఉల్లి కిలో ధర రూ. 20 నుంచి రూ. 30 వరకు ఉంది. నెల రోజుల వ్యవధిలోనే ఉల్లి ధరలు భారీగా పెరిగాయి. అయితే, జూన్ 17న బక్రీద్ నేపథ్యంలో ఉల్లిపాయలకు దేశీయంగా భారీ డిమాండ్ ఉందని వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు.. సెప్టెంబరు, అక్టోబరు వరకు కొత్త ఖరీఫ్ పంట చేతికి వచ్చే అవకాశం లేక పోవడంతో ఉల్లి కిలో రూ. 50 నుంచి రూ. 60 దాట వచ్చని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇక, దేశంలోని ఉల్లిలో 42 శాతానికిపైగా ఉత్పత్తి చేసే మహారాష్ట్ర.. తీవ్రమైన కరువు పరిస్థితుల కారణంగా ఉత్పత్తిలో 15 నుంచి 20 శాతం తగ్గుదలని చవి చూసింది. మహారాష్ట్రలోని 27 జిల్లాలలో 20 నుంచి 45 శాతం వరకు లోటు వర్షపాతాన్ని ఎదుర్కొన్నాయని గణంకాలు సూచిస్తున్నాయి.

# కీలక మైలురాయి దాటేసిన టాటా నెక్సాన్..




టాటా మోటార్స్ సబ్-4 మీటర్ కంపాక్ట్ ఎస్‌యూవీ టాటా నెక్సాన్ మరో మైలురాయిని చేరుకున్నది. ఇప్పటి వరకూ ఏడు లక్షల యూనిట్లు విక్రయించింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా టాటా మోటార్స్ డీలర్లు, షోరూమ్‌ల వద్ద ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టాటా నెక్సాన్ (మోడల్, వేరియంట్ ఆధారంగా) కార్లను బుక్ చేసుకుని డెలివరీ కోసం వేచి చూస్తున్న వారికి రూ.లక్ష వరకూ బెనిఫిట్లు కల్పిస్తున్నది. ఈ బెనిఫిట్లు ఈ నెలాఖరు వరకూ కార్లు బుక్ చేసుకున్న వారికీ వర్తిస్తాయి. టాటా నెక్సాన్ నాలుగు వేరియంట్లు - స్మార్ట్, ప్యూర్, క్రియేటివ్, ఫియర్‌లెస్ వేరియంట్లలో లభిస్తుంది. టాటా నెక్సాన్ డార్క్ ఎడిషన్ వర్షన్ మోడల్ క్రియేటివ్, ఫియర్‌లెస్ వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. కస్టమర్లకు టాటా నెక్సన్ కారు ఏడు రంగుల్లో అందుబాటులో ఉంటుంది. టాటా నెక్సాన్ కారు రెండు ఇంజిన్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది. 1.2 లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజిన్, 1.5 లీటర్ల డీజిల్ ఇంజిన్ ఆప్షన్లలో లభిస్తుంది. 1.2 లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజిన్ గరిష్టంగా 118 బీహెచ్పీ విద్యుత్, 170 ఎన్ఎం టార్క్ వెలువరించడం తోపాటు 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 7-స్పీడ్ డ్యుయల్ క్లచ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది. డీజిల్ ఇంజిన్ గరిష్టంగా 113 బీహెచ్పీ విద్యుత్, 260 ఎన్ఎం టార్క్ వెలువరించడంతోపాటు 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లలో లభిస్తుంది. 2017 సెప్టెంబర్ 21న తొలిసారి టాటా నెక్సాన్ కారును భారత్ మార్కెట్లో ఆవిష్కరించారు. 2023 సెప్టెంబర్ లో టాటా నెక్సాన్ ఫేస్ లిఫ్ట్ కారు మార్కెట్లోకి తీసుకొచ్చింది టాటా మోటార్స్.

# ఆరోగ్య బీమా రంగంలోకి అడుగు పెట్టనున్న ఎల్ఐసీ..

## ప్రైవేటు కంపెనీల ద్వారా కొనుగోలు!




దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ, ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఇప్పుడు ఆరోగ్య బీమా రంగంలోకి అడుగుపెట్టేందుకు యోచిస్తోంది. నివేదిక ప్రకారం.. ఎల్ఐసీ ఒక ప్రైవేట్ బీమా కంపెనీని కొనుగోలు చేసే అవకాశం ఉంది. దీనికి సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. ప్రభుత్వం తరపున అయినా నిబంధనలు మార్చాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం, జీవిత బీమా, సాధారణ బీమా, ఆరోగ్య బీమా సేవలను అందించడానికి సమగ్ర లైసెన్స్‌ను పొందేందుకు ఒకే బీమా కంపెనీ అనుమతించబడకపోవడమే రూల్ మార్పుకు కారణం. ఆరోగ్య బీమా కోసం ప్రత్యేక లైసెన్స్ అవసరం. అందుకే ఐఆర్‌డీఏఐలో ఈ నిబంధనలో కొంత సడలింపు ఉంటుందని భావిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో బీమా రంగాన్ని బలోపేతం చేసేందుకు ఎంపీ జయంత్ సిన్హా నేతృత్వంలోని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కొన్ని సూచనలు చేసింది. అందులో, ఒకే సంస్థ క్రింద జీవిత, సాధారణ లేదా ఆరోగ్య బీమా సేవలను అందించడానికి సమగ్ర లైసెన్సింగ్ చేయవచ్చు. ఎల్ఐసీ అనేది జీవిత బీమా సంస్థ. అగ్నిమాపక, ఇంజనీరింగ్ మొదలైన సాధారణ బీమా రంగానికి అవసరమైన నైపుణ్యం లేదు. అయితే ఆరోగ్య బీమా సేవలను అందించవచ్చని ఎల్ఐసీ చైర్మన్ సిద్ధార్థ మొహంతి గత నెలలో తెలిపారు. ఇప్పుడు ఆ విషయంలో తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. భారతదేశంలో 28 ఆరోగ్య బీమా కంపెనీలు ఉన్నాయి. వీటిలో ఐదు నుండి ఏడు స్టాండ్ అలోన్ ఉన్నాయి. అంటే పూర్తి ఆరోగ్య బీమా కంపెనీలు. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్, ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్, గెలాక్సీ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్, నారాయణ హెల్త్ ఇన్సూరెన్స్, మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్, నివా బూ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలు స్వతంత్ర ఆరోగ్య బీమా కంపెనీలు. వీటిలో ఒక కంపెనీని కొనుగోలు చేయడం ద్వారా ఎల్ఐసీ ఆరోగ్య బీమా విభాగంలోకి ప్రవేశించవచ్చని చెబుతున్నారు.

# మేలో ఈక్విటీ ఫండ్స్ హవా..!

**రూ. 34,697 కోట్ల పెట్టుబడులు - సిప్ పెట్టుబడులకు ఇన్వెస్టర్ల క్యూ**

**న్యూఢిల్లీ:** గత నెలలో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్(ఎంఎఫ్‌లు)కు ఇన్వెస్టర్లు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. దీంతో సరికొత్త రికార్డ్ నెలకొల్పుతూ మే నెలలో రూ. 34,697 కోట్ల పెట్టుబడులు ప్రవహించాయి. ఏప్రిల్‌తో పోలిస్తే ఇది 83 శాతం అధికంకాగా.. అప్పుడప్పుడూ మార్కెట్లో నమోదైన దిద్దుబాట్లు ఇన్వెస్టర్లు కొనుగోళ్లు చేపట్టేందుకు అవకాశాలను కల్పించాయి. ఇన్వెస్టర్లు ప్రధానంగా థిమాటిక్ ఫండ్స్‌పట్ల ఆకర్షితులైనట్లు దేశీ ఎంఎఫ్ అసోసియేషన్(యాంఫీ) పేర్కొంది. ఈ బాటలో క్రమబద్ధ పెట్టుబడి పథకాల(సిప్)కు సైతం రూ. 20,904 కోట్ల పెట్టుబడులు లభించినట్లు వెల్లడించింది. ఇది కూడా సరికొత్త రికార్డ్‌కావడం గమనార్హం!

హెచ్చుతగ్గుల్లోనూ ఇటీవల మార్కెట్లలో ఆటుపోట్లు కొనసాగినప్పటికీ ఇన్వెస్టర్లు ఈక్విటీలపట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేసినట్లు భారీ పెట్టుబడులు తెలియజేస్తున్నాయి. వెరసి ఈక్విటీ ఫండ్స్‌లోకి వరుసగా 39వ నెలలోనూ నికరంగా పెట్టుబడులు ప్రవేశించాయి. ఏప్రిల్‌లో సిప్ పెట్టుబడులు రూ. 20,371 కోట్లుగా నమోదయ్యాయి. దీంతో వరుసగా రెండో నెలలోనూ సిప్‌లో రూ. 20,000 కోట్ల పెట్టుబడులు నమోదయ్యాయి.

ప్రధానంగా రిటైల్ ఇన్వెస్టర్లు సిప్‌లో ఇన్వెస్ట్ చేసే సంగతి తెలిసిందే. ఇక మొత్తంగా ఎంఎఫ్ పరిశ్రమకు మే నెలలో రూ. 1.1 లక్ష కోట్ల పెట్టుబడులు ప్రవహించాయి. ఏప్రిల్‌లో ఇవి రూ. 2.4 లక్షల కోట్లుకావడం గమనార్హం! ఫలితంగా ఎంఎఫ్ పరిశ్రమ నిర్వహణలోని ఆస్తులు(ఏయూఎం) ఏప్రిల్‌లో నమోదైన రూ. 57.26 లక్షల కోట్ల నుంచి మే చివరికల్లా రూ. 58.91 లక్షల కోట్లకు బలపడింది.

**స్మాల్ క్యాప్స్ జోరు....** చిన్న షేర్ల(స్మాల్ క్యాప్స్) విభాగం మే నెలలో 23 శాతం వృద్ధితో రూ. 2,724 కోట్ల పెట్టుబడులను అందుకుంది. అయితే లార్జ్‌క్యాప్ ఫండ్స్‌కు రూ. 663 కోట్లు మాత్రమే లభించాయి. అంటే ప్రత్యేకించిన, అధిక రిటర్నులు అందించే అవకాశాలకు ఇన్వెస్టర్లు ప్రాధాన్యత ఇస్తున్నారు. దీర్ఘకాలంగా మార్కెట్లలో అప్‌ట్రెండ్ కొనసాగుతుండటంతో మధ్యమధ్యలో వస్తున్న దిద్దుబాట్లను ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు అవకాశాలుగా వినియోగించుకుంటున్నట్లు మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ఇండియా రీసెర్చ్ మేనేజర్ హిమాన్షు శ్రీవాస్తవ తెలియజేశారు. కొటక్ మహీంద్రా ఏఎంసీ సేల్స్ నేషనల్ హెడ్ మనీష్ మెహతా సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మళ్లీ ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదన్న అంచనాలు సైతం ఇన్వెస్టర్లకు ప్రోత్సాహాన్నిస్తున్నట్లు శ్రీవాస్తవ పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టనుందన్న అంచనాలు మార్కెట్లలో మరింత ర్యాలీకి కారణమవుతుందన్న ఆలోచన కొనుగోళ్లకు దారి చూపుతున్నట్లు వివరించారు. దేశ ఆర్థిక వృద్ధిపట్ల విశ్వాసంతో ఇన్వెస్టర్లు పెట్టుబడులకు క్యూ కడుతున్నట్లు ఫైయర్స్ వైస్‌ప్రెసిడెంట్ గోపాల్ కావలిరెడ్డి పేర్కొన్నారు. ఇక ఈక్విటీలు కాకుండా రుణ పథకాల విభాగంలోనూ రూ. 42,495 కోట్ల పెట్టుబడులు లభించాయి. ఇన్వెస్టర్లు రక్షణాత్మక పెట్టుబడులపై ఆసక్తి చూపడం ప్రభావం చూపింది. అయితే ఏప్రిల్‌లో నమోదైన రూ. 1.9 లక్షల కోట్లతో పోలిస్తే పెట్టుబడులు 78 శాతం క్షీణించాయి. రుణ పథకాలలో లిక్విడ్ ఫండ్స్ అత్యధికంగా రూ. 25,873 కోట్లు ఆకట్టుకుని రికార్డ్ నెలకొల్పాయి.

**ఈఎల్ఎస్ఎస్ మినహా...** ఈక్విటీ ఆధారిత ఎంఎఫ్‌లలో నికర పెట్టుబడులు రూ. 25 లక్షల కోట్ల మైలురాయిని అధిగమించి రూ. 25.39 లక్షల కోట్లకు చేరాయి. ఇది చరిత్రాత్మక గరిష్టమని యాంఫీ సీఈవో వెంకట్ చలసాని తెలియజేశారు. ఫోకస్డ్, ఈక్విటీ లింక్డ్ పొదుపు పథకాలు(ఈఎల్ఎస్ఎస్) విభాగాలను మినహాయించి చూస్తే ఇతర విభాగాలకు నికరంగా పెట్టుబడులు తరలి వచ్చినట్లు పేర్కొన్నారు.

# వడ్ల కొనుగోలులో అధికారులను ప్రశ్నించిన మంచిర్యాల ఎమ్మెల్యే



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు రైతులకు జరుగుతున్న నష్టంపై అధికారులను ప్రశ్నించారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి అధ్యక్ష తన శనివారం జడ్ పి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం తొలిసారిగా జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేం సాగర్‌రావు జిల్లాలోని అన్నదాతల తరపున జడ్ పి సమావేశంలో తన గళం వినిపించారు.రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడానికి కొంత మంది రైస్ మిల్లర్లు విముఖత చూపడాన్ని ఆయన ఆక్షేపించారు.తరుగు పేరిట రైతులను మోసం చేస్తున్నారని తాను అభ్యంతరం చెప్పడంతో రైస్ మిల్లర్లు ధాన్యం స్వీకరించడానికి ముందుకు రాకపోవడం సమంజసం కాదని అన్నారు.జిల్లాలోని రైతన్నల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న రైస్ మిల్లర్ల వ్యవహారంలో అధికారులు జోక్యం చేసుకొని రైతులకు న్యాయం జరిగే విధంగా సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో రైస్ మిల్లులు ఎన్ని ఉన్నాయి,వారికి ధాన్యం కేటాయింపు ఎంత జరిగిందో వివరాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు.వెంటనే స్పందించిన అధికారులు వీలైనంత త్వరగా పూర్తి వివరాలు అందిస్తామని జవాబిచ్చారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి,ఖానాపూర్ ఎమ్మెల్యేలు గడ్డం వినోద్,వేడమ బొజ్జు,అదనపు కలెక్టర్ రాహుల్,జిల్లా అటవీ శాఖ అధికారి ఆశీష్ సింగ్ వివిధ శాఖల అధికారులు,పలువురు జడ్‌పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## మానవ మృగాన్ని
# కఠినంగా శిక్షించాలి
## అరె సంక్షేమ సంఘం



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** 3రోజుల క్రితం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కాట పల్లిలో జరిగినటువంటి ఘటనకు నిరసనగా శనివారం అసిఫాబాద్ జిల్లా, దహేగాం మండలంకు చెందిన ఏల్కరి మహేష్ కూతురు 6 సంవత్సరాల పసిపాపను అత్యాచారం చేసి హత్య చేసినటువంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని అసిఫాబాద్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు పిర్యాదు చేశారు.కార్యక్రమంలో కొమురం భీమ్ జిల్లా అధ్యక్షుడు బోతుపెల్లి జైరాం, ఉపాధ్యక్షుడు కోలే బిక్కాజీ, అసిఫాబాద్ డివిజన్ ఉపాధ్యక్షుడు బోటు పెల్లి అన్నారావ్, ప్రధాన కార్యదర్శి నాగపూర్ మారుతి, ప్రచార కార్యదర్శి కరట్ కార్ రమేష్,కోశాధికారి ఎలుములే దిలీప్, సహాయ కార్యదర్శి బొట్టుపెల్లి ప్రశాంత్, అసిఫాబాద్ మండల అధ్యక్షుడు గేడేకార్ సంతోష్ కుమార్,ప్రధాన కార్యదర్శి దానపెల్లి శ్యామరావ్,సంఘ నాయకులు లోఖండే మోహన్, బురుగుడా అధ్యక్షుడు బుజడి వెంకన్న,కార్యదర్శి సప్తే బాల కిషన్, బేల్గాం అధ్యక్షుడు కోలే బిజ్జు,అసిఫాబాద్ ప్రధాన కార్య దర్శి నాగపూర్ మారుతి,కూరత్కర్ జిమ్మాజి పాల్గొన్నారు.

## అంటువ్యాధుల పట్ల
# అప్రమత్తంగా ఉండాలి...




**మంథని జూన్ 15 (నినాదం న్యూస్):** అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలని మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమా అన్నారు. శని వారం మంథని మున్సిపల్ కార్యాల యంలో రమా అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లిఖార్జునస్వామి వార్డ్ ఆఫీసర్లు, మెప్మా అర్పిస్ తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 20, 21 తేదీలలో నులిపురుగుల నివారణకు ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో నిర్వహించే నులిపురుగుల నివారణకు సంబంధించిన టాబ్లెట్స్ పంపిణీ కార్యక్రమములో హెల్త్ డిపార్ట్మెంట్ వారితో కలిసి 19 సంవత్సరము లోపు పిల్లలందరికీ అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. రానున్న వర్షాకాలం లో ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో సీజన్‌లో వచ్చే డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులను కట్టడి చేసేందుకు పారిశుద్ధ్యానికి సంబంధించిన అన్ని జాగ్రత్తలను తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది తమ విధుల పట్ల ఎట్టి పరిస్థితిలో నిర్లక్ష్యం వహించవద్దని తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు.

# శ్రీ మహానంది అవార్డు అందుకున్న దాసరి ధర్మేందర్



**మంథని జూన్ 15 (నినాదం న్యూస్):** శ్రీ మహానంది అవార్డును మంథని మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులు, తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరోస్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దాసరి ధర్మేందర్ అందుకున్నారు. శనివారం హైదరాబాద్ రవీంద్రభా రతిలో నిర్వాహకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. మ్యారేజ్ బ్యూరో ద్వారా విశేషమైన సేవ అందించినందుకుగాను ఈఅవార్డు వరించినట్లు ఆయన తెలిపారు.

## కుడా వైస్ చైర్మన్‌గా బాధ్యతలు
# చేపట్టిన అశ్విని తానాజీ వాకడే



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్):** కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కూడా) వైస్ చైర్మన్‌గా అశ్విని తానాజీ వాకడే శనివారం కుడా కార్యాలయంలో పూర్తిఅదనపు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కుడాకు చెందిన ఉన్నతాధికారులు వైస్ చైర్మన్ కు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బల్దియా కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నక్రమంలో కుడా వైస్ చైర్మన్‌గా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు.

# రవాణాశాఖ కార్యాలయంలో అడ్డదారుల్లో లైసెన్సులు జారీ



**మంచిర్యాల టౌన్ జూన్ 15 (నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టణానికి అతి సమీపాన ఉన్న వేంపల్లి గ్రామపంచాయతీలో గల రవాణా శాఖ అధికారి కార్యాలయంలో ప్రతిరోజు నిత్యం పదుల సంఖ్యలో ద్విచక్ర వాహనదారులు లైసెన్సులు, ఫోర్ వీలర్ వాహనదారులకు లైసెన్సులు, హెవీ లైసెన్సులు, రవాణా శాఖ అధికారి మరియు వారి సిబ్బంది సమక్షంలో వాహనదారులు టెస్ట్‌డ్రైవ్‌లో పాసైన తర్వాత మాత్రమే వివిధ లైసెన్సులు జారీ చేయాల్సి ఉంటుంది. కానీ కార్యాలయంలో నేరుగా అధికారులు దరఖాస్తుదారుల నుండి లంచాలు తీసుకోకుండా ఏజెంట్లనుండి లంచం రూపంలో డబ్బులు తీసుకుంటున్నారు. ఏజెంట్ ద్వారా వస్తే తప్ప లైసెన్సులు జారీ అయ్యే పరిస్థితి లేదు. దరఖాస్తు దారులు నేరుగా లైసెన్స్ జారీ నిమిత్తం కార్యాలయానికి వస్తే సిబ్బంది, అధికారులు వివిధ కొర్రీలు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తూ దరఖాస్తు దారులను ఇబ్బంది పాలు చేస్తున్నారు. ఏజెంట్లు దరఖాస్తుదారుల నుండి జలగల వారి రక్తాన్ని పీల్చుతూ ఒక లర్నింగ్ టెస్ట్ కు 2500 వేల రూపాయల నుండి 5వేల రూపాయల వరకు తీసుకుంటున్నట్టు సమాచారం. ఒక్కొక్క టెస్టింగ్ డ్రైవ్ కి దరఖాస్తులు నుండి ఏజెంట్లు 8000 ఎనిమిది వేల నుండి 10000 పదివేల వరకు లాగుతున్నట్టు సమాచారం. దరఖాస్తుదారులు సైతం అక్రమ మార్గాల ద్వారా లైసెన్సు పొం దడం వలన వాహనాలు నడిపే క్రమంలో ప్రమా దాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అధికారులు సైతం అక్రమ మార్గంలో ఏజెంట్లను దళారులుగా తయారు చేస్తూ వారి ద్వారా అధికా రులు లంచాలు తీసుకొని లైసెన్సులు జారీచేయడం వలన అమాయకుల ప్రాణాలు బలికొనే అవకాశం ఉంది. ప్రభుత్వం నుండి కార్యాలయ సిబ్బందికి వేల రూపాయల్లో మరియు అధికారులకు లక్షలు రూపాయల్లో జీతాలు అందుతున్నప్పటికీ అడ్డదారులు లంచాలు తీసుకొని జీవితాలు సాగించడం సిగ్గుచేటు. ఇప్పటికైనా సంబంధిత శాఖ రవాణా శాఖ కమిషనర్ స్పందించి సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఊరు మందమర్రి యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్)** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊరుమందమర్రి గ్రామ పరిధిలోని యువకులకు రామగుండం సిపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు,పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా మందమర్రి సర్కిల్ ఇన్ స్పెక్టర్ శశిధర్ రెడ్డి శనివారం వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు ఈ దేశ భవిష్యత్తు నేటి యువత చేతుల్లోనే ఉందని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు,చదువు పట్ల మక్కువ చూపి దేశ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. కేంద్ర బిందువు యువత,యువత తలుచుకుంటే ఎన్నో విజయాలను సునాయాసంగా అందుకుని ఉన్నత శిఖరాలను అధిరోహిం చవచ్చని అన్నారు.క్రీడల వలన శరీరానికి వ్యాయామం అందుతుందని తద్వారా శరీరధారుఢ్యం మెరుగుపడుతుందని అన్నారు. విద్యార్థులు, యువకులు చెడు అలవాట్లకు బానిసలుగా మారకుండా ప్రతిరోజు క్రమం తప్పకుండా ఉదయాన్నే వ్యాయామం చేస్తు ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు.యువకులు గంజాయి, జూదం లాంటి చెడు అలవాట్ల వైపు వెళ్లకుండా,చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉద్యోగాలు సాదించి తల్లిదండ్రుల కలలు నెరవేర్చా లని కోరారు.అసాంఘిక శక్తుల గురించి ఎటువంటి సమాచారమైనా పోలీసులకు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్,సిబ్బంది గోపాల్,విశ్వనాథ్,శ్రావణ్ స్థానిక యువత,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా లక్షెటిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాల భవన నిర్మాణాల పనులను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు,స్థానిక నాయకులు సంబంధిత అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నిర్మాణ పనులలో నాణ్యత లోపం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్‌కు సూచించారు.అనంతరం లక్షెటిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా నియమితులైన లక్షెటిపేట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్,డైరెక్టర్లకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## అత్యాచార ఘటన స్థలాన్ని సందర్శించిన
# ముందడుగు, సేవ్ ద గర్ల్ చైల్డ్ బృందం



**సుల్తానాబాద్, జూన్ 15 (నినాదం న్యూస్):** గురువారం రాత్రి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి శివార్లలో హృదయ విదారక ఘటన జరి గింది. ఆరేళ్ల బాలికపై రైస్ మిల్లు కార్మి కుడు అత్యాచారం చేసి హత్య చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ కు చెందిన నిందితుడు వినోద్ మైథా రైస్‌మిల్లులో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బాధితురాలి తల్లిదం డ్రులు పక్కనే ఉన్న మమత రైస్‌మిల్లులో పని చేస్తున్నారు. బాలిక తల్లిదండ్రులతో కలిసి రైస్ మిల్లు ప్రాంగణంలో నిద్రిస్తుండగ నిందితుడు బాలికను సమీపంలోని పొదల్లోకి తీసుకెళ్లి అత్యా చారానికి పాల్పడ్డాడు.రాత్రి నిద్ర లేచి చూసేసరికి బాలిక కనిపించకపోవడంతో తల్లిదండ్రులు బాలిక కోసం వెతకగా సమీపంలోని పొదల్లో మృతదేహం కనిపించింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సుల్తానాబాద్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. కాగా, బాలికను వినోద్ తన భుజాలపై ఎత్తుకుని వెళ్తు న్న దృశ్యం రైస్‌మిల్లు ఆవరణలో అమర్చిన సీ సీటీవీ కెమెరాలో రికార్డైంది.శనివారం ముందడుగు సేవ్ ద గర్ల్ చైల్డ్ నుండి బత్తిని రాజేష్, కోట శ్యామ్ కుమార్ మమత రైస్‌మిల్‌కి వెళ్లి మి ల్ ఓనర్ తో మాట్లాడి సీసీ టీవీ ఫుటేజ్లు పరిశీలించారు. అనంతరం బాలిక,తల్లితండ్రులు నివసించే రూంను, అత్యాచారం జరిగిన స్థలాన్ని పరిశీలించి వివరాలు తెల్సుకుని స్థానిక పోలీసు స్టేషన్ కి వెళ్లి కలువగా నిందితుడు తమ కస్టడీ లో వున్నారు అని, ఎసిపి స్వయంగా కేసు ను చూస్తున్నారు అని ఈరోజు రిమాండ్ చేసి త్వర గా నిందితుడికి శిక్ష పడుతుంది అని హామీ ఇచ్చారు.

# తాండూర్‌లో వాలీబాల్ పోటీలు ప్రారంభం...



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్):** నేటి యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడల పట్ల మక్కువ చూపి ఆరోగ్యవంతంగా తయారు కావాలని బెల్లంపల్లి ఏసిపి ఎ రవికుమార్ కోరారు.పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు తాండూరు సర్కిల్ పరిధిలో శనివారం ప్రారంభమైన వాలీబాల్ పోటీలకు బెల్లంపల్లి ఏసిపి ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు.ఆయన మాట్లాడుతు నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి దేశాభివృద్ధికి పా టుపడాలని సూచించారు.ప్రతిరోజు క్రీడల సాధన వలన శరీర దారుఢ్యం మెరుగుపడడమే కాకుండా,మేధాశక్తి పెంపొందుతుందని అన్నారు.ఈ దేశ భవిష్యత్తు నేటి యువత చేతుల్లోనే ఉందని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, చదువు పట్ల మక్కువ చూపి దేశా భివృద్ధికి కృషి చేయాలని సూచించారు. యువకులు గంజాయి,జూదం లాంటి చెడు అలవాట్ల వైపు వెళ్లకుండా, చదు వుపై ప్రత్యేక దృష్టిసారించి ఉన్నత ఉద్యో గాలు సాదించి పుట్టి పెరిగిన ఊరు,తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని కోరారు.అసాంఘిక శక్తుల గురించి ఎటువంటి సమాచారమైనా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాండూరు సిఐ కుమారస్వామి, తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్,ఎంపిడిఓ శ్రీనివాస్, తాండూర్,భీమిని ఎస్సై లు సిహెచ్ కిరణ్ కుమార్,విజయ్ కుమార్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో అసంపూర్తి
# పనులు పూర్తి చేయాలి
## కమిషనర్‌కు మాదిగ కుల పెద్దలు వినతి పత్రం



**పెద్దపల్లి రూరల్, జూన్ 15 (నినాదం):** పెద్దపల్లి పట్టణంలో మాదిగ స్మశాన వాటికలో సంపూర్తి దశలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలని మాదిగ కుల పెద్దలు కుక్క నారాయణ పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్‌కు శనివారం వినతి పత్రం సమర్పించారు.మాదిగ స్మశాన వాటికలో ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు పెరిగాయని, డ్రైనేజీ నీరు స్మశానవాటికలోకి రావడంతో, దుర్వాసన వెదజల్లుతోందని తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా స్నానపు గదులు నిర్మించాలని కోరారు. రోడ్డుకు ఇరువైపులా పూల మొక్కలను నాటాలన్నారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ మరో రెండు మూడు రోజుల్లో స్మశాన వాటికను పరిశిలించి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో మాదిగ కుల పెద్దలు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బొంకూరి నర్సయ్య,కుక్క శ్రావణ్, కుక్క శ్రీకాంత్, కుక్క విజయ్, కుక్క నికేష్ తదితరులు ఉన్నారు.

## నిబంధనల విరుద్ధంగా నడుస్తున్న
# పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
## -ఐక్య విద్యార్థి సంఘాలు



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై మరియు పుస్తకాల అమ్ముతున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యాశాఖ సూపరిడెంట్ అధికారి శంకర్ రావు కు శనివారం రోజున వినతిపత్రం అందజేశారు.ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ... కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లాలో ప్రభుత్వ నిబంధనల విరుద్ధంగా జిఓఎంఎస్ నెంబర్ 01ప్రకారం నడవకుండా వారికి ఇష్టం వచ్చినట్లు నడిపిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా కొన్ని పాఠశాలలు రేగుల షెడ్లలో, కమర్షియల్ బిల్డింగ్‌లో ఆటస్థలాలు లేకుండా స్టేట్సెట్ బ్యాక్ లేకుండా ఫైర్ సేఫ్టీ లేకుండా నడుపుతున్నారని, అలాంటి పాఠశాలపై తక్షణమే చర్యలు తీసుకొని ఆట్టి పాఠశాలలను సీజ్ చేయాలని, అదేవిధంగా కొన్ని కొన్ని పాఠశాలల్లో పుస్తకాలు, స్టేషనరీ, బెల్టు ,ఇతర వస్తువులను అమ్ముతూ పాఠశాలలను సూపర్ మార్కెట్‌గా మార్చి విద్యార్థుల దగ్గర్నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని అదేవిధంగా పాఠశాలలో తదితర ఫీజుల రూపం విద్యార్థుల దగ్గర నుంచి ఫీజుల రూపంలో వారి తల్లిదండ్రుల రక్తాన్ని జనగాల్లా తాగుతున్నారన్నారు, మరి కొన్ని పాఠశాలలు తోకపేర్లతో ప్రచారాలు చేస్తున్నాయ న్నారు. ఇలా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకొని వాటి గుర్తింపు రద్దు చేసి యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ ,జుమ్మిడి గోపాల్ ,రేగుంట క్రాంతి ,చేరాల వంశీ ,జిలకర్ర సిద్ధార్థ్ పాల్గొన్నారు.

# దేశిదారు స్వాధీనం




**కాగజ్ నగర్ జూన్ 15 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణములోని తిలక్‌నగర్‌లో దేశదారును స్వాధీనపరుచు కున్నట్లు ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు.ఆ కాల నీలో దేశీదారు నిల్వచేసి అమ్ముతు న్నారనే సమాచారముతో దాడులు నిర్వహించి యేనం రాజు వద్దనుండి సుమారు రూ.1.50 లక్షల విలువైన మహారాష్ట్రకి చెందిన 3000 దేశీదారు 90మి.లీ. బాటిల్లను స్వాదిన పరుచుకునని యేనం రాజుపై కేసు నమోధు చేసినట్టు సీఐ తెలిపారు .దాడులలో ఎస్ఐ సురేష్ సిబ్బంది శ్రీనివాస్ మల్లేష్ సతీష్ మండల్ స్రవంతి పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ సమ్మయ్యను అభినందించిన డిసిపి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ పూదరి సమ్మయ్య విధులతోపాటు క్రీడల్లోను రాణిస్తు పోలీస్ శాఖకు గర్వకా రణం అయ్యారని మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ అన్నారు.గత నెల 22నుండి 24వరకు హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో పాన్ ఇండియా మాస్టర్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మొదటి ఫెడరేషన్ కప్ నేషనల్ మాస్టర్స్ గేమ్స్ నిర్వహణలో జరిగిన క్రీడా పోటీల్లో 50సంవత్స రాల విభాగంలో షార్ట్ పుట్ త్రోలో సమ్మయ్య ద్వితీయ స్థానం సాధించారు. మంచిర్యాల డిసిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయనను మెడల్ తో ఘనంగా సత్కరించారు.అనంతరం డిసిపి మాట్లాడుతు డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తూనే క్రీడల్లోను రాణిస్తు పోలీస్ శాఖకే గర్వకా రణం అయ్యాడని అన్నారు.తమ సిబ్బంది ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు క్రీడల్లోను రాణించాలని ఆకాంక్షించారు.

# ఉప ముఖ్యమంత్రికి నాతరి స్వామి శుభాకాంక్షలు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి హైదరాబాదు లోని ప్రగతి భవన్‌లో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలోని పేద,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని,రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలాగా సుపరిపాలన సాగిస్తు,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఆకాంక్షించారు.

# డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన కెమిస్ట్ డ్రాగిస్ట్ సభ్యులు



**రామగిరి జూన్ 15 నినాదం న్యూస్:** పెద్దపెల్లి జిల్లా(డి ఐ ) డ్రగ్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన పి శ్రవణ్ కుమార్ ను శనివారం జిల్లాలోని కెమిస్ట్ డ్రాగిస్ట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్, కార్యదర్శి రాజేందర్, కోశాధికారి సతీష్, ఉపాధ్యాషులు బొద్దుల జెగదిశ్వర్ రామగిరి మండలం తరుపున అధ్యక్షులు బాపు సూచన మేరకు కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి కిరణ్ సీనియర్ సభ్యులు, మిగతా మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అకాడమీలో అరుదైన దృశ్యం

## ఐఏఎస్‌గా వచ్చిన కూతురికి తండ్రి సెల్యూట్



హైదరాబాద్, (నినాదం న్యూస్):ఐఏఎస్ అధికారిణిగా పోలీస్ అకాడమీకి వచ్చిన కుమార్తెకు ఆ పోలీస్ అకాడమీలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఐపీఎస్ తండ్రి సెల్యూట్ చేశాడు. హైదరాబాద్ చిల్కూరు ఏరియాలోగల 'రాజ్‌బహదూర్ వేంకట రంగారెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో శనివారం మధ్యాహ్నం ఈ అత్యంత అరుదైన ఘటన జరిగింది. శనివారం ఏడుగురు ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులు ప్రాక్టికల్ ట్రెయినింగ్ కోసం అకాడమీకి వచ్చారు. వారికి పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్త్‌కు బదులుగా.. జాయింట్ డైరెక్టర్ డీ మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్ వేంకటేశ్వర్లు స్వాగతం పలికారు. అనంతరం అకాడమీ మరో డిప్యూటీ డైరెక్టర్ సీ నర్మద ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులకు బ్రీఫ్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ సెషన్‌లో ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులు తమ ట్రెయినింగ్ అనుభవాలను పంచుకున్నారు. ఆ తర్వాత ట్రెయినీ ఐఏఎస్‌లు పోలీస్ అకాడమీ క్యాంపస్ అంతటా కలియ తిరిగారు.

ఈ సందర్భంగా అకాడమీలోని అధికారులు.. పోలీస్ ట్రెయినింగ్‌కు సంబంధించిన పలు అంశాలను క్షుణ్ణంగా వివరించారు. అయితే పోలీస్ అకాడమీకి ప్రాక్టికల్ ట్రెయినింగ్ కోసం వచ్చిన ఏడుగురు 2023 బ్యాచ్ ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారుల్లో ఉమాభారతి ఒకరు. ఆ ఏడుగురు ఐఏఎస్ అధికారులకు సెల్యూట్ చేసి స్వాగతం పలికిన వారిలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ వేంకటేశ్వర్లు ఉన్నారు. ఆయన ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి ఉమా భారతికి కన్నతండ్రి. ఐఏఎస్ అధికారిణిగా వచ్చిన బిడ్డకు ఐపీఎస్ తండ్రి సెల్యూట్ చేసిన ఈ ఘటన అకాడమీలో ఓ ప్రత్యేకతగా నిలిచింది. ప్రస్తుతం ఉమాభారతి వికారాబాద్ జిల్లాలో ట్రెయినీ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు.



# విద్యా రంగ మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తా

### విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం - ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురండి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, జూన15 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలలు పున ప్రారంభం కాగా హుజురాబాద్ నియోజ కవర్గంలోని ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు 5 మండల విద్యాధికారి లతో, ఎంపీడీవోలతో లు మున్సిపల్ కమిషనర్లు, అన్ని ప్రాథమిక పాఠశాలలు హెడ్ మాస్టర్ లతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు..హుజురాబాద్ నియోజకవర్గంలో పాఠశాలలు ప్రారంభం అవుతున్న సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు...విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చినప్పుడు వారి జీవితం మారతుంది..రాష్ట్రం లో గత సంవత్సరం మన జిల్లా లో హుజురాబాద్ నియోజకవర్గంలో పదో తరగతి ఫలితాల్లో అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు..అభివృద్ధిలో విద్యలో ఏ రంగంలో అయినా హుజురాబాద్ అగ్రగామిగా నిలుస్తూ వస్తుందన్నారు.. హుజురాబాద్‌లో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ పాఠశాల మెరుగైన వసతులతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుకుందాం అన్నారు..కొత్తగా వచ్చిన ప్రభుత్వం కూడా మన ఊరు మనబడి కార్యక్రమాన్ని కొనసాగించాలి.. కొత్తగా వచ్చిన ప్రభుత్వం అన్ని ప్రభుత్వం స్కూళ్లలో ఇచ్చిన మాట ప్రకారం పారిశుద్య సిబ్బందిని ఉచిత కరెంటు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు..డీఎస్సీలో 25వేల ఖాళీలు నింపుతామని చెప్పి 11వేల ఖాళీలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే 25 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...స్కూలు ప్రారంభమైన సందర్భంగా వర్షాకాలంలో వచ్చే సమస్యలను దృష్టిలో ఉంచుకొని పాఠశాలలో మరమ్మతు చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు... తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి. కార్పొరేట్ పాఠశాలలకు తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్య అందుతున్నదని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తన వంతు కృషి ఉంటుందని అన్నారు..గత సంవత్సర హుజురాబాద్ నియోజకవర్గం పదో తరగతి ఫలితాల్లో రెండో స్థానంలో నిలిచింది. ఈ ఏడాది మొదటి స్థానంలో నిలవాలని అందుకు అందరం కృషి చేయాలని అధికారులని, తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చెర్మైన్ కనుమళ్ల విజయ-గణపతి, మున్సిపల్ చెర్మైన్ గందె రాధికా- శ్రీనివాస్ ,ఎంపీపీ రాణి - సురేందర్ రెడ్డి, జడ్పీటీసీ బక్కారెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు..



# సాగుకు సమాయత్తం

- ఇప్పటికే సిద్ధమైన దుక్కులు
- తొలకరి పలకరింపుతో సేద్యానికి సిద్ధం
- పత్తి విత్తనాలు విత్తే పనుల్లో అన్నదాత నిమగ్నం



మంథని జూన్ 15(నినాదం న్యూస్): వానకాలం సాగుకు అన్నదాత సమాయత్తమవుతున్నాడు. ఇప్పటికే రైతులు పంట పొలాలు, చేలలో దుక్కులు దున్ని సిద్ధం చేస్తున్నారు. మృగశిర కార్తె ప్రవేశంలోనే వర్షాలు పడుతుండడంతో పంట భూములను సేద్యానికి సిద్ధం చేస్తున్నారు. మండలంలో సాగు ప్రణాళికను అధికారులు ఇప్పటికే రూపొందించారు. వానకాలం లో పలు పంటల సాగు విస్తీర్ణం పెరిగే అవకాశముందని అంటున్నారు. మండలంలో గతేడాది 16000 వేల ఎకరాల్లో పంటలు సాగు కాగా, ఈ ఏడాది 17500 ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెరగనుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వరి 12100 ఎకరాల్లో,పత్తి 3849ఎకరాలు ఇతర పంటలు 1323 ఎకరాలల్లో సాగు కానున్నాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కాగా, గత ఏడాది కంటే ఈ ఏడాది పత్తి సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గతేడాది తెల్ల బంగారానికి రికార్డు స్థాయిలో ధర పెరిగింది. గతేడాది 3849 ఎకరాల్లో పత్తి సాగు కాగా, ఈ ఏడాది 500 వందల ఎకరాలకు పెరగనుందని తెలుస్తుంది. పెరగనున్న పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా అవసరమైన విత్తనాలు, ఎరువుల అంచనా రూపొందించారు. ఇప్పటికే సరిపడా ఎరువులు, విత్తనాలు మండలంలో అందుబాటులో ఉన్నాయి. దశలవారీగా మరిన్ని ఎరువులు, విత్తనాలు మండలనికి రానున్నాయి. పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలుగ రాయితీపై వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందిస్తుండగా, యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు ప్రైవేటు డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయి. నెల రోజుల నుంచి వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై జనుము, జీలుగ విత్తనాలను పంపిణీ చేస్తున్నారు. మొన్నటి వర్షానికి పుడమి తల్లి పులకరించడంతో పత్తి విత్తనాలు విత్తే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. అయితే రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగించాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తున్నారు.

# ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్




వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 15 (నినాదం న్యూస్): గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట పట్టణం మడికొండలోని రైతు వేదిక నందు సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ గోపాలపురం వారి ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు హానిని, లేదా బాధను కలిగి0చే ఏమైనా చర్యలను వృద్ధుల మానవ హక్కుల ఉల్లంఘనగా పేర్కొనవచ్చు, వృద్ధుల భద్రత, శ్రేయస్సును పెంచడంలో సహాయపడే వనరులు, సేవలను, వారి పట్ల ఎక్కువ శ్రద్ధ చూపేలా ప్రపంచాన్ని ప్రోత్సహించడం ఈ అవగాహన దినోత్సవ లక్ష్యం. పెద్దవారి వేధింపులు శారీరక, మానసిక లేదా భావోద్వేగ, లైంగిక, ఆర్థిక దుర్వినియోగం వంటి వివిధ రూపాలను తీసుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా, అనేక దేశాలలో వృద్ధుల దుర్వినియోగ కేసుల సంఖ్య పెరుగుతుందని అంచనా వేయబడింది, వనరుల పరిమితుల కారణంగా వారి అవసరాలు పూర్తిగా తీర్చలేకపోవచ్చు. ప్రపంచంలో ఉన్న వృద్ధులలో అత్యధికులు తక్కువ, మధ్య ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు.జనాభా వృద్ధాప్యం ఇరవై ఒకటవ శతాబ్దపు అత్యంత ముఖ్యమైన సామాజిక పరివర్తనలలో ఒకటిగా మారనుంది. వృద్ధుల వేధింపులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగినది.అనంతరం పోలీస్ శాఖ పనిచేస్తున్నప్పుడు ఎమ్మెల్యే ఏ విధంగా కష్టనష్టాలను ఎదుర్కొన్నారో దాని మీద ఒక అభిమాని పాట రూపంలో వివరిస్తుండం జరిగినది. ఎమ్మెల్యే ఆ పాటకి సంతోషించి పాట పాడిన అభిమానికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగినది.తదనంతరం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారం తో వృధులకు గుర్తింపు కార్డు అందజేసినారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఎస్పీ నరసయ్య, హనుమకొండ సిడిపిఓ మధురిమ, సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్స్, మడికొండ సీఐ ప్రతాప్, మెట్టుగుట్ట దేవస్థాన చైర్మన్ పైడిపాల రఘు చందర్, కాజీపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ నాయకులు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.




# క్రేజీ అప్‌డేట్

టాలీవుడ్ మాస్ మహరాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్‌తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన టైటిల్ పోస్టర్‌లో రవితేజ తన ఫేవరేట్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ పోజ్‌లో కనిపిస్తూ మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాడు. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా షూటింగ్ సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. తాజాగా మూవీ కంప్లీట్ అయినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా దర్శకుడు హరీశ్ శంకర్ ఒక ప్రమోషనల్ వీడియో విడుదల చేశాడు. ఈ వీడియోలో రవితేజ అభిమాని వచ్చి హరీశ్ శంకర్‌ను నేను రవితేజ డై హార్డ్ ఫ్యాన్ అన్న అంటాడు. ఆ తర్వాత మూవీ నుంచి ఎదైనా అప్‌డేట్ ఇవ్వమని కోరతాడు. దీనికి హరీశ్ శంకర్ మాట్లాడుతూ.. షూటింగ్ అయిపోయింది. ఇక అప్‌డేట్‌లే మిగిలి ఉన్నాయి. గ్లింప్స్, టీజర్, ట్రైలర్‌లు అవి అందరు ఇచ్చేవే మనం ఈసారి కొత్తగా ప్లాన్ చేద్దాం. ఈసారి ఒక షో రీల్ వదులుదాం. అందులో డైలాగ్స్ ఉండవు అంటూ హరీశ్ శంకర్ తెలి పాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. షాక్, మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు.

# విఘ్నేస్‌తో గొడవ ..స్పందించిన సేతుపతి

తాజాగా 'మహారాజ'తో మరో హిట్‌ను అందుకున్నారు హీరో విజయ్ సేతుపతి. ఇటీవల ఓ ఇంట ర్వ్యూలో ఆయన మాట్లాడుతూ దర్శకుడు విఘ్నేశ్ శివన్‌తో జరిగిన గొడవ పై స్పందించారు. ఆయన్ని అర్థం చేసుకోవడానికి సమయం పట్టిందన్నారు. ఏ నటుడికైనా దర్శకులతో విభేదాలు సాధారణ మన్నారు. 'నానుమ్ రౌడీ థాన్' (తెలుగులో 'నేను రౌడీ') తొలిరోజు షూటింగ్ తర్వాత విఘ్నేశ్‌కు ఫోన్ చేసి గొడవ పడ్డాను. 'నువ్వు నాకు నటన నేర్పుతున్నావా.. నేను చేసేది నీకు అర్థం కావడం లేదు' అని గట్టిగా అరిచాను. నాలుగు రోజుల తర్వాత నయనతార మా ఇద్దరితో మాట్లాడి నచ్చచెప్పింది. విక్కీ ఆ స్క్రిప్ట్ చెప్పినప్పుడు కొత్తగా అనిపించింది. అందుకే వెంటనే అంగీకరించాను. షూటింగ్ ప్రారంభమయ్యాక ఆయన్ని అర్థం చేసుకోవడానికి చాలా సమయం పట్టింది. ఇప్పుడు మంచి స్నేహితుల మయ్యాం. ఆ సినిమాలో నా పాత్ర తెలుసుకోవడానికి నాలుగు రోజులు పట్టింది. అందులో కొన్ని సన్నివేశాల్లో చేసేటప్పుడు అభద్రతాభావానికి లోనయ్యాను. విఘ్నేశ్ ప్రతిభ ఉన్న దర్శకుడు ఎవరూ టచ్ చేయని కథలను గొప్పగా తీయగలరు. ఆయనపై నమ్మకం ఉంచితే అద్భుతాలు సృష్టిస్తాడు' అని ప్రశంసించారు. నిథిలన్ స్వామినాథన్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి నటించిన మహారాజపై ఇండస్ట్రీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా నటి కీర్తి సురేశ్ ఈ చిత్రంపై పోస్ట్ పెట్టారు. తమిళ ఇండస్ట్రీలో మహారాజ ఓ అద్భుత మన్నారు. విజయ్ సేతుపతి 50వ సినిమా ట్రేడ్ మార్క్‌గా నిలిచిపోతుందని.. స్క్రీన్‌ప్లే బాగుందన్నారు.

# చందమామ కథకు ప్రాణం పోసిన యక్షిణి



పురాణాల్లో మాత్రమే కనిపించే 'యక్షిణి' పాత్రను వెబ్‌సిరీస్‌గా రూపొందించారు. మాయ (వేదిక) ఒక యక్షిణి. శాపం కారణంగా భూమిపై ఉండాల్సి వస్తుంది. తమో రజో గుణంతో వందమంది పురుషులను అనుభవించి, వారిని హతమార్చిన తర్వాతే ఆమెకు శాపవిమోచనం కలుగుతుంది. 99 మందిని అలాగే హత్య చేస్తుంది. అయితే, 100వ వ్యక్తి మాత్రం నిష్ట కలిగిన బ్రహ్మచారి అయి ఉండాలన్నది షరతు. అలాంటి వ్యక్తి కోసం వెతుకుతున్న తరుణంలో కృష్ణ (రాహుల్ విజయ్) పరిచయం అవుతాడు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో మేనేజర్‌గా పనిచేస్తూ ఉంటాడు. మరోవైపు క్షుద్ర, తాంత్రిక విద్యలతో యక్షిణిని వశం చేసుకోవాలని ఎదురు చూస్తుం టాడు మహాకాల్ (అజయ్). మరి యక్షిణితో పరిచయం అయిన తర్వాత కృష్ణ జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? ఈ క్రమంలో అతడికి ఎదురైన పరిస్థితులు ఏంటి? మహాకాల్ ఎందుకు యక్షిణిని వశం చేసుకోవాలని చూస్తున్నాడు? ఇవన్నీ తెలియాలంటే సిరీస్ చూడాల్సిందే! పురాణాల్లో పాత్రల ఇతివృత్తంగా సినిమాలను తెరకెక్కించడం తెలుగు తెరకు కొత్తేమీ కాదు. మారిన పరిస్థితులకు వాటిని అన్వయించుకుంటూ రూపొందిస్తే ప్రేక్షకులు ఆదరిస్తారనేందుకు 'బింబిసార'లాంటి అనేక ఉదాహరణలు ఉన్నాయి. అయితే, కథ చెప్పే విషయంలో ఎంత కన్విన్సింగ్‌గా చెప్పామన్న దానిని బట్టే విజయం ఆధారపడి ఉంటుంది. 'యక్షిణి' అనే చందమామ కథను ఆసక్తికరంగా తీర్చిదిద్దడంలో దర్శకుడు తేజ మర్ని మంచి ప్రయత్నం చేశారు. బ్రహ్మచర్యం నిష్టగా పాటించే వ్యక్తిని అనుభవించి చంపడం ద్వారా తన శాపాన్ని విమోచన చేసుకోవా లనుకునే యక్షిణి మాయ.. భూమ్మీద ఉన్న యక్షిణిని ఎలాగైనా వశం చేసుకోవాలనుకునే మహాకాల్.. తన కలల రాకుమారితో జీవితాన్ని గడపాలనుకునే సగటు కుర్రాడు కృష్ణ.. ఇలా మూడు పాత్రలను కనెక్ట్ చేస్తూ సిరీస్‌ను నడిపాడు. ప్రతీ ఎపిసోడ్ ముందు అలకాపురి దాని చరిత్ర, యక్షిణులు ఎవరు వారి గతం ఏంటి? నాగలోకానికి, యక్షలోకానికి మధ్య ఉన్న వైరం. యక్షిణి భూమ్మీదకు రావడానికి గల నేపథ్యాన్ని వివరిస్తూ సిరీస్‌ను తీర్చిదిద్దారు. యక్షిణి పాత్ర, ఆమె శాపాన్ని పరిచయం చేస్తూ సన్నివేశాలను మొదలుపెట్టిన దర్శకుడు నేరుగా మూడు ప్లాట్‌లను సమాంతరంగా చూపిస్తూ వెళ్లాడు. యక్షిణి అందం చూసి ఆమెతో ప్రేమలో పడిన కృష్ణ చావకుండా ఎలా బయటపడతాడా? అన్న ఉత్కంఠతో సన్నివేశాలను తీర్చిదిద్దిన విధానం బాగుంది. కథ ముందుకు సాగుతున్న కొద్దీ పాత్రల మధ్య సంఘర్షణ తగ్గిపోతూ వచ్చింది. ముఖ్యంగా చివరి రెండు ఎపిసోడ్స్‌లో అనవసరంగా కామెడీని ఇరికించారు.

# నటిగా మంచి పేరు తెచ్చుకున్న శ్రియారెడ్డి



ఇప్పుడు అటు ఓటిటి లోనూ, ఇటు వెండితెరపైనే వినిపిస్తున్న పేరు శ్రియ రెడ్డి. తెలుగు, తమిళం, మలయాళం సినిమాలలో నటిస్తూ తనకం టూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్న నటి శ్రియ రెడ్డి. ప్రభాస్ నటించిన 'సలార్' సినిమాలో విలన్‌గా నటించి అందరినీ మెప్పించిన నటి శ్రియ ఇప్పుడు అటు వెబ్ సిరీస్ లతో, ఇటు సినిమాలతో చాలా బిజీగా వున్న నటీమణుల్లో ఒకరు. ఆమధ్య అమెజాన్ ప్రైమ్‌లో వచ్చిన 'సుజల్: ది అనే వెబ్ సిరీస్ లో పోలీసాఫీసర్‌గా నటించి మంచి ప్రసంశలు పొందిన నటి. ఆ వెబ్ సిరీస్‌లో ఒక ప్రధాన పాత్ర అయిన పోలీసు ఆఫీసరు రెజినా థామస్‌గా నటించి మెప్పించింది. ఫ్యాక్టరీ కాలిపోవడంతో మొదలైన ఆ వెబ్ సిరీస్ లోతుకు వెళ్లేకొద్దీ ఎన్నో సంచలన విషయాలు వెలుగులోకి వస్తుంటాయి. ప్రేక్షకులు ఊహించినట్టే ఉంటుంది అనుకున్న సమయానికి, ఊహకందని విధంగా ట్విస్టులు వస్తూ ఉంటాయి, కొనసాగుతూ ఉంటుంది. మొదటి ఎపిసోడ్ నుండి చివరి వరకూ ఆ ఆసక్తికరమైన అంశం అలా కొనసా గుతూనే ఉంటుంది. అన్ని ఎపిసోడ్స్ లో కూడా శ్రియ తనదైన నటనతో మెప్పించి, ఆ పాత్రలో లీనమైపోయింది. ఒక పక్క పోలీసాఫీసరుగా తన బాధ్యతలు నెరవేరు స్తూనే, అందులోవుండే సాధకబాధకాలు, అలాగే ఇంకో పక్క ఒక టీనేజర్ అబ్బా యికి తల్లిగా శ్రియ చేసిన నటన అబ్బురపరిచింది. చివరి వరకు అలానే కంటిన్యూ చేసి ఆ వెబ్ సిరీస్ విజయంలో శ్రియ ముఖ్య భూమిక పోషించింది. ఈమధ్యనే విడుదలైన ఇంకో వెబ్ సిరీస్ 'తలైమై సేయలగం'. ఇది పొలిటికల్ థ్రిల్లర్‌గా వచ్చిం ది. పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజి' లో కూడా శ్రియ ఒక ముఖ్యపాత్ర పోషిస్తోంది. 'సలార్' పార్టు 2లో శ్రియ పాత్ర ఇంకా బాగుంటుంది అని కూడా అంటున్నారు. ఆమెని ప్రధాన విలన్ గా చూపించవచ్చు అని కూడా ఒక టాక్ నడుస్తోంది. ఈ సినిమాతో పాటు ఇంకో తమిళ సినిమా కూడా చేస్తున్న శ్రియ తనకి నచ్చిన పాత్రలు చేస్తూ అందరినీ మెప్పిస్తోంది.

నినాదం సినిమా

# అగ్ర నటులను డైరెక్ట్ చేయడం సాహసమే

### కల్కి చిత్రీకరణపై నాగ్ అశ్విన్



నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ'చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో తాజాగా టీమ్ ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చింది. అందులో నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. అగ్ర నటీనటులతో కలిసి పనిచేయడంపై ఆసక్తి కర కామెంట్స్ చేశారు. 'ఈ చిత్రంలో ఎంతో మంది స్టార్స్ నటించారు. వాళ్లను డైరెక్ట్ చేయడం సామాన్యమైన విషయం కాదు. నేను డైరెక్షన్‌లోకి వచ్చి తక్కువ కాలమే అవుతుంది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి వారు నాలుగు దశాబ్దాలకు పైగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. గొప్ప నటులు. వారికి సీన్స్ వివరించడం సిల్లీగా అనిపించింది. ఈ సినిమా కోసం తొలి సన్నివేశాన్ని అమితాబ్‌తో తీశాను. ఆయనకు ఇందులో మంచి యాక్షన్ సీన్స్ ఉన్నాయి. అమితాబ్, కమల్ హాసన్ ఎంత ఎత్తుకు ఎదిగినా నేర్చుకుంటూనే ఉంటారు. అది వాళ్ల గొప్పతనం. ప్రభాస్, దీపికాలకు ఉన్న స్టార్‌డమ్‌ను దృష్టిలో పెట్టుకొని.. ఫ్యాన్స్ వాళ్ల నుంచి ఏం కోరుకుంటున్నారో అలానే చూపించాను' 'ఈ చిత్రాన్ని 12 ఏళ్ల పిల్లలు కూడా ఇష్టపడేలా తీశాను. ఇందులోని యాక్షన్ సన్నివేశాలను పిల్లలు బాగా ఎంజాయ్ చేస్తారు. ఇందులో ఎలాంటి వెహికల్స్ వాడాలి అనే విషయంపై ఎన్నో రోజులు ఆలోచించాను. మనుషులు మాస్క్‌లు పెట్టుకోవడం, ఆక్సిజన్ సిలిండర్లు ఉపయోగించడం వంటివి నిజంగా జరుగుతున్నవే' అని చెప్పారు. ఇక ఈ సినిమాకు సీక్వెల్ ఉందా అని ప్రశ్నించగా.. దీనికి సమాధానం చెప్పకుండా మరో ప్రశ్న అడగాలని నవ్వుతూ కోరారు నాగ్ అశ్విన్.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741